

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గురువారం 24-4-2025 పేజీలు: 19

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


# కాశ్మీర్ ఘటన బాధాకరం



- విద్రోహులను అంతమొందిస్తాం
- దేశంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

(విశాఖపట్నం, ప్రత్యేక ప్రతినిధి)

కాశ్మీర్లోని పెహల్గామ్ లో ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండను తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలుపుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. కాశ్మీర్లో ఉగ్రవాది దాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి చంద్రమౌళి మృతదేహం దేహం బుధవారం విశాఖ చేరుకుంది. బుధవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో విశాఖ ఏర్పాటుకు చంద్రబాబు మృతదేహాన్ని తరలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చంద్రమౌళి కుటుంబ సభ్యులను పరామర్శించి, అనంతరం చంద్రబాబుని మృతదేహం వద్ద చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో కాశ్మీర్లో ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండ ను తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటన అత్యంత బాధాకరమని, టెర్రరిస్టులు కొంతమందిని టార్గెట్ చేసి హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలను భారత దేశంలో ప్రతి పౌరుడు ఖండించాలని ఆయన సూచించారు. టెర్రరిస్టు నిర్మలనే లక్ష్యంగా భారత ప్రభుత్వం పని చేస్తుందని ఆయన చెప్పారు. దేశ వ్యతిరేక శక్తులను రూపుమాపటమే లక్ష్యంగా భారత ప్రజలు పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో దేశమంతా ఐక్యమై భారత (తరువాయి 2వ పేజీలో)

## ఉగ్రవాదుల దాడిపై ధర్మాన కృష్ణదాస్ ఖండన



నరసన్నపేట ఏప్రిల్ 23 మేజర్ న్యూస్: కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన 28 మంది అమాయక పర్యాటకుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. "ప్రశాంతంగా ఉందిలే అనుకునే సమయంలో కశ్మీర్ మళ్లీ నెత్తురోడింది. ఉగ్రవాదులు తమ కర్కశత్వాన్ని మరోసారి (తరువాయి 2వ పేజీలో)

## పహల్గాం ఉగ్ర దాడిలో విశాఖ వాసి చంద్రమౌళి మృతి




(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)


కశ్మీర్ లోని పెహల్గా సమీపంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో విశాఖ వాసి జరజాపు చంద్రమౌళి (69) మృతి చెందారు. పాండురంగాపురానికి చెందిన చంద్రమౌళి, నాగమణి దంపతులు ఈ నెల 18న మరో రెండు కుటుంబాలతో (సహచర బ్యాంకు ఉద్యోగుల) కలిసి కశ్మీర్ టూర్ కు వెళ్లారు. 22న ఆర్మీ సిబ్బంది దుస్తుల్లో వచ్చి పర్యాటకులపై కాల్పులు జరిపిన విషయం తెల్సిందే. మిలిటెంట్లకు చిక్కిన చంద్రమౌళి తనను వదిలేయాలని, చంపొద్దని ఎంతగా వేసుకున్నా.. మోడీకి చెప్పుకోండంటూ పారిపోతుంటే పట్టుకుని మరీ కాల్చి చంపినట్టు తెలుస్తోంది. కాల్పుల అనంతరం చంద్రమౌళి మిస్సింగ్ అని తెలుసుకున్న కుటుంబ సభ్యులకు చీకట్లో ఎక్కడో దాక్కుని ఉంటారు అనే భావించారు. మృతుల జావితాలోనూ ఆయన పేరు లేదు తీరా బుధవారం తెల్లవారు జామున మాత్రం అందరికీ షాక్ ఇచ్చేలా చంద్రమౌళి మృతి చెందారంటూ సహచర పర్యాటకుల ద్వారా తెల్సుకోగలిగారు. కాగా చంద్రమౌళి స్టేట్ బ్యాంకు మేనేజర్ గా పనిచేసి (తరువాయి 2వ పేజీలో)

## టెన్త్ ఫలితాల్లో మూడో స్థానంలో విశాఖ

- మే 19 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు
- ఈ నెల 30 లోగా ఫీజు చెల్లించాలి



విశాఖపట్నం, ఏప్రిల్ 23, మేజర్‌న్యూస్ : పదో తరగతి ఫలితాల్లో విశాఖ జిల్లాకు రాష్ట్ర స్థాయిలో మూడో స్థానం దక్కింది. పార్వతీపురం మన్యం, అంబేద్కర్ కోనసీమ జిల్లాల తర్వాత విశాఖ జిల్లా మూడో స్థానంలో ఉంది. గతంలో ఎప్పుడూ మొదటి స్థానంలో నిలచే కృష్ణా, గుంటూరు జిల్లాలు ఈ సారి వెనకబడ్డాయి. అదే స్థానంలో విశాఖ జిల్లా మాత్రం గణనీయమైన ప్రతిభలో వృద్ది సాధించి ఉత్తమ గణాంకాలను లిఖించుకుంది. వేపగుంటకు చెందిన ఇండిగ శ్రీ వేద జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి 593 మార్కులు సాధించి మొదటి స్థానంలో (తరువాయి 2వ పేజీలో)



## నేటి నుంచి చందనోత్సవ టిక్కెట్ల విక్రయాలు ప్రారంభం

రూ 1000, రూ 300 క్యూలైన్ల టిక్కెట్లు అమ్మకాలు

2వ పేజీలో

# గుడివాడపై గుస్సా..!



- హాట్ టాపిక్‌గా విశాఖ వైసీపీ అధ్యక్షుడి మార్పు
- మేయర్ అవిశ్వాస తీర్మానంలో ఓటమే కారణమా?
- ఆ ఒక్క టికెట్ తీయకపోవడమే మేయర్ కొంపముంచిందా?
- అమర్‌నాథ్ శైలిపై జిల్లా నేతలతో పాటు అధిష్టానం అసంతృప్తి
- అనకాపల్లికే పరిమితం చేయాలని పార్టీ పెద్దల నిర్ణయం

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

విశాఖ వైసీపీ అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ మార్పు జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశమవుతోంది. మేయర్‌పై అవిశ్వాస తీర్మానంలో పరాభవం ఎదు ైన మూడు రోజుల్లోనే అధ్యక్షుడి స్థానభ్రంశం హాట్ టాపిక్‌గా మారింది. అవిశ్వాస తీర్మాన వ్యవహారంలో సమర్థవంతంగా వ్యవహరించ లేదన్న కారణంగానే వేటు పడినట్లు చర్చ జరుగుతోంది. వైసీపీ కార్పొరేటర్లను సమన్వయపర్చడంలోను, పార్టీ మారే వారిని కట్టడి చేయడంలోను పూర్తిగా విఫలమైన కారణంగానే విశాఖ బాధ్యతల నుంచి తప్పించారన్న గుసుగుసలు వినిపిస్తున్నాయి. మేయర్ పీఠం కోసం కూటమి రూ.కోట్లు వెదజల్లుతుంటే.. వైసీపీ అధ్యక్షుడు గుడివాడ మాత్రం 'లెక్క'లేసుకుంటూ వ్యవహరించిన తీరే మేయర్ చేజారి పోడానికి కారణమని ఆ పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. ఫలితంగానే వైసీపీ అధిష్టానం గుడివాడ అమర్‌నాథ్‌ను కేవలం అనకాపల్లికి మాత్రమే పరిమితం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

### గుడివాడపై అసంతృప్తి సెగలు

వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు పేరుంది. ఫలితంగానే ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే ఆయనకు మంత్రి పదవి వరించింది. 2019 నుంచి 2024 మధ్య అనకాపల్లి ఎమ్మెల్యేగా (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

# గుడివాడపై గుస్సా..!

ఉన్నప్పటికీ.. విశాఖ నుంచే కార్యకలాపాలు సాగించారు. ఏ రోజూ అనకాపల్లి నియోజకవర్గాన్ని, అక్కడి పార్టీ నాయకులను, కార్యకర్తలను పట్టించులేదన్న అపవాదును మూటగట్టుకున్నారు. మంత్రిగా ఉండి కూడా ప్రతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గంలో పట్టుమని పది మంది ఫాలోవర్లను సంపాధించుకోవడంలో విఫలమయ్యారన్న విమర్శలను ఎదుర్కొన్నారు. స్థానిక పార్టీ శ్రేణులన్నీ అతడికి వ్యతిరేకంగా మారడంతో 2024లో చివరి నిమిషంలో గాజువాకకు మకాం మార్చారు. మంత్రిగా పనిచేసిన నియోజకవర్గంలోనే పట్టు లేని గుడివాడకు ఊహించిన విధంగానే గాజువాకలో కూడా గట్టి దెబ్బ తగిలింది. టీడీపీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీని అప్పజెప్పి ఓటమి చవిచూశారు. అనతి కాలంలోనే వై.ఎస్.జగన్ ఆశీస్సులతో పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడిగా గుడివాడ అమర్‌నాథ్ మళ్లీ తెరపైకి వచ్చారు. గతంలో విశాఖ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఆయన వ్యవహరించిన తీరుపై పార్టీ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడంతో కొన్నాళ్లకు ఆ బాధ్యతల నుంచి తప్పించారు. ఆ సమయంలో జగదాంబ ప్రాంతంలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఏసీలు, ఇతర సామాగ్రి తీసుకుపోవడం పార్టీలో పెద్ద దుమారాన్నే రేపింది. 2024 ఎన్నికల్లో ఓటమి తరువాత మళ్లీ గుడివాడకు జిల్లా అధ్యక్షుడిగా నియమించడం పట్ల పలువురి నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. అయినప్పటికీ పార్టీ పెద్దల అండదండలతో ఆ పదవిలో కొనసాగారు.

### 'లెక్క'లో వీక్

విశాఖ వైసీపీ అధ్యక్షుడిగా గుడివాడ అమర్‌నాథ్ ఏ రోజూ పార్టీ నేతలు, కార్యకర్తలను సమన్వయం చేసిన దాఖలాలు లేవని పార్టీలోనే చర్చ జరుగుతోంది. పార్టీ పిలుపిచ్చే ప్రతి కార్యక్రమాన్ని తానే భుజాన్నెత్తుకుంటున్నట్లు హడావుడి చేసే అమర్‌నాథ్.. ఖర్చు విషయంలో మాత్రం కనిపించకుండా పోతారన్న టాక్ ఉంది. గుడివాడ 'తింటున్న చేతితో కాకిని కొట్టరు' అని చర్చించుకుంటుండడం గమనార్హం. ఖర్చు చేయల్సిన సందర్భమే వస్తే కింది నాయకులపై ఆ భారాన్ని మోపేస్తారన్న వాదనలు ఉన్నాయి. దీంతో గుడివాడ ఫాలోవర్లను సంపాధించకపోగా.. వైసీపీ నాయకులు కూడా ఇతడి కారణంగా పార్టీకి దూరంగా జరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్న చర్చ జరుగుతోంది.

### మేయర్‌పై అవిశ్వాసంలో అసమర్థత!

మేయర్‌పై అవిశ్వాస తీర్మాన వ్యవహారంలో జిల్లా అధ్యక్షుడిగా గుడివాడ అమర్‌నాథ్ సమర్ధవంతంగా వ్యవహరించలేదన్న చర్చ జరుగుతోంది. వైసీపీ కార్పొరేటర్లు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నప్పటికీ.. వారికి సర్ధి చెప్పడంతో పూర్తిగా విఫలమయ్యారు. గుడివాడ వ్యవహార శైలి కారణంగానే కొందరు కార్పొరేటర్లు పార్టీ నుంచి దూరమయ్యారన్న వాదనలు ఉన్నాయి. మేయర్ పీఠాన్ని దక్కించుకోడానికి కూటమి ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరతీసి వైసీపీ కార్పొరేటర్లకు వల వేయగా.. వారి ఎత్తుగడలను అడ్డుకోవడంతో గుడివాడ చతికిల పడ్డారని ఆ పార్టీ నేతలే గుసగుసలాడుకుంటున్నారు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. 27 మంది వైసీపీ కార్పొరేటర్లు పార్టీని వీడడం విశేషం. మేయర్ పీఠం దక్కదని భావించిన పార్టీ పెద్దలు చివరి నిమిషంలో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణను రంగంలోకి దింపారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అవిశ్వాస తీర్మాన ఓటింగ్‌కు చివరి రెండు రోజులు పార్టీని వీడిన వారికి వెనక్కు రప్పించుకోడానికి చేసిన ప్రయత్నాలు కొంత మేర ఫలించాయి. కేవలం ఒక్క స్థానం తేడాతో వైసీపీకి మేయర్ పీఠం దూరమైంది.

### ఒక్క టికెట్ కొంపముంచిందా?

వైసీపీ కార్పొరేటర్ల పార్టీ మారకుండా చేసే విషయంలో గుడివాడ అమర్‌నాథ్ సక్రమంగా డీల్ చేయలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అవిశ్వాస నోటీసు జారీ చేసే ముందు వైసీపీకి 37 మంది కార్పొరేటర్లు ఉన్నారు. వారిని క్యాంపునకు తరలించాలని ఆ పార్టీ పెద్దలు నిర్ణయించారు. అప్పటికే దశల వారీగా కొందరిని బెంగుళూరు, ఇతర రాష్ట్రాలు, దేశాలకు పంపించారు. చివర్లో కొందరు కార్పొరేటర్లను శ్రీలంకకు పంపించారు. కార్పొరేటర్ దంపతులకు వైసీపీ టికెట్ తీసి పంపించింది. ఇదే సమయంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల వంశీరెడ్డి తనతో పాటు తన స్నేహితుడికి విమాన టికెట్ తీయాలని గుడివాడను కోరగా.. అందుకు ఆయన అంగీకరించలేదని, ఫలితంగానే కోపంతో వంశీరెడ్డి పార్టీ మారాలని నిర్ణయించుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ ఒక్క టికెట్ తీసి ఉంటే.. వంశీరెడ్డి పార్టీలోనే ఉండేవారని, మేయర్‌పై అవిశ్వాసం వీగిపోయేదని పలువురు చెవులు కొరుక్కుంటున్నారు. ఒక్క టికెట్ కోసం కక్కుర్తి పడిన కారణంగానే జిల్లాలో వైసీపీ పరువు పోయిందని, దీనికి కారణంగా అమర్‌నాథ్ అని పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. అయితే ఇది పూర్తిగా అవాస్తవమని మరికొందరు కొట్టి పారేస్తున్నారు.

### వేటా? వ్యూహమా?

మేయర్ అవిశ్వాస తీర్మానంలో ఓటమి ఎదరైన మూడు రోజుల్లోనే జిల్లా అధ్యక్షుడుగా ఉన్న గుడివాడ అమర్‌నాథ్‌ను తప్పించారు. ఆయన స్థానంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజును నియమిస్తూ వైసీపీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. మేయర్ పీఠం పోయిన వెంటనే అధ్యక్షుడి మార్పు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఇది గుడివాడ అమర్‌నాథ్‌పై వేటు వేశారని పలువురు చెబుతుంటే.. వ్యూహాత్మకంగా అతడిని అనకాపల్లి జిల్లాకు పంపించారన్న మరికొందరు పేర్కొంటున్నారు. అమర్‌నాథ్‌ను ఇప్పటికే చోడవరం నియోజకవర్గం బాధ్యతలు అప్పగించారు. అందుకే అతడిని విశాఖ బాధ్యతల నుంచి తప్పించి అనకాపల్లి జిల్లా బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం.

## టెన్త్ ఫలితాల్లో మూడో స్థానంలో విశాఖ

నిలవగా , అలాగే భీమిలి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివిన రెడ్డి భవ్య శ్రీ 592 మార్కులతో జిల్లా స్థాయిలో రెండో స్థానంలో నిలచింది. అక్కయ్యపాలెం జ్ఞాననికేతన్ పాఠశాల విద్యార్థి డబ్బీరు చరణ్ సాయి, నరవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రెడ్డి సౌజన్య 591 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 100 శాతం పాసవ్వగా, &ప్రభుత్వ పాఠశాలల్లో 68.32 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. నగరంలోని ఏయూ ఎయిడెడ్ హై స్కూల్ విద్యార్థులు 42.17 శాతంతో అట్టడుగన నిలిచారు. జిల్లాలో 89.14 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురు 88 శాతం, బాలికలు 90 శాతం పాసయ్యారు. జిల్లాలో మొత్తం 28496 మందికి గానూ 25346 మంది ఉత్తీర్ణత సాధించినట్టు జిల్లా విద్యా శాఖాధికారి ప్రకటించారు. పదోతరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం మే నెల 19వ తేదీ నుంచి పరీక్షలు నిర్వహించనున్నారు. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈ నెల 30 లోగా పరీక్ష ఫీజును చెల్లించాలి. సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచీ 28వ తేదీ వరకూ జరుగుతాయి. రికౌంటింగ్‌కు దరఖాస్తు చేసే వారు సబ్జెక్టుకు రూ. 500 చొప్పున, రీ వెరిఫికేషన్‌కోసం రూ. వెయ్యి చొప్పున ఈ నెల 24 నుంచీ మే నెల ఒకటో తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అధికారులు ప్రకటించారు.

## విశాఖ వాసి చంద్రమౌళి మృతి

రిటైరయ్యారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు. వారిద్దరూ అమెరికాలో స్థిరపడ్డారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన చంద్రమౌళి ఆయన ఇంట్లో ఆయనే చిన్న కొడుకు. ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్న సంతానంలో మౌళి ఇటీవలే ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్నారు. ఆయన చిన్న అక్క ఇటీవల మృతి చెందారు. ఆయన మరో సోదరుడు భానోజీరావు కూడా వారం రోజుల వ్యవధిలో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని విశాఖలోనే స్థిరపడ్డారు. మౌళి పెద్ద అన్నయ్య కూడా బ్యాంకు మేనేజర్ గానే రిటైరై కెనడాలో స్థిరపడ్డారు. విశాఖ ఏసీబీలో డిఎస్పీగా పనిచేస్తున్న నాగేశ్వరరావు సోదరి నాగమణిని చంద్రమౌళి వివాహం చేసుకున్నారు. తన బావ మౌళి జాడ కనుక్కునేందుకు నాగేశ్వరరావు చేయని ప్రయత్నాలు లేవు. భానోజీరావు కుటుంబ సభ్యులు మంగళవారం రాత్రంతా మెలకువతోనే ఉన్నారు. తెల్సిన వాళ్లందరికీ సమాచారం కావాలంటూ ఫోన్లు చేస్తూనే ఉన్నారు. చంద్రమౌళి మృతి వార్త తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మౌళి మృతదేహాన్ని తీసుకు వచ్చేందుకు వారంతా కశ్మీర్ బయల్దేరినట్టు తెల్సింది.

## ఉగ్రవాదుల దాడిపై ధర్మాన కృష్ణదాస్ ఖండన

ప్రపంచానికి చూపారు. ఇది మానవత్వాన్ని మట్టికరిపించే చర్య," అని ధర్మాన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విషాద సమయంలో ప్రజలు, అన్ని వర్గాల నాయకులు ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి రాజకీయ, మత, భాషా భేదాలను దాటి అంతం పలికేలా కృషి చేయాలన్నారు.

## కాశ్మీర్ ఘటన బాధాకరం



కశ్మీర్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన చంద్రమౌళి మృతదేహానికి నివాళులర్పించిన సీఎం చంద్రబాబు నాయుడు.

ప్రభుత్వానికి మద్దతు తెలపాలని ఆయన కోరారు. ఎలాంటి శక్తులైన ఎదిరించే సత్తా మన ప్రభుత్వానికి ఉందని చెప్పారు. దేశ సరిహద్దు ప్రాంతాలలో నిఘానం మరింత విమానం చేయాలని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు దేశంలోని ప్రతి ఒక్కరు ఒక పోలీసుగా మారి దుష్టశక్తులను పసిగట్టాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. దేశంలో వివిధ ప్రాంతాలలో టెర్రరిస్టులు యుద్ధం సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో తీసుకుంటున్న చర్యల గ ురించి ప్రశ్నించగా ఎప్పటికప్పుడు ప్రభుత్వం అలర్ట్ గా ఉండి నిద్ర శక్తులను రాష్ట్రంలోకి అడుగుపె చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే సముద్ర తీరం వెంబడి చేస్తామని. ఆయన తెలియజేశారు ప్రపంచంలో భారత్ అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని దీనిని సహించలేని వారు ఇటువంటి ఉగ్రముఖలను మన దేశం మీద ఉసిగొలుపుతున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. ఉగ్రదాడిలో మరణించిన రాష్ట్రానికి చెందిన రెండు కుటుంబాలకు 10 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా తఇస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించారు.


## నేటి నుంచి చందనోత్సవ టిక్కెట్ల విక్రయాలు ప్రారంభం

**వన్‌టౌన్, ఏప్రిల్ 23, మేజర్‌న్యూస్ :** ఏడాదికి ఒకసారి కళ్ళముందు సాక్షత్కరించే సింహాచలం వరహా నృసింహాస్వామివారి నిజరూప దర్శనమైన ' చందనోత్సవ' టిక్కెట్ల విక్రయాలకు దేవాదాయ శాఖ శ్రీకారం చుట్టింది. ఈనెల 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు సింహాచలం దేవస్థానం కొండపైన పాత పీఆర్‌ఓ కార్యాలయం వద్ద ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు టిక్కెట్లు విక్రయించడానికి ఏర్పాట్లు చేసింది. అలాగే సింహాచలం వచ్చి టిక్కెట్లు కొనుగోలు చేయడం దూరం అనుకునే వారి సౌలభ్యం కోసం నగరంలోని వివిధ బ్యాంకుల్లో కూడా చందనోత్సవ టిక్కెట్లు విక్రయించనున్నారు. వాటిలో కొన్ని బ్యాంకులో శని, అదివారాల్లో కూడా విక్రయించేలా ఏర్పాట్లు చేశారు. సింహాచలం యూనియన్ బ్యాంకు, స్టేట్ బ్యాంక్‌లల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు, శని, అదివారాల్లో కూడా టిక్కెట్లు విక్రయాలు జరగనున్నాయి. అలాగే అక్కయ్యపాలెం, కేజీహెచ్, మహారాణిపేట యూనియన్ బ్యాంక్ బ్యాంచ్‌ల్లో.., బిర్లా జంక్షన్, సాలిగ్రామపురం (అక్కయ్యపాలెం) స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకు బ్రాంచ్‌ల్లో టిక్కెట్ల విక్రయాలు బ్యాంక్ పనివేళల్లో జరుగుతాయని దేవస్థాన అధి కారులు తెలిపారు. చందనోత్సవంలో స్వామివారి నిజరూప దర్శనంకు సంభందించి వేయి రూపాయలు, మూడు వందల రూపాయల క్యూలైన్లు టిక్కెట్లును దేవస్థానం విక్రయించనుంది. సామాన్య భక్తుల దర్శనం త్వరత గతిన పూర్తిచేయాలనే ఉద్దేశ్యంతో చందనోత్సవం రోజున టిక్కెట్ల విక్రయాలను దేవస్థానం నిలిపివేసింది. ఈ నెల 30వ తేదీ చందనోత్సవం రోజను సర్వదర్శనం క్యూలైన్లు కూడా భక్తుల సౌకర్యర్థం ఏర్పాటు చేసినట్టు ఆలయ వర్గాలు తెలిపాయి. కాగా టిక్కెట్లను https:// www.aplemples.ap.gov.in ఆన్‌టైన్ వెబ్‌సైట్ ద్వారా కూడా టిక్కెట్లను కొనుగోలు చేసుకోవచ్చు.

## అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం : ఏసిపి తిరుపతిరావు

**ఆరిలోవ, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ, 13వ వార్డు లో గల శ్రీకృష్ణ పురం, పైనాపిల్ కాలనీ, దారపాలెం పరిసర ప్రాంతాల్లో ఎ టువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న షెడ్డులను, బిల్డింగులను తొలగిస్తామని టౌన్ ప్లానింగ్ ఏసిపి తిరుపతిరావు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పేరు చెప్పుకుంటూ కొందరు శ్రీ కృష్ణాపురం, పైనాపిల్ కాలనీ , ప్రాంతాల్లో అనుమతులు లేకుండా కట్టడాలు జరుగుతున్నాయని విషయం మా దృష్టికి వచ్చిందని అటువంటి వాటిపై దృష్టి సారిస్తామని అన్నారు. జోన్- 2 జోనల్ కమిషనర్ జెసిబిలను , సిబ్బందిని పంపిస్తామని వెంటనే అటువంటివి గుర్తించి తొలగించాలని ఆమె ఆదేశించారు. జీవీఎంసీకి ఆదాయాన్ని గండికొడుతూ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పుస్తకాల ప్రతిరూపాలే మానవ మనుగడ,చరిత్ర ,పరిశోధనలు




**బొబ్బిలి ఏప్రిల్ 23: మేజర్ న్యూస్:** నేడు ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా బొబ్బిలిలో స్థానిక గ్రంధాలయం లో పుస్తకం దినోత్సవం కార్యక్రమాన్ని జూన్ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ మేరకు లైబ్రేరియన్ స్వర్ణలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి పుస్తకం ఆవిర్భావ చారిత్రక పరిణామాన్ని వివరించారు. మానవ మనుగడ,చరిత్ర, శాస్త్రం నాకు ఆధారాలు పుస్తకాలే అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా ఇ..బుక్ మాత్రమే కీలకమైందని అన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ టీచర్ శ్రీరామ మూర్తి , శ్రీనివాస్, చిట్టిబాబు పాల్గొని ప్రస్తుత సమాజంలో పుస్తకాల ఆవశ్యకత చాలా గొప్పది అన్నారు

.




## టూరిస్టులపై దాడి పిరికి పంద చర్య

- పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి జగతా శ్రీనివాస్



పాయకరావుపేట ఏప్రిల్ 23 మేజర్ న్యూస్.జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్ర దాడి పిరికి పంద చర్య అని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి జగతా శ్రీనివాస్ విమర్శించారు. స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ దాడిలో 30 మంది చనిపోవడం, మరికొంత మంది గాయపడటం తనను తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దాడిలో మరణించిన వాళ్లలో ముగ్గురు తెలుగు వాళ్లు ఉండటం అత్యంత బాధాకరం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని డిమాండ్ చేశారు.అలాగే ఉగ్రవాదం పై పోరుకు యావత్ దేశం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా, అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా కేంద్ర, ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జగతా శ్రీనివాస్ కోరారు.

## టెన్త్ పరీక్షల్లో ముందంజు సిద్ధ బత్తుల రమ్య

గొలుగొండ ఏప్రిల్ 23 మేజర్ న్యూస్గొలుగొండ మండలం ఏ ఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పదో తరగతి పరీక్షలలో 139 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 133 మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయ్యారు ( 96% ) వీరిలో గరిష్టంగా 565 మార్కులతో స్కూల్ మొదటి స్థానంలో మం డల ద్వితీయ స్థానంలో సిద్దా బత్తుల రమ్య రాధాకృష్ణ సాధిం చడం జరిగినది.విద్యార్థులు సాధించడం చాలా సంతోష కరమైన విషయం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.నాగ భూషణం గారు తెలియ పరిచారు

## పెద్దిరాజు చెరువు లో ఉపాధి పనులు ప్రారంభం



రావికమతం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ : మండల కేంద్రం పెద్దిరాజు చెరువులో ఉపాధి పనులు బుధవారం కూటమి నాయకులు ప్రారంభించారు. గ్రామానికి చెందిన ఉపాధి కూలీలకు 3 వేల పని దినాలు కల్పించేందుకు ఏడాది నిధులు కేటాయించారు. చెరువులో నీరు నిల్వ ఉండడంతో ఉపాధి పనులు ఆలస్యంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు, సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు., గొంప ఎంపిటిసి గెంజి సూర్యనారాయణ, పులగాయల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏ.ఎల్.పురం జిల్లా పరిషత్

## ఉన్నత పాఠశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్



గొలుగొండ ఏప్రిల్ 23 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో ఏ ఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.నాగభూషణం, గ్రామ సర్పంచ్ శ్రీమతి లోచల సుజాత, పాఠశాల కమిటీ చైర్మన్ లగుడు వెంకట రాజుల నాయుడు, ఎంపీటీసీ చింతల బుల్లి ప్రసాద్, గ్రామ పెద్దలు కూటమి నాయకులు బొడ్డు జమీలు,చిటికెల చిట్టిబాబు మరియు పాఠశాల కమిటీ సభ్యులు మరియు ఉపాధ్యాయులు కలిసి గ్రామమంతా స్లోగన్స్ మరియు బ్యానర్లతో బడి ఈడు గలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని భారీ క్యాంపైనింగ్ నిర్వహించారు. అలాగే ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కల్పించే సౌకర్యాలు, వసతులు వారికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను గురించి వివరిస్తూ ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షల రాసి ఉత్తీర్ణులైన వారికి మరీ ప్రత్యేకంగా 600 వందలకు గాను 565 మార్కులుతో స్కూల్ ఫస్ట్ మరియు మండలలో ద్వితీయ స్థానం సాధించిన సిద్ధాబత్తుల.రమ్యకు మరియు వారికి విద్యానందించిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియపరచారు.

## బ్లాక్ మెటల్ తవ్వకాలకు సన్నాహాలు చేస్తున్న ప్రోక్లైన్ స్వాధీనం

### తాసిల్దార్ వెంకటరమణ



రావికమతం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్: మండలంలో గుడివాడ రెవెన్యూ పరిధి కొండపైన తవ్వ కాలకు సన్నాహాలు చేస్తున్న ప్రోక్లైన్ స్వాధీనం చేసుకున్నామని తాసిల్దార్ బి. వెంకటరమణ తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా సర్వేనెంబర్ 338/2లో బ్లాక్ మెటల్ తవ్వేందుకు యంత్రాలు సిద్ధం చేస్తున్నారని బుధవారం ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ మేరకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సతీష్ ను విచారణకు పంపేమని చెప్పారు. ఈ విచారణలో కొండపైన ప్రోక్లైన్ ఉందని దీనికి సంబంధించి యజమాని,డ్రైవర్ సంఘటన స్థలంలో లేరని ఎంఆర్ఐ ఇచ్చిన నివేదికలో ఉందన్నారు. ఈ కారణంగా ప్రోక్లైన్ ను సమీప శ్రీజ మెటల్ క్వారీకి తరలించమని వివరించారు.

## ముత్యమాంబ పరదేశమ్మ విగ్రహాము లు కు శంకుస్థాపన



మేజర్ న్యూస్ వి మాడు గుల. మాడుగుల మండలంలో వీరనారాయణ గ్రామంలో గ్రామ దేవతలు అయినటువంటి ముత్య మాంబ పరదేశమ్మ విగ్రహ ములు కు శంకుస్థాపన చేశారు గ్రామము లొ అందరూ సహాయ సహకారాలతో ఈరోజు గ్రామం లొ సర్పంచ్ కొండ అప్పారావు జనసేన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు ముత్యాల నాయుడు తూరిపిల్లి సత్యనారాయణ రామారావు పెంటకోట అప్పారావు పరదేశి నాయుడు సీత బాబు మాజీ సర్పంచ్ ఆదియ అమ్మ చరణం ఆది దాసరి అప్పారావు గుమ్మాల చిన్నారావు మహారాజ్ సత్యప్ర సాద్ అందరు సహాయ సహకా రాలతో విగ్రహాలు కు భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ నారి చిన్నపిల్లల హాస్పిటల్ ఏ. కోడూరులో ప్రారంభం.



కే కోటపాడు,ఏప్రిల్ 23 (మేజర్ న్యూస్)

అనకాపల్లి జిల్లా కే కోటపాడు మండలం ఏకోడూరు గ్రామం పాత సినిమా హాలు వద్ద శ్రీనారి చిన్న పిల్లల హాస్పటల్ బుధవారం ఉదయం ప్రారంభించారు. నారి చిన్నపిల్లల హాస్పటల్ వైద్య నిపుణులు వంటాకు రాహుల్ ఈ సందర్భంగా మాట్లాడారు. తాను గ్రామీణ ప్రాంతం (గజపతినగరం )ఈ ప్రాంతానికే చెందిన వాడినని, తాను చదువుకున్న చదువును ఒక డాక్టర్ గా ఈ ప్రాంత వాసులకు కూడా కొంతలో కొంత తక్కువ రాయితీతో సేవలు అందించడమే ధ్యేయంగా పని చేస్తాను అన్నారు. ఈ ప్రాంతంలో చిన్నపిల్లల ఆసుపత్రి లేనందున ఎంతో దూరాన ఉన్న విశాఖకు తరలి వెళ్తున్నారని, ఇప్పటినుంచి అంత దూరం వెళ్లే సమస్య లేకుండా ఈ ప్రాంతంలోనే చిన్న పిల్లల వైద్య నిపుణుడిగా సేవలు అందిస్తామన్నారు. ప్రతిరోజు ఈ ఆసుపత్రి తెరిచే ఉంటుందని, ఈ ప్రాంతవాసులు గమనించి సహకరించాలని వైద్య నిపుణులు రాహుల్ వంటాకు కోరారు. ఈ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా కూటమి నాయకులు, వైయస్సార్సీపీ నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు, ఆత్మీయులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ల సహాయంతో విజిబుల్ పోలీసింగ్



నర్సీపట్నం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ : అనకాపల్లి జిల్లా ఎస్పీ వారి ఆదేశాల మేరకు నర్సీపట్నం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు సిబ్బంది మరియు కోటవురట్ల ఎస్సై మరియు నర్సీపట్నం రూరల్ సర్కిల్ సిబ్బంది తో నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి పెద్ద బొడ్డేపల్లి ఏరియా, ఎస్సీ కాలనీ, తెరిసా కాలనీ ఆర్టీసీ కాంప్లెక్స్ శివపురం మరియు పట్టణ శివారు ప్రాంతాలలో డ్రోన్ల సహాయంతో విజిబుల్ పోలీసింగ్ చేస్తూ ఆయా ఏరియాల్లో ఏటువంటి అసాంఘిక చర్యలు జరగకుండా పర్యవేక్షణ చేస్తూ అక్కడ ఉన్నటువంటి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల ఆదేశాలతో చర్యలు చేపడుతున్నాము దీంట్లో భాగంగానే పబ్లిక్ ప్రదేశాలలో మందు తాగే వారికి మరియు గంజాయి సేవించు వారికి ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారి పై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని పోలీసులు తెలిపారు. పట్టణం మొత్తం పోలీసు డ్రోన్ కెమెరాలతో నిఘ లో పెడుతున్నామని ఎవరు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడ వద్దని ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేపడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు.

## ఎస్సీ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న మురుగునీరు సమస్యకు చెక్



రావికమతం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ : మండల కేంద్రం ఎస్సీ కాలనీ వాసులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న మురుగునీరు సమస్యకు బుధవారం తెరపడింది. ఈ కాలనీ నుంచి వినాయక ఆలయం వరకు డ్రైనేజీ నిర్మాణానికి బుధవారం సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ కాలువ నిర్మాణానికి పంచాయతీ నుంచి 15 లక్షల రూపాయలు నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో వివిధ వీధులలోని డ్రైనేజీల నుంచి మురుగునీరు ఎస్సీ కాలనీ వరకు వచ్చి నిలిచిపోతుంది. దీనికి అనుకోని ఉన్న వ్యవసాయ పొలాలలో కి కూడా చేరడంతో సాగు భూములు పనికిరాకుండా వృధాగా పడి ఉన్నాయి. ఈ విషయమే గత కొంతకాలంగా కాలనీ వాసులతోపాటు రైతుల కూడా తీవ్ర ఇక్కట్లకు ఇబ్బందులకు గురవుతున్నారు . దీనిని నివారించేందుకు డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామని సూపర్ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, గొంప ఎంపిటిసి సూర్యనారాయణ, గెంజి వెంకటరమణ గెంజి ఈశ్వరరావు, పులగాయ ల సత్తిబాబు, ఉప్పునూరి నాగేశ్వరరావు, కూటమి నాయకులు వార్డు నెంబర్లు పాల్గొన్నారు

## బాడంగి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ



**బాడంగి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:** పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి దీనిలో స్థానిక పిఎంశ్రీ జడ్పీ పాఠశాల బాడంగిలో 104 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగ 86 మంది ఉత్తీర్ణులు కాగా 83 శాతం ఫలితాలు వచ్చాయి మండలంలో గల ప్రభుత్వం పాఠశాలల్లో ప్రథమ స్థానం ఇదే పాఠశాలకు చెందిన గొట్టాపు మణికంఠ మరియు రౌతు కిరణ్ 581 మార్కులు సాధించారు, కానూరు తులసి 578 ద్వితీయ స్థానం తెంటు హరిప్రియ 572 తృతీయ స్థానం సాధించారు 500 మార్కులకు పైగా 13 మంది విద్యార్థులు సాధించారు వీరిని స్థానిక సర్పంచ్ రమేష్, ఎంపిటిసి శ్రీను, పిఎంసి చైర్మన్, హెచ్ఎం సత్యన్నారాయణ, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది అభినందించారు

## నవధాన్యాలపై అవగాహన కార్యక్రమం



**బాడంగి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:** బాడంగి గ్రామంలో ఉపాధి హామీ పనుల సందర్భంగా బుధవారం ప్రత్యేకంగా మహిళా రైతులు, మేట్స్ సభ్యుల కోసం అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ముఖ్యంగా వరి పంటకు ముందు వేసే నవధాన్యాల యొక్క ప్రాముఖ్యతపై చర్చ జరిగింది. ప్రకృతి సిబ్బంది యూనిట్ ఇంచార్జ్ వై. సత్యనారాయణ మాట్లాడుతూ, నవధాన్యాల విత్తనంతో భూసారం పెరుగుతుందని, కలుపు నివారణ క్రమంగా తగ్గుతుందని, భూమి వైవిధ్యం పెరిగి భూమిలో పోషకాలు మెరుగవుతాయని తెలిపారు. అలాగే వానపాములు అభివృద్ధి చెందటంతో భూమిలో జీవన శక్తి పెరుగుతుందని, తద్వారా ప్రధాన పంటకు అవసరమైన పోషకాలు అందుతాయని వివరించారు. ఈ సమావేశంలో ఆయన తో పాటు ఐసిఆర్పి రామలక్ష్మి , ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు పాల్గొన్నారు.

## పది ఫలితాల టాపర్స్‌లో బాలికలదే పైచేయి

**పూసపాటిరేగ, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:** మండలంలోని పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలోనూ అత్యధిక మార్కుల్లో బాలికల పై చేయి సాధించారు. మండలంలోని 11 జడ్పి ఉన్నత పాఠశాలలో ఉండగా అన్ని పాఠశాలలోనూ పది ఫలితాల్లో బాలికలే అత్యధిక మార్కులు సాధించడం గమనార్హం. కోనాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన టి సాహితి 586 మార్కులతో మండల టాపర్ గా నిలిచింది. రెండో స్థానంలో 580 మార్కులతో రెల్లివలస జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన నడు పూరి హాసిని అత్యధిక మార్కుల సాధనలో రెండో స్థానంలో నిలిచింది. 575 మార్కులతో పుష్ప జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన జక్కంపూడి భవాని మూడో స్థానంలో నిలవగా, వెంపడం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన మహంతి పల్లవి నాలుగో స్థానంలో నిలిచింది. కుమిలి జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన నందిక కళ్యాణి 568 మార్కులతో ఐదో స్థానంలో నిలవగా 6 ప్రభుత్వ పాఠశాలలో కూడా అత్యధిక మార్కుల సాధనలో బాలికలే హవా సాగించారు. అత్యధిక మార్కులు సాధించిన బాలికలను ఆయా ప్రభుత్వ పాఠశాల చెందిన ప్రధాన ఉపాధ్యాయులు హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.




## 595 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినికి ఎంపీడీఓ అభినందన



**బాడంగి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:** 10వ తరగతి ఫలితాలు బుధవారం దానిలో బాడంగి ప్రైవేటు పాఠశాలలో చదివిన కొల్లి సౌసిల్య అనే విద్యార్థిని 10వ తరగతిలో 595 మార్కులతో ఉత్తీర్ణత సాధించి తన ప్రతిభను చాటి చెప్పింది. ఆమె ఈ అద్భుతమైన విజయంతో తన కుటుంబం, గురువులు మరియు పాఠశాలకు గౌరవం తీసుకువచ్చింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మండల అభివృద్ధి అధికారి ఎస్. రామకృష్ణ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. ఆమెకు అభినందనలు తెలియజేస్తూ, "ఇలాంటి విద్యార్థులే సమాజ అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తారు అని ఆయన అన్నారు సౌసిల్య మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎంఈఓ విద్యార్థిని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## టెన్త్‌లో టాపర్ ధర్మతేజకు 582 మార్కులు



**రామభద్రపురం, ఏప్రిల్ 23(మేజర్ న్యూస్):** ఎస్ఎస్సీ ఫలితాల్లో రామభద్రపురం మండలం కొట్టక్కి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి సామిరెడ్డి ధర్మతేజ 582 మార్కులు సాధించి మండలంలో టాపర్ గా నిలిచాడు. ఇతని తండ్రి పోలినాయుడు, తల్లి మల్లీశ్వరిలు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మండలంలో టాపర్గా నిలిచిన ధర్మతేజను బొబ్బిలి డిప్యూటీ డీఈవో కె. మోహనరావు బుధవారం పాఠశాలకు వెళ్లి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో తిరుమలప్రసాద్. హెచ్ ఎం డాక్టర్ రావాడ భాస్కరరావులు విద్యార్థునికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బొత్స రత్నకిశోర్, శంకరరావు, శ్రీను, షరీఫ్, రమణరాజు, సుజాత, శివలెంక, గిరి, సుజాత, సుగుణ, మాధవి, సుధారాణి, కాళ్ల సురేష్, శుభద్రమ్మ తదితరులు అభినందించారు. మండలంలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు 416 మంది రాశారని, వీరిలో 370 మంది పాస్ అయ్యారని మండల విద్యాశాఖాధికారి ఆమిటి తిరుమలప్రసాద్ తెలిపారు.




## టెన్త్‌లో జిల్లా ఫస్ట్ ర్యాంకర్ వివేక్‌కు 593 మార్కులు

### జిల్లాలోనే నంబర్ వన్ గర్భాం హైస్కూల్.!

**మెరకముడిదాం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్:** బుదవారం విడుదలైన 10వ తరగతి పరీక్షల్లో 593 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన సంగరెడ్డి వివేక్ కు మండల ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. ఇటీవల విడుదలవుతున్న ఫలితాలలో మెరకముడిదాం మండలం జైత్ర యాత్రను కొనసాగిస్తుంది. మొన్న వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మోడల్ స్కూల్ గర్భాం విద్యార్థిని "తనూజా" రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి కీర్తి ప్రతిష్టలను ఆకాశమంత ఎత్తుకు తీసుకువెళ్లగా, నిన్న వెలువడిన తెలంగాణ డీఎస్సీ ఫలితాల్లో స్టేట్ రాంకు సాధించిన బాడాం విద్యార్థిని మహాలక్ష్మి మండల ఖ్యాతిని రాష్ట్ర సరిహద్దులు దాటించగా, బుధవారం వెలువడిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంగరెడ్డి. వివేక్ 593 పొంది జిల్లా లోనే ప్రథమ స్థానంలో నిలవడం జిల్లాకే గర్వకారణం. ఈ విద్యార్థి స్వగ్రామం గర్భాం పంచాయితీ కుగ్రామం లెంక పేట కావడం గర్వించదగ్గ విషయం. ఇక ద్వితీయ స్థానంలో బైరిపురం హై స్కూల్ విద్యార్థి తాడేల. రేవంత్ 591 మార్కులతో రెండవ స్థానంలో నిలిచాడు. అలాగే మూడవ స్థానంలో బైరిపురం హై స్కూల్ విద్యార్థులు మీసాల. జయ వర్ధన్ టి. హర్షిని 588 మార్కులు సాధించి తృతీయ స్థానంలో ఉండగా, గర్భాం మోడల్ స్కూల్ విద్యార్థినిలు, పూసర్ల. సుజన, పెనుగుర్తి. శైలజ 581 మార్కులు సాధించి నాలుగవ స్థానం పొందారు. బైరిపురం హై స్కూల్ విద్యార్థిని ఆల్తి. జాహ్నవి 580 మార్కులు, గర్భాం హైస్కూల్ విద్యార్థిని టి.యామిని 580 పొంది 5వ స్థానంలో నిలవగా, అలాగే మెరకముడిదాం కస్తూరిబా పాఠశాల విద్యార్థిని బెల్లాన. నిరోషా 567 మార్కులతో అలాగే మెరకముడిదాం హై స్కూల్ విద్యార్థిని వేమకోటి. గాయత్రి 553 మార్కులు తో తరువాత వరుసలో నిలిచారు. ఇదిలా ఉండగా జిల్లాలోని టాపర్ నిలిచిన గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంగరెడ్డి. వివేకను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎస్ రామానుజాచార్యులు ఉరఫ్ రాంబాబు సహచర ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా వివేక్ ను సన్మానించి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి వివేక్ కృషి, పట్టుదల, అకుంఠిత దీక్షే జిల్లాలో ప్రథమ రాంకు సాధనకు కారణం అన్నారు. కాగా మండలంలో పది ఫలితాల్లో 2,3 స్థానాలలో నిలిచిన విద్యార్థులకు బైరిపురం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఈశ్వరరావు అభినందనలు తెలిపారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ, మెరకముడి దాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లం నాయుడు, కస్తూర్బా పాఠశాల ఉత్తమ ప్రిన్సిపాల్ గౌస్య బేగం తమ తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనపరిచినందుకు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. మండలంలో వివిధ పాఠశాలల ఫలితాలు వాటి స్థానాలు ఇలా ఉన్నాయి. ఈ ఏడాది జరిగిన 10వ తరగతి పరీక్షలకు గర్భాం హై స్కూల్ విద్యార్థులు 77 మంది హాజరు కాగా 70 మంది ఉత్తీర్ణులైనారు. బైరిపురం 74 మందికి 68 మంది, మోడల్ స్కూల్ 98 మందికి 90 మంది, కస్తూర్బా పాఠశాల 36 మందికి 35 మంది, ఉత్తరావల్లి హైస్కూల్ 76 మందికి 48 మంది, బిల్లలవలస 61 మందికి 49 మంది, బుధరాయవలస 29 మందికి 18 మంది, శాతామవలస 22 మందికి 19 మంది, గరుగుబిల్లి 26 మంది 17 మంది గోపన్నవలస 13 మందికి పది మంది, మండలం మొత్తం మీద 570 మందికి గాను 465 మంది ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాశాఖ అధికారి ఎం. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



## యేసుక్రీస్తు ఆశయాలకు అనుగుణంగా జీవించిన వ్యక్తి పోప్ ఫ్రాన్సిస్

**బొబ్బిలి ఏప్రిల్ 23: మేజర్ న్యూస్:** ప్రపంచ క్రైస్తవుల అత్యున్నత మత ప్రబోధకులు, అధిపతి పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి , ముఖ్యంగా ప్రపంచ క్రైస్తవ సమాజానికి తీరని లోటని ఆంధ్ర ఇవాంజిలికల్ లూదరన్ చర్చ్ డెలిగేట్ జె సి రాజు అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణించి మూడవ రోజులు అయిన నేపథ్యంలో జె సి రాజు గృహం లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కొవ్వొత్తులు వెలిగించి వారి మరణం పట్లతీవ్ర సంతాపాన్ని తెలియ చేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు .జె సి రాజు మాట్లాడుతూ పోప్ ఫ్రాన్సిస్ ప్రేమ, ఆప్యాయత కలబోసిన వ్యక్తని, వారి సేవలు ఆయన లోనిప్రేమ, కరుణ వినయం ఆత్యాత్మికధైర్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. యేసు క్రీస్తుఆశయాలకు అనుగుణంగాజీవించిన వ్యక్తిగా, పేదలు, అణగారిన వర్గాల ప్రజలకు ఆయన ఎనలేని సేవలు అందించారని, కష్టాల్లో వేదనతో ఉన్న వారికిఆశాకిరణంగా నిలిచారన్నారు. శాంతియుత, దయామయ ప్రపంచాన్ని కోరుకునే లక్షల మందికి ఆయానస్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు. శాంతియుత ప్రపంచాన్ని కోరుకొని తదనుగుణంగా కృషి చేసిన శాంతి దూత పోప్ ఫ్రాన్సిస్ అని అన్నారు. విధివంచితుల విషయంలో ఆయన చూపిన ప్రేమ, మానవత్వం క్రైస్తవ ప్రపంచానికి వెలుపల కుడా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్నదని అన్నారు. అందరికి ఆయన ఆదర్శనీయుడని అన్నారు. చర్చ్ ప్రతినిధులు పి వి ఏ మెర్సీ బాయ్, డేవిడ్ జె విక్టర్, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు ముందుస్తు భద్రత ఏర్పాట్లు

## జిల్లా ఎస్పి కెవి.మహేశ్వర రెడ్డి



రంగస్థలం, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 26 తేదీన శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం బుడగాట్లపాలెం గ్రామం నకు రానున్న నేపథ్యంలో పర్యటన ప్రదేశం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలిప్యాడ్, సభ వేదిక,వాహనాల పార్కింగ్, లబ్ధిదారులు కలయక, కాన్వాయ్ రూట్ మ్యాప్, సిబ్బంది కేటాయింపు, తదితర బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శ్రీ కె.వి మహేశ్వర రెడ్డి, పోలీసు అధికారులు తో కలిసి బుధవారం ఉదయం పర్యవేక్షించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించనున్న సభ సమావేశం వద్ద బందోబస్తు, భద్రత పరమైన ఏర్పాట్లపై సెక్టర్ వారి ఇన్ ఛార్జ్ పోలీసు అధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో ఎటువంటి ఆటంకం అంతరాయం లేకుండా కట్టుదిట్టమైన పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని,వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని, పటిష్టమైన భద్రత, బందోబస్తు కేటాయిస్తూ అన్ని విభాగాలకు సూచనలు ఇచ్చారు.

## మండల టాపర్ గా నిలిచిన

# మెట్టూరు హైస్కూల్ విద్యార్థిని.



కొత్తూరు ఏప్రిల్ 23(మేజర్ న్యూస్) పదవతరగతి పరీక్షా ఫలితాల్లో కొత్తూరు మండలం మెట్టూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని బర్రి హరిణి 600మార్కులకు 591 సాధించి మండల టాపర్ నిలిచింది.129మంది పరీక్షలకు హాజరు కాగా,104 మంది ఉత్తీర్ణు లాయ్యారు.26మంది విద్యార్థులు 500మార్కులు పైబడి సాధించారు. ఇదే పాఠశాలకు చెందిన లుకలాపు లావణ్య 588మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాధించగా,జామి శ్రావ్య 585 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. రాష్ట్రం లో 81 శాతం ఉత్తీర్ణత సాధించగా మెట్టూరు ఉన్నత పాఠశాల 81శాతం సాధించడం గమనార్హం.కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఉత్తీర్ణత శాతం తగ్గినా పాసైన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం విశేషం.కొత్తూరుప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి 79 మంది పాస్ కాగా 55మంది ప్రథమ స్థానం,22మంది ద్వితీయ స్థానం, ఇద్దరు తృతీయ స్థానం కైవసం చేసుకోవడం విశేషం. సోషల్ స్టడీస్ లో నలుగురు విధ్యార్థులు నూటికి నూరు, హిందీ, గణితం లో నూటికి నూరు మార్కులు సాధించిన వారు ఒక్కొక్కరు చొప్పున పాసయ్యారు,ఆరుగురుకు 550,14మందికి 500 మార్కులు పైబడి సాధించడం గమనార్హం. కడుము నుండి 48 మంది హాజరు కాగా 79 శాతంతో 38 మంది,కురిగాం నుండి 18 మంది హాజరు కాగా 56శాతం తో 10 మంది, కుంటిభద్ర 34 మంది హాజరు కాగా 73.5శాతం తో 25 మంది,నివగాం నుండి 101 మంది హాజరు కాగా 77శాతం తో 78 మంది,లబ్బగిరిజన సంక్షేమ పాఠశాల నుండి 17మంది హాజరు కాగా 71శాతం తో 12మంది ఉత్తీర్ణ లయ్యారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న మండలం లోని వసప కేజీబివి పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించ లేకపోయాయి. ఈ స్కూల్ లో సాధారణ ఫలితాలు రావడం గమనార్హం.42 మంది విద్యార్థినులు హాజరు కాగా 32 మంది మాత్రమే పాసయ్యారు. పాఠశాల లో చోటు చేసుకొన్న వివాదాలు, విద్య పట్ల యాజమాన్యం దృష్టి పెట్టక పోవడం వలనే ఫలితాలు అనుకొన్న స్థాయిలో రాలేదన్న విమర్శలు బాహటంగా విన్పిస్తున్నాయి.ప్రైవేట్ స్కూల్స్ లో ఉత్తమ ఫలితాలు వచ్చాయి. రాజ్ శ్రీనివాస్ స్కూల్ లో శత శాతం ఫలితాలు వచ్చాయి.57 మంది హాజరు కాగా 57 మంది పాసయ్యారు.అదేవిధంగా భారతీయ విజ్ఞాన కేంద్రంలో 12 మంది పరీక్షలకు హాజరు కాగా 99శాతం ఉత్తీర్ణ తో 11మంది పాసయ్యారు. అదేవిధంగా మహర్షి విద్యాలయ లో 40 మంది హాజరు కాగా 95శాతం ఉత్తీర్ణత తో 38 మంది ఉత్తీర్ణత సాధించారు.

# విజ్ఞాన భారతి పాఠశాలలో మాతృ వందనం



నరసన్నపేట ఏప్రిల్ 23 మేజర్ న్యూస్:

విజ్ఞాన భారతి ఇందిరా నగర్ నరసన్నపేట పాఠశాలలో మాతృ వందనం కార్యక్రమం నిర్వహించడం అయినది. వేదాలు తల్లికి ఇచ్చిన గొప్ప స్థానాన్ని గూర్చి చేబ్రోలు సత్యరాజు తెలియజేశారు. ఈ గొప్ప సంస్కారం విద్యార్థుల్లో మంచి మార్పు తీసుకువస్తుందని, ప్రత్యక్ష దైవం తల్లి తల్లిదండ్రులకు నమస్కారం చేస్తే కాశి మూడుసార్లు తిరిగి వచ్చినంత ఫలితం పొందవచ్చునని తెలియజేశారు. ఈనాడు సమాజంలో సంస్కారాలతో కూడిన విద్య నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పిల్లలు చెప్పే విషయాలు తల్లిదండ్రులు పూర్తి శ్రద్ధతో సహనంతో వినాలని వారికి మార్గదర్శనం చేయవలసింది తల్లిదండ్రులేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబంధకారిణి అధ్యక్షులు నానాజీ గాడ్గే, పాఠశాల కరస్పాండెంట్ జి సురేష్ కుమార్, ప్రబంధకారిణి సభ్యులు కె.ఎల్.ఎన్. మూర్తి, జామి రామచంద్రరావు, కోరాడ రామచంద్రరావు, శ్రీమతి అనురాధ, అన్నదా ప్రసాద్ మహారాణా, మాతృమూర్తులు, పాఠశాల సిబ్బంది హాజరు అయ్యారు.ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు చదువుతో పాటు మంచి సంస్కారాలను అందించే ప్రయత్నం గత 42 సంవత్సరాలుగా విజ్ఞాన భారతి/ బివికె పాటశాలలు చేస్తున్నాయని ప్రధానాచార్య ఢిల్లేశ్వర్ రావు అన్నారు.




## తొగరంలో శత శాతం ఉత్తీర్ణత



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: ఆమదాలవలస మండలం తొగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విడు దలైన పదవ తరగతి ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన కూటకుప్పల సృజన 586 మార్కులతో ప్రథమ స్థానం, కీర్తి 568 మార్కులతో ద్వితీయ స్థానం, చరణ్ 560 మార్కులతో తృతీయ స్థానం, మౌనిక 555 మార్కులు సాధించారు. ఇదే పాఠశాలకు చెందిన 28 మంది విద్యార్థులకు 500 కు పైగా మార్కులు సాధించారు. పాఠశాల మొత్తం 70 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 70 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించడంపై పలువురు అభినందనలు తెలియజేశారు.

ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న

## ఉన్నత పాఠశాల చాకిపల్లి



టెక్కలి,ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకిపల్లి టెక్కలి మండలం 10వ తరగతి ఫలితాల్లో 579 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న ధవళ అఖిల్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.అనురాధ అభినందించారు, ఈది ప్రవీణ్ 565, మూగు శ్రావణి 542, కృష్ణచైతన్య 521 మార్కులు సాధించడం పట్ల ఉపాధ్యాయులు పి.జగదీశ్వరరావు,కే.దాలయ్య,పి.చిన్నారావు,టీ.వైకుంఠరావు,ఎస్.దుర్గారావు,బి.నారాయణరావు పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు

## పది ఫలితాలలో విజ్ఞాన్ విజయ దుందుభి...




నరసన్నపేట ఏప్రిల్ 23 : నరసన్నపేట పట్టణంలో 10వ తరగతి పరీక్ష ఫలితాలలో విజ్ఞాన్ విద్యానికేతన్ విజయ్ దుందుభి మోగించింది. 100% ఉత్తీర్ణతా శాతంతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. విజ్ఞాన్ విద్యార్థులు మూకళ్ళ చరిష్మా 593 మార్కులు , ఎన్ ధనలక్ష్మి 586 మార్కులు, బి.హాసిని 585 మార్కులు, వై.యోగేశ్వరరావు 580 మార్కులు, ఏ సంధ్యారాణి 579 మార్కులతో ప్రభంజనాన్ని సృష్టించారు. 26 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి తమ సత్తా చాటారు. నాన్ కార్పొరేట్ విభాగంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విజ్ఞాన్ విద్యార్థులను పాఠశాల యాజమాన్యం పంగ సత్యం, కలివరపు రామకృష్ణ, బాడన నారాయణ, ఇప్పిలి రవికుమార్ విజ్ఞాన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందము అభినందనలు తెలియజేశారు.

## పది ఫలితాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉత్తమ ప్రతిభ..




నరసన్నపేట ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ : నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయుల పైడి వెంకట్రావు తెలియజేశారు. సప్ప ప్రవీణ్ 587 మార్కులు, తోట హర్షవర్ధన్ 576 మార్కులు, ఎల్ ప్రసన్నలక్ష్మి 559 మార్కులు సాధించారని, 500కు పైగా మార్కులను 11 మంది విద్యార్థులు సాధించినట్లు ఆయన తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఆవరణలో ఘనముగా సత్కరించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట్రావు, ఉపాధ్యాయులు టి. రుపావతి, సాయి శ్రీనివాస్ శర్మ, బి. రాజేంద్రనాయుడు, డి. లక్ష్మణరావు, బి. రామారావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పాఠశాలలో 65% మంది పాస్



టెక్కలి మేజర్ న్యూస్:23మండలం రావివలస జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 65% ఉత్తీర్ణత సాధించారు. 577 మార్కులతో లమ్మత లావణ్య ప్రథమ స్థానంలో నిలిచింది. 561 మార్కులతో లక్ష్మీదేవి ద్వితీయ స్థానంలో ఉంది. మొత్తం ఆరుగురు విద్యార్థులకు 500 మార్కులకు పైగా సాధించారువిద్యార్థులు సాధించిన విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# దేశ వ్యాప్త కార్మిక కర్షక సమ్మె ను జయప్రదం చేయాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 23 మేజర్ న్యూస్:** మే 20న చేపట్టబోయే కార్మిక ,కర్షక సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి బీ వీ రమణ, గిరిజన సంఘం నాయకులు మండంగి రమణ పిలుపునిచ్చారు. గుమ్మలక్ష్మీపురం మండలం సవర కోటపాడు గ్రామంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారం చేపట్టినప్పటి నుండి రైతులకు, గిరిజనులకు, కార్మికులకు, తీవ్ర నష్టం చేకూర్చే విధానాలను అవలంబిస్తుందని దుయ్య బట్టారు. ప్రభుత్వ విధానాల వలన రోజురోజుకి ప్రజలు ఉపాధి కోల్పోతున్నారని, దేశ ప్రజలకు జీవనాధారమైన వ్యవసాయ రంగం పూర్తిగా దివాలా తీస్తుందని, రైతులు పండించే పంటలు గిట్టుబాటు ధరలు కూడా కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కనీస వేతనాలు కల్పించకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ప్రజలు తమ భావ ప్రకటన స్వేచ్ఛని వినియోగించుకునేందుకు సంఘాలు పెట్టుకునేందుకు రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులను కూడా కేంద్ర ప్రభుత్వం హరిస్తున్నదనీ విమర్శించారు. అందులో భాగంగా 48 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సి ఉన్నప్పటికీ గత ఐదేళ్లుగా దేశవ్యాప్తంగా కార్మికులకు జీతభత్యాలు పెరుగుదల లేదని ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో సంపద కార్పొరేట్లు చేతుల్లోకి చేరుతున్న నేపథ్యంలో సామాన్యుల కొనుగోలు శక్తి దారుణంగా పడిపోయిందని అన్నారు. ఒకపక్క వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అనుకూలంగా మార్చి పూర్తిగా నాశనం చేయడం వలన సామాన్యులకు నిత్యావసర సరుకులు కూడా అందుబాటులోకి లేకుండా పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నిటిపై దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక, వ్యవసాయ కార్మిక ,రైతు గిరిజన సంఘాల ఐక్యంగా తమ నిరసన వ్యక్తం చేసేందుకు మే 20 న దేశ వ్యాప్త కార్మిక కర్షక వర్గాలు ఐక్యంగా ఈ సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నాయని, ఈ సమ్మె జయప్రదం చేసేందుకు రైతులు ,వ్యవసాయ కార్మికులు, గిరిజనులు కార్మికులు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాగ్రహాన్ని ఈ సార్వత్రిక సమ్మె జయప్రదం చేయడం ద్వారా తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటియు నాయకులు ఎన్ వై నాయుడు, కే.సాంబమూర్తి, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఆడిట్, బిడ్డిక అనిల్,శంకర్ రావు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాల్లో ప్రమోషన్లు కల్పించాలి



**పార్వతీపురం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ :** గ్రామ సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న మాకు వివిధ సంక్షేమ వసతి గృహాల్లో ప్రమోషన్లు కల్పించాలని విద్యా విద్యా సహాయకులు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచందర్ ను కోరారు. బుధవారం ఎమ్మెల్యే స్వగృహానికి వారు చేరుకుని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. మేము విధుల్లో చేరి ఐదున్నరేళ్ళు పూర్తయినప్పటికీ ఇంతవరకు ఎటువంటి ప్రమోషన్లు కల్పించలేదన్నారు. సచివాలయాల్లో పనిచేస్తున్న వివిధ శాఖల వారికి ఇప్పటికే పదోన్నతులు ఇవ్వడం జరిగిందన్నారు. వివిధ వసతగృహాల్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, గ్రేటు-2 పోస్టుల్లో మమ్మల్ని ప్రమోట్ చేయాలని కోరారు. గ్రామ సచివాలయం వ్యవస్థలో మిగిలిన ఫంక్షనరీల మాదిరిగానే మండల లెవెల్ అధికారిని (మండల సంక్షేమ అధికారి) మాకు కూడా ఏర్పాటు చేసి మమల్ని కూడా ఈ పదోన్నతికి పరిగణలోకి తీసుకోగలరని కోరారు. మేము, పంచాయతీ కార్యదర్శి , వార్డ్ అడ్మిన్ సెక్రటరీ అందరమూ గ్రాడ్యుయేట్ విద్యార్హతతో కేటగిరి -1 పరీక్ష వ్రాసి ఈ పోస్ట్ కు ఎంపిక అయినప్పటికీ మమ్ములను మా లైన్ డిపార్ట్మెంట్ వారు కుక్, హెల్పర్ /డ్రైవర్ తర్వాత చివరిగా ఉన్న ఇ-క్లాస్ లో చేర్చి మరింత ఆందోళనకు గురి చేశారు .ఈ గ్రేడ్ లో మార్పు కోరుకుంటున్నామని తెలిపారు. గ్రామ సచివాలయం ఉద్యోగుల జీతభత్యాలు తక్కువగా ఉండటం వలన మాపై దయతలచి మా ప్రోబేషన్ రెండు సంవత్సరాలకి రావలసిన నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయగలరని ఎమ్మెల్యేను కోరారు. త్వరలో మేము ఉద్యోగంలో చేరి 6 సంవత్సరాలు పూర్తవుతుంది కావున ప్రమోషన్ రాని వారికి అదనపు ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందిస్తూ మీ సమస్యలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో విద్య, విద్య సహాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చినమంగలపురము విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు



**పాలకొండ, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ :** మండలం లో చిన్న మంగళపురం పాఠశాల విద్యార్థులు ఈ ఏడాది ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తమ ప్రతిభను మరోసారి నిరూపించారు. 35 మంది విద్యార్థులలో 500కు పైగా మార్కులు 13 మంది విద్యార్థులు మార్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఇది ఉపాధ్యాయు మార్గదర్శకత్వానికి నిదర్శనం. ప్రతి సంవత్సరం ఐఐఐ ఐటి సీట్లు సాధిస్తూ, ఈ పాఠశాల పేరు ప్రతిష్టలు పొందుతోంది. విద్యార్థుల విజయాలు తమ కుటుంబాలకే కాదు, సమాజానికే గర్వకారణంగా నిలుస్తున్నాయి. ఐఐఐటి సాధించిన విద్యార్థులకు పాఠశాల మన పాలకొండ మండలములో గల ప్రభుత్వ పాఠశాలలో పాలూరు నిఖిత 583 మార్కులతో ప్రథమ స్థానములో నిలిచింది. ఈమె తల్లి ద ంద్రులు శ్రీ పాల్యూరి అప్పలనాయుడు , పల్యూరి సూరీడు సాధారణ వ్యవసాయ పనును చేస్తున్నారు మండల స్థాయిలో ప్రథమ స్థానములో మరియు ద్వితీయ స్థానములో నిలిచిన ఎన్ని వర్శిని . వీరి తల్లిదండ్రులు ఎన్ని శ్రీరామమూర్తి ఎన్ని అరుణకుమారి సాధారణ వ్యవసాయ పనులు చేస్తున్నారు. వీరిని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా జాతీయస్థాయిలో ఎన్ఎంఎంఎస్ పరీక్షలో కూడా మంచి ప్రతిభను చూపుతున్నారు. అలాగే గేమ్స్ అండ్ స్పోట్స్లో వ్యాలీ బాల్ షేటిల్ బ్యాటిమెంట్ లలో రాష్ట్రస్థాయిలో ఆడిపించడంలోనూ వీరికి ఎవరు సాటి రారు అన్నట్లుగా ,వ్యాయామ ఉపాధ్యాయ లు కృషి చేస్తున్నారు ప్రతి సంవత్సరం విద్యారంగంలో ఆదర్శంగా నిలుస్తోంది.

## భూ కబ్జాలకు పాల్పడిన విసినిగిరి శ్రీనుపై చర్యలు తీసుకోవాలి: వైసీపీ



**చీపురుపల్లి ఏప్రిల్ 23 మేజర్ న్యూస్:** చీపురుపల్లి పట్టణంలో జనసేన నాయకుడు విసినిగిరి శ్రీనివాసరావు కూటమి ప్రభుత్వంని అడ్డుపెట్టుకొని భూ కబ్జాలకు పాల్పడ్డాడని అతనిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక వైసీపీ నాయకులు చీపురుపల్లి ఆర్డీవో కి బుధవారం ఫిర్యాదు చేశారు. స్థానిక జనసేన నాయకుడు విసినిగిరి శ్రీనువసరావు పట్టణంలోని జీవిఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర సర్వే నెంబర్ 210-1లో రైతుల పంటపొలాలకు నీరు వచ్చే గెడ్డ పోరంబోకు భూమిని ఆక్రమణ చేసి దానికి వేరే జిరాయితీ సర్వే నెంబర్ వేసి అక్రమంగా అమ్మకం చేసాడని, అలాగే జీవిఆర్ కాలేజీ పక్కన రాజాం వెళ్ళే ఆర్ అండ్ బీ రోడ్డు ని ఆనుకొని సర్వే నెంబర్ 209-6 లో సుమారు 2 ఎకరాల దేవస్థానం భూమిని ఆక్రమించి దానిని 3 సెంట్లు, 4 సెంట్లు ప్లాట్ లుగా విభజించి సుమారు 2 ఎకరాల స్థలం రియల్ ఎస్టేట్ ప్లాట్ గా విభజించి పక్కన వున్న జిరాయితీ సర్వే నెంబర్ వేసి అమ్మకాలు చేసి దానికి బంగారమ్మ కాలనీ అని బోర్డు పెట్టి అక్కడ కొంతమంది ఇంటి నిర్మాణం చెయ్యడంతో స్థానికులు దేవస్థానం వారికి ఫిర్యాదు చేయగా నిర్మాణాలను మధ్యలో నిలుపుదల చేసారని, సుమారు 2 ఎకరాలు కలిపి రూ.10 కోట్లు విలువచేసే దేవస్థానం భూమిని స్థానిక జనసేన నాయకుడు శ్రీనివాసరావు ఆక్రమణ నుంచి విడిపించి, ప్రభుత్వం కంచె వేసి, దేవస్థానం బోర్డు లు ఏర్పాటు చేయాలని ఆర్డీవో కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక వైస్సార్ పార్టీ నాయకులు కోసిరెడ్డి రమణ, గవిడి సురేష్, కోరుకొండ దాలయ్య, గవిడి కల్కి, కరణం ఆదినారాయణ, పండు, సత్యం, వెంకీ, గణేష్ పాల్గొన్నారు.

## 'వైశ్యరాజు' 18 క్యారెట్ల ప్రత్యేక షోరూం



**విశాఖపట్నం, మేజర్ న్యూస్ , ఏప్రిల్ 23:** బంగారం వ్యాపారంలో అగ్రగామిగా ఉన్న వైశ్యరాజు జ్యూయలరీస్ సంస్థ విశాఖలోని ఆశీలుమెట్టలో మరో ప్రత్యేక షోరూం ప్రారంభించింది. 18క్యారెట్ల బంగారం లభించే వినయగర్ ప్యారడైజ్ షోరూంను ప్రముఖ భూస్వామి లగడపాటి కిరణ్ కుమార్, గ్రౌండ్ ఫ్లోర్, రెండో ఫ్లోర్ను మంత్రి శేషగిరి, మూడో ఫ్లోర్ను జామి నగేష్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. జామి తిరుపతిరావు జ్యోతి ప్రజ్వలన గావించగా, జామి భోజరాజు మొదటి కొనుగోలుదారుగా వ్యవహరించారు. బంగారం ధర రోజురోజుకూ పెరిగిపోతున్న సమయంలో ప్రతి ఒక్కరికీ ఆభరణాల్ని అందుబాట్లో ఉంచాలనే లక్ష్యంతో ఈ షోరూంను ప్రారంభించినట్టు వైశ్యరాజు జ్యూయలరీస్ మేనేజింగ్ డైరెక్టర్ వైశ్యరాజు భద్రగిరి రాజు తెలిపారు. వినూత్న డిజైన్లతో, అత్యధిక కలెక్షన్లలో 18 క్యారెట్ జ్యూయలరీ అందుబాట్లో ఉంటుందన్నారు. దేశంలోనే తొలిసారి ఇలాంటి షోరూం ప్రారంభించడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. ప్రారంభోత్సవ ఆఫర్గా 18 క్యారెట్ జ్యూయలరీపై 6శాతం నుంచి తరుగు ప్రారంభమవుతుందని, ఈ ఆఫర్ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అతి తక్కువ ధరలకే 18క్యారెట్ల ఆభరణాల్ని అందుబాట్లో ఉంచామన్నారు. కార్యక్రమంలో వైశ్యరాజు జ్యూయలరీస్ చైర్మన్ వైశ్యరాజు ఫల్గుణరాజు, సంస్థ డైరెక్టర్లు వైశ్యరాజు నరేష్, వైశ్యరాజు కిరణ్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నాతో పోటీకి సిద్ధమా?

## మూర్తి యాదవ్‌కు జియ్యని శ్రీధర్ సవాల్

## ఆరోపణలు నిరూపించాలని డిమాండ్



(సూర్య ప్రధానప్రతినిధి, విశాఖపట్నం)

విశాఖ స్థానిక జీవీఎంసీ 22 వ వార్డును కార్పొరేటర్ పీతల మూర్తిగాలికి వదిలేసి ఉదయం పూట రూ.100 కోట్లు, రూ.1000 కోట్లు కుంభకోణాలు చేస్తున్నారని అందరి మీద ప్రెస్ మీట్లు పెడుతూ, సాయంత్రం వేళల్లో స్టార్ హెూటల్లో సెటిల్మెంట్ చేసుకుంటున్నారని డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ ఆరోపించారు. బుధవారం ఉదయం నగరంలోని హెూటల్ మేఘాలయలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీతల మూర్తి త్వరలో ప్రధాని, రాష్ట్రపతిపై కూడా ఆరోపిస్తూ ప్రెస్ మీట్ లు పెడతారేమో అని ఎద్దేవా చేశారు. 2007లో తాను కార్పొరేటర్ గా 1000 ఓట్లతో గెలిచానని, తర్వాత వైసీపీలో మరలా కార్పొరేటర్ గా గెలిచి డిప్యూటీ మేయర్ అయినట్టు తెలిపారు. బికారిగా తిరుగుతుంటే మూర్తిని యూత్ కాంగ్రెస్ లో పెట్టించింది తానే అని, నీతి నిజాయితీ అంటాడని ఒకే వార్డ్ లో పోటీ చేద్దాం, ఎవరి వైపు ప్రజల ఓటు పడుతుందో చూద్దామా అని సవాల్ విసిరారు. ప్రభుత్వం భూములు అన్ని ఆక్రమణలు చేశానని ఆరోపించాడని, దానిమీద విచారణ చేయమని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించానన్నారు. జీవీఎంసీ మూడు మతాల శ్మశానం చెందిన స్థలం అభివృద్ధి చేశామని తెలిపారు. మహేష్ అనే వ్యక్తి దగ్గర 5 లక్షలు విలువ చేసే స్థలం రూ. రూ.50 లక్షలు తీసుకున్నానని ఆధారాలు లేకుండా మూర్తి మాట్లాడుతున్నారని చెప్పారు. ఆనందపురంలో వాటర్ ప్లాంట్ చెల్లి పేరు మీద పెట్టి అదే స్టలం మూర్తి కబ్జా చేశాడని ఆరోపించారు. స్పా మసాజ్, యోగ సెంటర్ లకి మంకి కాప్ వేసుకొని మూర్తి ఎందుకు వెళ్తున్నారో చెప్పాలన్నారు. వేల కోట్ల టిటిఆర్ ల గురించి మాట్లాడి హెూటల్స్ లో లాలూచి కుదుర్చుకుంటారని ఆరోపించారు. నా పాస్పోర్ట్ సీజ్ అని చెప్తున్నాడని, కొన్ని రోజుల క్రితమే అమెరికాకి వెళ్లి వచ్చానని, త్వరలో తానా సభలకు వెళ్తున్నానన్నారు. తాను 150 సార్లు ఢిల్లీ పెళ్లి వచ్చానని అబద్ధం మాటలు మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం మహిళా డాక్టర్ సాలరీ కార్డు జేబులో పెట్టుకొని జల్సాలు చేస్తున్నాడని, ప్రతి ప్రాంతంలో ఒక్కొక ఇంటిని మెయింటైన్ చేయడం లేదా అని ప్రశ్నించారు. ఎండాడలోని స్కై టవర్స్ బిల్డర్స్ ని భయబ్రాంతులకు గురిచేసి డబ్బులు దండుకోలేదా అని మూర్తిని అడిగారు. చెప్పులు లేకుండా డ్రైవర్ ఉద్యోగం కోసం తిరిగానని తనని అంటున్నాడని, మోడీ లాంటి మహా నాయకుడు చాయ్ అమ్ముకొని వచ్చారని, అందులో తప్పేముందన్నారు. తన వార్డులోనే ఓ మహిళ దగ్గర 90 తులాల బంగారం, 30 లక్షలు దోచున్నాడని కమీషనర్ కి కూడా ఫిర్యాదు అందిందని తెలిపారు. ఆనందపురం మండలం గిడిజాల గ్రామనికి చెందిన ప్రాంతం సర్వే నెం. 332/1 1.24 సెంట్లు, 332/2 లో సుమారు 7.03 సెంట్లు ప్రభుత్వ భూమిని ఆక్రమణ చేసాననే ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు. తాను ప్రభుత్వ భూములను ఆక్రమించినట్టు రుజువు ఐతే, వాటిపై తగు విచారణ జరిపించి, ఆ భూములను స్వాధీనం చేసుకోవచ్చని తెలిపారు. వార్డులోని చిరు వ్యాపారులను సామాన్యులను నీడ లేకుండా చేస్తున్న పీతల మూర్తికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్, వైసీపీ నాయకులు గోలగాని శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్, ఒమ్మి చిన్నరావు, కోరుకొండ స్వాతి, శశికళ, మొల్లి అప్పారావు, ముప్వల సురేష్ పాల్గొన్నారు.

# ట్రస్టు నుంచే వర్కింగ్ జర్నలిస్టులకు సంక్షేమం

## చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు



**ఆరిలోవ , ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:** ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు నుంచే విశాఖ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం చేపట్టనున్నట్టు ట్రస్ట్ చైర్మన్, విశాఖ విద్యాదాత, ఎన్ ఎన్ ఎల్ క్రియేషన్స్ అధిపతి డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. ఈ మేరకు మీడియాకి ప్రకటన విడుదల చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం అందించడానికి ప్రకటించినట్టుగానే అన్ని కార్యక్రమాలు ట్రస్టు ద్వారా చేపట్టడానికి కార్యాచరణ పూర్తిచేసినట్టు పేర్కొన్నారు. జర్నలిస్టులు దానికోసం వారి యొక్క వివరాలను విశాఖ ఆరిలోవ ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ లో దరఖాస్తులు సమర్పించాల్సి వుంటుందన్నారు. ముఖ్యంగా 60ఏళ్లు నిండిన జర్నలిస్టులకు పెన్షన్ పొందాలనుకునే వారు వారి యొక్క వయస్సుని తెలియజేసే ఆధార్ కార్డు, ఏ సంస్థలో పనిచేస్తున్నారో సదరు గుర్తింపు కార్డు, నామినీ, కుటుంబ వివరాలు తెలియజేస్తూ స్వయంగా ట్రస్ట్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. వాటిని ట్రస్ట్ పర్యవేక్షక కమిటీ విచారణ చేసి, పెన్షన్ మొత్తం మంజూరు చేస్తుందన్నారు. దానికోసం ఉపకార్ ట్రస్ట్ కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని కూడా ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. దరఖాస్తులు ఇచ్చేవారు నేరుగా రావాలి తప్పితే ఇక్కడ ఎటువంటి రికమండేషన్లు చెల్లుబాటు కావనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. జర్నలిస్టులు వారి యొక్కవివరాలు నమోదు చేసేందుకు కూడా సంబంధిత విషయ, వివరాల పత్రాలు కూడా ట్రస్టు కార్యాలయంలో అందుబాటులో ఉంచామన్నారు. ఈ యొక్క జర్నలిస్టు పెన్షన్ పథకం తొలి ప్రాధాన్యత విశాఖ సిటీ, ఆపై జిల్లా, తరువాత విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల వారికి ఉంటుందని పేర్కొన్నారు. తొలి ప్రాధాన్యత దరఖాస్తులను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నవారికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు హెల్త్ ఇన్స్యూరెన్స్ కి సంబంధించి కూడా నామినీ, కుటుంబ వివరాలు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఏ సంస్థలో పనిచేస్తున్నారో సదరు సంస్థ యొక్క గుర్తింపు కార్డు నకలు దరఖాస్తుతోపాటు సమర్పించాలన్నారు. ట్రస్టులో వివరాలు నమోదు చేసుకున్నవారికి పథకం వర్తిస్తుందన్నారు. అంతేకాకుండా జర్నలిస్టులకు రూ.2 వేలు ఇచ్చే పథకానికి కూడా జర్నలిస్టులు ట్రస్టు కార్యాయంలోనే వివరాలు అందించాల్సి వుంటుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాల పర్యవేక్షణ, దరఖాస్తుల పరిశీలనకు ప్రధాన సలహాదారుగా వెల్లం వీరాభిమన్యుడు, కమిటి అధ్యక్షుడిగా పి.బాలభాను(బాలు), కార్యదర్శిగా అర్జునకుమార్‌లు వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ట్రస్టు ప్రతినిధులుగా సుధీర్, నాగు, అరుణలు ఎల్లప్పుడూ జర్నలిస్టులకు అందుబాటులో ఉంటారని డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు కోసం ప్రవేశపెట్టిన ఈ సంక్షేమ పథకాలను విశాఖ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టులకు సంపూర్ణ సంక్షేమమే లక్ష్యంగా ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా కార్యక్రమాలు చేపట్టనున్నట్టు చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు వివరించారు.

# 20 మంది కంటి ఆపరేషన్స్‌కి ఎంపిక



**కొత్తవలస. ఏప్రిల్ 23 మేజర్ న్యూస్:** మండలంలోని వియ్యంపేట పరిధిలో గల 8 సచివాలయాల పరిధిలో 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులను స్క్రీనింగ్ చేసి కంటి శుక్లాలు ఉన్న వారిని వైద్యాధికారి డా " గోపాలకృష్ణ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి కి ఆపరేషన్స్ బస్సు ద్వారా రెఫెర్ చేసినట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ సి. హెచ్. ఈశ్వరరావు తెలిపారు.వీరికి బీపీ. షుగర్,, హెచ్. బి. టెస్ట్స్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసారు.సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం అని, నేత్ర దానం చేయండి మరో ఇద్దరికీ చూపు నివ్వండి అని పిలుపు నిచ్చారు. అవయవాలు అన్నింటికీ ప్రధానమైన అవయవం కన్ను అని తెలిపారు. కంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పి. హెచ్. ఎన్. జగదాంబ, హెచ్. వి. పద్మావతి, హెచ్. ఎస్. ఈశ్వరరావు, యు. డి. సి. సురేష్, ఫార్మసిస్ట్ ఆశ జ్యోతి, స్టాఫ్ నర్స్ బిందు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు,శంకర్ ఫౌండేషన్ సిబ్బంది,, ఏ. ఎన్. ఏమ్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# టెన్త్‌లో మంచి ఫలితాలు



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 23 మేజర్ న్యూస్:** ఈ ఏడాది నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో జియమ్మ వలస మండల పాఠశాలల విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారు. చినమేరంగి ఉన్నత పాఠశాల నుండి 73 మంది పరీక్షలు రాయగా, 69 మంది ఉత్తీర్ణత పొందారు. 16 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. ఈ పాఠశాలలో అత్యధికంగా వర్ష 582 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది.పెదబుడ్డిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా, అందరు పాసయ్యారు.తూలుగు నీలిమ భార్గవి 450 మార్కులు సాధించింది. పెద మేరంగి తిరుమల సాయి పాఠశాల లో వై.శాలిని 569 మార్కులు సాధించింది. విద్యార్థులను కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి, అకడమిక్ సలహాదారు, రౌతు వెంకట రమణ మరియు ప్రధానోపాధ్యాయులు సతివాడ. శంకరరావు అభినందించారు.

# టెన్త్‌లో పలు పాఠశాలల విద్యార్థుల ప్రతిభ



**గరుగుబిల్లి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:** పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి బుధవారం విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో మండల పరిధిలోని కొత్తూరు,గరుగు బిల్లి, ఉల్లిభద్ర, తదితర గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరి చారు.ఈమేరకు కొత్తూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదివిన బొంగు పవిత్ర 600 మార్కులకుగాను 587 మార్కులు సాధించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంట శ్రీరామ్మూర్తి, ఉపాధ్యాయులు చందక శంకర్రావు, సి ఆర్ పి బోను రామ కృష్ణలు తెలిపారు.అదేవిధంగా జి సుధేష్ణ 600 మార్కులు గాను 575 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు.ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు, ఉపాధ్యాయులు విద్యార్థులకు మిఠాయిలను తినిపించారు.మండ ల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన చింతల జోత్స్న 600 మార్కులకు గాను 570 మార్కులు సాధించడం జరిగిందని, నల్ల పౌర్ణిమి 556 మార్కులు, తూముల రిబ్బక 531 మార్కులు సాధించడం జరిగిందని ప్రధానో పాధ్యాయులు ఎస్ ఎల్ పాత్రుడు తోపాటు ఉపాధ్యాయులు కల్లూరి రవీంద్రలు తెలిపారు. ఉల్లిభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన తట్టికోట హాసిని 600 మార్కులకు గాను 550 మార్కులు సాధించడం జరిగిందని పాఠశాల ప్రధానో పాధ్యా యులు పి సి హెచ్ శ్రీనువాసరావు తెలిపారు.పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో చక్కని ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు, మండల విద్యాశాఖ అధికారి (2) కె కొండలరావులు అభినందించారు.

# టెన్త్‌లో కలిశెట్టి భరద్వాజ్‌కు 590 మార్కులు



**రామభద్రపురం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్:** మండలంలోని మిర్తి వలస గ్రామానికి చెందిన కలిశెట్టి భరద్వాజ్ 10వ తరగతి పరీక్షల్లో రామభద్రపురం మండలంలో 10వ తరగతి పరీక్షల్లో 590 మార్కులు సాధించి టాపర్ గా నిలిచాడు. భరద్వాజు సాలూరు శ్రీ సాయి సూర్య ప్రైవేట్ స్కూల్లో 10వ తరగతి చదువుకున్నాడు. భరద్వాజ్ తండ్రి మిలటరీలో సేవలందించి ఆకస్మికంగా మృతి చెందాడు. తల్లి స్వాతి అదే స్కూల్లో ప్రైవేటు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. భరద్వాజను ఆ గ్రామ ప్రజలు పలువురు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందించారు.

## టెన్త్‌లో జిల్లా ప్రథమస్థానం పట్ల ఎమ్మెల్యే బోనెల ఆనందం



**పార్వతీపురం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ :** పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం ఆనందదాయకమని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పదో తరగతి ఉత్తీర్ణత శాతం లో జిల్లా 93.96% ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం ఇది అందరి కృషి ఫలితమే ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉన్నతాధికారులు జిల్లా అధికారులు ప్రణాళిక బద్ధంగావిద్యార్థులనుతీర్చిదిద్దారని ఈ కారణంగా మంచి ఫలితాలు వచ్చాయని ఎమ్మెల్యే అన్నారు వరుసగా మూడోసారి జిల్లా ప్రథమ స్థానం సాధించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఇందుకు ప్రణాళిక బద్ధంగా విద్యార్థులను చదివించిన ఉపాధ్యాయులు అందుకు ప్రణాళికలో రచించిన జిల్లా అధికారులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని రానున్న విద్యా సంవత్సరంలో ఉన్న మరింత ఉన్నతమైన ఉత్తీర్ణత శాతంతో నిలవాలని ఆయన ఆకాంక్షించారు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అత్యధిక మార్కులతో గుర్తింపు తెచ్చుకున్న విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

## ఒడిస్సా రాష్ట్ర సరిహద్దుల్లో ఎక్సైజ్ శాఖ విస్తృత దాడులు

### 7,700 లీ. బెల్లపు ఊట, 360 లీ. నాటు సారా ధ్వంసం





**పార్వతీపురం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ :** ఒడిషా రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన సందుబడి, తుంబాలిభాయ్, పనుసత్ర గ్రామాల్లో విస్తృత దాడులు జరిపి 7,700 లీ. బెల్లపు ఊట, 360 లీ. నాటు సారా ను గుర్తించి ధ్వంసం చేయడం జరిగిందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ బి.శ్రీనాథుడు తెలిపారు. అలాగే 3వేల కేజీల ఇప్పపువ్వు, 2,400 కిలోల నల్ల బెల్లం, 3,900 కిలోల అమోనియంను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్, డైరక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ రాహుల్ దేశ్ శర్మ ఆదేశాల మేరకు పార్వతీపురం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో విజయనగరం & ఒడిషా రాష్ట్ర ఎక్సైజ్ సిబ్బంది, కురుపాం, జి.ఎల్.పురం పోలీస్ సిబ్బంది సహకారంతో విస్తృత దాడులు జరిపినట్లు తెలిపారు. బెల్లం ఊట, నాటు సారా, ఇప్పపువ్వు,నల్ల బెల్లం,అమోనియంతో పాటు ఇద్దరు వ్యక్తులపై రెండు కేసులను నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. డ్రోన్ కెమెరాను ఉపయోగించి సారా తయారీ కేంద్రాలను గుర్తించి, దాడి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దాడుల్లో కురుపాం, సీతానగరం, సాలూరు, విజయనగరం ఈ ఎస్ టి ఎఫ్ , సాలూరు మొబైల్ పార్టీ, ఈ ఎస్ టి ఎఫ్ పార్వతీపురం మన్యం అధికారులు, సిబ్బంది, ఒడిషా ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లవికి టెన్త్‌లో 592 మార్కులు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నేడు విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో బలిజిపేట మండలం శ్రీ భారతి హై స్కూల్ విద్యార్థి అయినా శంభాన పల్లవి (2503101891) 592 మార్కులతో జిల్లాస్థాయి ర్యాంకు సాధించిన కారణంగా పాఠశాల కరస్పాండెంట్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించడం జరిగింది. రెండో ర్యాంకు తుమరాడ శాంతి 590, మూడో ర్యాంక్ చుక్క చైతన్య 583 మార్కులు సాధించడం జరిగింది. పరీక్షకు హాజరైన విద్యార్థులు 62. శత శాతం ఉత్తీర్ణత సాధించారు.

## పది ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లా టాప్ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



**పార్వతీపురం,ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. 10వ తరగతిలో విజయం సాధించిన విద్యార్థులను ఈ సందర్బంగా కలెక్టర్ అభినందించారు. జిల్లావ్యాప్తంగా 10,286 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 9,659 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 93.90 ఉత్తీర్ణత శాతంతో రాష్ట్రంలోనే జిల్లా తొలి స్థానంలో నిలిచిందని అన్నారు.గతేడాది 10,443 మంది విద్యార్థులు హాజరు కాగా, 10,064 మంది ఉత్తీర్ణత సాధించి 96.37 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే జిల్లా టాప్ గా నిలిచిందని, 2023 సం.రంలో 10,689 మంది విద్యార్థులు హాజరు కాగా, 9,350 మంది ఉత్తీర్ణత సాధించి 87.47 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన సంగతిని కలెక్టర్ గుర్తుచేశారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలోనే మన్యం జిల్లాకు వరుసగా మూడవ సారి మొదటి స్థానం రావడానికి కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్న అధికారులకు కలెక్టర్ ఈ సందర్బంగా హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.




## పంటలకు ధ్రువీకరణతోనే రైతుకు ప్రయోజనం



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 23 మేజర్ న్యూస్:** గిరిజనులు పండిస్తున్న పంటలకు ధ్రువీకరణతోనే రైతులకు ప్రయోజనం ఉంటుందని రైన్ ఫారెస్ట్ అలియన్స్ ప్రతినిధి రోజా చందు, జట్టు సంస్థ ప్రతినిధి వారి నాయుడు అన్నారు. మండలంలోని ఆరు పంచాయతీల పరిధిలోని 27 గ్రామాలలో పండిస్తున్న పంటలను ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్. ఏ.సర్టిఫికేషన్ చేయడానికి జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ నాయుడు అధ్యక్షతన మూడు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో నాబార్డు సహకారంతో మా తోట కార్యక్రమాన్ని రైతుల సహకారంతో నిర్వహించుకోవడం జరిగినదని, వారు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికి పంటలు ధ్రువీకరణ చేసుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ఈవిధానంలో పండించే పంటలు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల్లో విక్రయించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని, దళారులు బెడద లేకుండా ఉండడం వలన రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగించుకోవాలన్నారు. అందుకు 11 మంది అంతర్గత తనిఖీ దారులను ఎంపిక చేయడం జరిగినదని, వారికి ఒక్కొక్కరికి 50 మంది రైతులు చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. వారి యొక్క మొత్తం సమాచారం సేకరణ చేయడం క్షేత్రాలను పరిశీలించడం జరుగుతుందనీ, ఈ అవకాశాన్ని మన గిరిజన ప్రాంతాల్లోని రైతులకు ఉపయోగికారిగా చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రైతులు పండించే పంటలు తక్కువగా అమ్ముడుపోవడం పెట్టుబడులు పెరగడం మొదలగు పరిస్థితులు బట్టి రైతులు నష్టపోకుండా సర్టిఫికేషన్ చేయడం వలన వారికి నచ్చిన ప్రాంతంలో నచ్చిన వ్యక్తులతో వ్యాపార కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చనీ, అందుకు రైతులు ఏ విధమైన రసాయన ఎరువులు పురుగు మందులు వాడకుండా ఉండవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. రాష్ట్రంలోని మన జిల్లాలో గుమ్మలక్ష్మీ పురం మండలంలోని ఆది తల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం పరిధిలోని రైతులని ఎంపిక చేయడం జట్టు సంస్థ పర్యవేక్షణ చేయడం నిజంగా అభినందించదగ్గ విషయమని అన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రబంధువులు షణ్ముఖ రాజు మాట్లాడుతూ, రైన్ ఫారెస్ట్ అలయన్స్ దృవీకరణకు ప్రపంచ వ్యాప్త ఖ్యాతి ఉందనీ, మాతోట రైతుల జీడి, మామిడి, పసుపు మరియు అల్లం పంటలకు ఆర్. ఏ. దృవీకరణ పొందటం వలన రైతులకు, పంట క్షేత్రాలకు , ఆవరణ వ్యవస్థకు, నీటి వనరులకు, అడవులకు, జంతుజాలానికి మేలు జరిగే అవకాశం ఉందన్నారు.వీరి యొక్క సుస్థిర వ్యవసాయ నాణ్యతా ప్రమాణాలు ఆచరించడం వలన సాగు ఖర్చులు తగ్గి నికరలాభం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిలబస్ డెవలప్మెంట్ కన్సల్టెంట్ టి. శివాజీ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత టీ.శివకేశవరావు మాస్టారు, జట్టు సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జీవ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**పార్వతీపురం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ :** మీకున్న సమస్యలను నా దృష్టికి తీసుకొస్తే వెంటనే వాటిని పరిష్కరానికి చర్యలు చేపడతామని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ప్రజలకు హామీ ఇచ్చారు. బుధవారం ఉదయం 11, 12 వార్డుల్లో గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్స్ పర్యటించారు. వార్డులో కాలవల్లో పూడికలు తీయించాలని, తాగునీటి సరఫరా ప్రతిరోజు చేయాలని, కొన్నిచోట్ల సిసి రోడ్లు వేయించాలని, నూతన పెన్షన్లు, ఇల్లు, విద్యుత్ స్తంభాలు, తదితర సమస్యలపై ఎమ్మెల్యే విజయచంద్రకు ప్రజలు విన్నవించారు. అడుగడుగునా ఎమ్మెల్యేకు ఆప్యాయంగా పలకరిస్తూ తమ సమస్యలను వర్ణించుకోవడం విశేషం. కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే పరిష్కరించడాన్ని స్థానిక ప్రజలు ఎమ్మెల్యేను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ చంద్ర మాట్లాడుతూ ఈ సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి సమస్యను పరిష్కరించడానికి తాను ఎప్పుడు ముందుంటానని అన్నారు. పార్వతిపురం మున్సిపాలిటీని సమస్యలు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా



పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కార్యాలయంలో గల అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితోపాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణటజయబాబు), కౌన్సిల్ సభ్యులు కోరాడ నారాయణరావు, మంత్రి రవికుమార్, బడే గౌరు నాయుడు, మజ్జి పారినాయుడు, జలుమూరు దివ్య, బొచ్చ ఆనందరావు, టిడిపి సీనియర్ నాయకులు గుంట్రెడ్డి రవికుమార్, కోలా మధుసూదన రావు, డాక్టర్ గరిమెళ్ళ భాను ప్రసాద్, జాగాన రవిశంకర్, పలువురు కౌన్సిల్ సభ్యులు, ఆయా వార్డుల టిడిపి నాయకులు చిన్న, గ్రంధి రామారావు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో తమ్మినాయుడు ప్రభంజనం

### 596 మార్కులతో సత్తాచాటిన గాయత్రి



**పాలకొండ, ఏప్రిల్ 23 మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తమ్మినాయుడు విద్యా సంస్థ ల విద్యార్థులు సత్తాచాటారు. వావిలపల్లి గాయత్రి (596), రేజేటి మౌనిక (595), టి. దినేష్ (594), ఎస్. భార్గవి (593) మార్కులతో ముందంజలో నిలిచారు. శతశాతం ఉత్తీర్ణతతో పాటు 32 మంది విద్యార్థులు 550పైగా మార్కుల సాధించగా, 53 మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు తెచ్చుకుని ప్రభంజనం సృష్టించారు. విద్యార్థులు సాధించిన విజయం సంతృప్తి వ్యక్తం చేస్తూ భాష్యం విద్యాసంస్థల అకాడమిక్ అడ్వాజయర్ మన్మధ రావు, రాదారాణి విద్యార్థులను అభినందించారు. ఇంతటి విజయం వెనుక విశేష కృషి చేసిన అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, ప్రిన్సిపల్ ఆశోక్ తదితరులు అభినందనలు తెలిపారు.

## చేపల చెరువు స్థలమును మార్పు చేయించాలని ఎమ్మెల్యేకు వినతి



**గరుగుబిల్లి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గిజబ గ్రామ సమీపంలో నిర్మాణం చేపట్ట నున్న చేపల చెరువును వేరే చోటకు మార్పు చేయాలని కోరుతూ కురు పాం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి గిజబ గ్రామస్తులు తీసుకువెళ్లారు.తోటపల్లి ప్రాజెక్టు కుడి కాలువ పరిధిలోని గిజబ గ్రామ సమీపంలో ఫిష్ సీడ్ ఫామ్ ను ఏర్పా టు చేసేందుకు మత్స్యశాఖ అధి కారులతో పాటు తోటపల్లి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు స్థలమును ఏర్పాటు చేశారు.అయితే ఈ చేపల చెరువును ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులకు గురవడం జరుగు తుందని గిజబ గ్రామస్తులు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు మరి యు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వ రికి తెలియజేశారు.ఈనేపథ్యంలో బుధవారం ప్రభుత్వ విప్ జగదీశ్వరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదన రావు, స్థానిక ఎంపీటీసీ సభ్యులు మరడాన సింహాచలంనాయుడు తదితర నాయకులతో కలిసి చేపల చెరువు నిర్మించనున్న స్థలమును పరిశీలించారు.అనంతరం శాసన సభ్యులు జగదీశ్వరి మాట్లాడుతూ గిజబ గ్రామ సమీపంలో నిర్మించ నున్న చేపల చెరువు స్థలమును మార్పు చేసేందుకు తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు.ఈ పరిశీల నలో తెలుగుదేశం పార్టీ నాయకులు మ్రరాపు పురుషోత్తమునాయుడు, మరడాన తవిటినాయుడు,అంబటి తవిటి నాయుడు(రాంబాబు), డొంకాడ రామకృష్ణ, పల్ల రాంబాబు, మరడాన క్రిష్ణమునాయుడు, మార్కొండ ఫకీరునాయుడు, తది తరులు పాల్గొన్నారు.

## ఊరి వేసుకొని టెన్త్ విద్యార్థి మృతి



**రామభద్రపురం, ఏప్రిల్ 23 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొట్టక్కి గ్రామానికి చెందిన కర్రి దుర్గాప్రసాద్ (15) మంగళవారం రాత్రి ఉరివేసుకొని మృతిచెందాడని ఎస్ఐ పెలమల ప్రసాద్ తెలిపారు. గ్రామంలో ఉన్న పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాశాడు. అయితే ఫలితాల్లో ఫెయిల్ అవుతానని భయంతో ఉరివేసుకున్నాడని, దీంతో గమనించి బంధువులు హుటాహుటిన సాలూరు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు తెలిపారని అన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాడంగి సీహెచ్సీకి తరలించి మృతుని అమ్మమ్మ పెంటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. బాలుడి తల్లిదండ్రులు పార్వతీశం, పార్వతిలు చెన్నైలో జీవనోపాధి కోసం వెళ్లారు. అమ్మమ్మ పెంటమ్మ దగ్గర బాలుడు, అతని అక్క తులసి ఉంటున్నారు.

### సర్కార్ పాఠశాలలో ఆశాజనకంగా లేని

## పది పరీక్ష ఫలితాలు



**పూసపాటిరేగ, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:** మండలంలోని కార్పొరేట్ పాఠశాలలు శత శాతం ఉత్తీర్ణత సాధించగా సర్కార్ పాఠశాలలో మాత్రం ఫలితాల సాధనలో నిరాశనే మిగిల్చినట్లు అయింది. తిప్పల వలస జడ్పీ ఉన్నత పాఠశాల 29 మందికి 27 మంది ఉత్తీర్ణత సాధించడంతో 86% ఉత్తీర్ణత సాధించగా పతివాడ జడ్పి ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు 28 మందికి 24 మంది ఉత్తీర్ణత సాధించే 82 శాతంతో ద్వితీయ స్థానంలో నిలిచారు. గోవిందపురం జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థుల పది ఫలితాల్లో 86 మందికి 44 మంది ఉత్తీర్ణత సాధించి 51 శాతంతో చివరి స్థానంలో నిలిచారు. చింతపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 24 మందికి 14 మంది ఉత్తీర్ణత సాధించగా, కుమిలి పాఠశాలలో 75 మందికి 62 మంది ఉత్తీర్ణులయ్యారు. రిల్లి వలస 90 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుగా 73 మంది ఉత్తీర్ణులయ్యారు. పూసపాటిరేగ జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 145 మంది పరీక్షలను రాయగా 102 మంది ఉత్తీర్ణులయ్యారు. వెంపడం జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన మొత్తం 76 మంది పరీక్షలు హాజరవుగా 50 మంది ఉత్తీర్ణత సాధించారు. కోనాడ జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 76 మందికి గాను 50 మంది ఉత్తీర్ణత సాధించగా, పసుపం జడ్పీ పాఠశాలకు చెందిన మొత్తం 41 విద్యార్థులకు 33 మంది ఉత్తీర్ణత సాధించారు. కనిమెల్ల జడ్పీ పాఠశాలకు చెందిన 35 మంది పరీక్షలకు హాజరవుగా 29 మంది ఉత్తీర్ణులయ్యారు. గొల్లపేట కేజీబీవీ బాలికల పాఠశాలలో 36 మంది పరీక్షలకు హాజరు అవ్వగా 31 మంది ఉత్తీర్ణు అయ్యారు. అదేవిధంగా కొప్పెర్ల గురుకుల విద్యాలయంలో 67 మందికి గాను 59 మంది ఉత్తీర్ణత సాధించారు.

### మహాత్మాపూలే విద్యార్థినీలు పది ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత..

## 9 మందికి 580 పై మార్కులు



**లక్కవరపుకోట, ఏప్రిల్ 23 మేజర్ న్యూస్:**మండలములోని జమ్మాదేవి పేట కేంద్రంగా నడప బడుతున్న మహాత్మా జ్యోతిబా పూలే బి సి బాలికల పాటశాల విద్యార్థినీలు బుధవారం విడుదల అయినా పది ఫలితాల్లో 70/70 శతశాతం వుత్తిర్ణత సాధించమే కాకుండా 9 మంది కి 588 నుంచి 580 వరకు మార్కులు వచ్చాయని ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ పాత్రో తెలిపారు ఈ సందర్భముగా విద్యార్థినీలకు అభినందనలు తెలిపారు.

## పది పరీక్షల్లో అనూష ప్రతిభ



**గరుగుబిల్లి, ఏప్రిల్ 23,మేజర్ న్యూస్:** ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవతరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో మండల పరిధిలోని గొట్టివలస గ్రామానికి చెందిన శంబంగి అనూష చక్కని ప్రతిభ కనబరిచింది. ఈవేమరకు పార్వ తీపురంలోని ప్రైవేటు పాఠ శాలలో పదవతరగతి చదివిన శ%శీ%బంగి అనూష బుధవారం విడుదలైన పబ్లిక్ పరీక్ష ఫలితాలలో 600 మార్కులకుగాను 596 మార్కులు సాధించింది.పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అనూష మంచి మార్కులు సాధించడ%శీ%పట్ల పాఠశాల ఉపాధ్యా యులతో పాటు తల్లిదండ్రులు సంబంగి శంకరరావు,జగదీశ్వరిలు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో సంబంగి అనూష 596 మార్కులు సాధించడం పట్ల గ్రామానికి చెందిన బోను తిరుపతి రావు,బోను రామ కృష్ణ,తదితరులు అభినందనలు తెలియజేశారు.

## మండలంలో పదవ తరగతి ఉత్తీర్ణతలో హవా



**గుమ్మలక్ష్మీ పురం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:** ఈ ఏడాది 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో గుమ్మలక్ష్మీపురం మండలం 98.98 శాతము ఉత్తీర్ణత నమోదు చేసుకుంది. ఈ మేరకు మండలంలో మొత్తం 661 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుగా 654 మంది విద్యార్థులు మంచి ఉత్తీర్ణతను సాధించారు. ఈ మేరకు స్థానిక భద్రగిరి ఏపీ గిరిజన గురుకుల బాలికల (పి టి జి) పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు మండలంలోని మొదటి ద్వితీయ తృతీయ స్థానాలను సాధించారు. ఈ పాఠశాలలో 76 మంది విద్యార్థులకు గాను 76 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సురేష్ తెలిపారు. ఈ పాఠశాల నుండి పరీక్ష రాసిన మండంగి శ్వేత (578) మార్కులతో మండల%శీ%లోనే మొదటి స్థానం సాధించిందని తెలిపారు. అలాగే 572 మార్కులతో మండంగి శిరీష 571 మార్కులతో ద్వితీయ స్థానం, కొండ గొర్రె జానకి (571) తృతీయ స్థానం ఇదే పాఠశాల నుండి పొందిందన్నారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బండి త్రివేణి 562, తులాల సుష్మ 553, పాలక లహరి ప్రసన్న 544 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. అలాగే స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో బిడ్డిక దీపిక 546, ఆరిక భానుమతి 542, బిడ్డిక సౌజన్య 536 మార్కులు పొందరన్నారు. అలాగే కేడి కాలనీ బాలికల సంక్షేమ పాఠశాలలో ఆరిక దివ్య 560, గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల తాడికొండలో తాడంగి అప్పలస్వామి 511, గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల టిక్క బాయి లో మండంగి శ్రీరామ్ 538, దొర జమ్ము ఆశ్రమ పాఠశాలలో ఆరిక మల్లేష్ 504, పి.ఆమిటీ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో మండంగి సంధ్య 551, ఏపీ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో నల్ల రాహుల్ 570, కొత్తగూడ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో బిడ్డిక ప్రవీణ్ కుమార్ 531, రేగిడి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో మండంగి మమత 547, స్థానిక కేజీబీవీ పాఠశాలలో సామల మనస్విని 571 మార్కులతో మండలంలో తృతీయ స్థానాన్ని పొందిందని ఎంఈఓ బి.చంద్రశేఖర్, ఏ టి డబ్ల్యూ ఓ సురేష్ కుమార్ లు తెలిపారు. ఈ మేరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## టెన్త్‌లో టాపరుగా మీసాల శరణ్య



**పాచిపెంట, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:** 10వ తరగతి పరీక్షలు ఫలితాలలో పాచిపెంట మండలం 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇంచార్జ్ ఎంఈఓ పెంట సత్యనారాయణ తెలిపారు. మండల కేంద్రమైన పాచిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మీసాల శరణ్య 600 మార్కులకు 578 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచినట్లు తెలిపారు. మీసాల శరణ్య చిన్నతనము నుండి ఆటల పోటీలతో పాటు చదువులోనూ తన సత్తా చాటి కుటుంబానికి మంచి పేరు ప్రతిష్టలు రావడంతో గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. పేద కుటుంబంలో పుట్టిన మీసాల శరణ్య మండల టాపర్ గా నిలిచి పాచిపెంట జిల్లా పరిషత్ హై స్కూల్ పేరు ప్రతిష్టలతో పాటు వైస్ ఎంపీపీ మీసాల నారాయణమ్మ, మీసాల ఆదినారాయణ లకు మంచి గుర్తింపును తీసుకురావడం పట్ల తోటి విద్యార్థులతో పాటు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. అలాగే పాచిపెంట జిల్లా పరిషత్ హైస్కూలలో చదివిన మామిడి రూప శ్రీ 576 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు మీసాల శరణ్య పరుగు పందెంలో రాష్ట్రస్థాయిలో ప్రాథమంగా నిలిచి పథకాలు సాధించారు. రేస్ వాక్ లో రెండవ స్థానంలో నిలిచి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు ప్రిష్టలు తీసుకురావడం పట్ల ప్రధానోపాధ్యాయులు ఈశ్వరరావు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## సీతంపేట ఐటీడీఏ పరిధిలో టెన్త్ లో 91.31శాతం ఫలితం



**సీతంపేట ఏప్రిల్ 23 మేజర్ న్యూస్:** సీతంపేట ఐటీడీ ఏ పరిధిలో పనిచేస్తున్న ఆశ్రమాలు, గురుకులాలు బుధవారం ప్రకటించిన పదవతరగతి ఫలితాల్లో 91.31శాతం సాధించింది. 16ఆశ్రమ పాఠశాలు, రెండు గురుకులాలు శత శాతం ఫలితాలు సాధించి బాల, బాలికలు తమ సత్త చాటారు హడ్డుబంగి, ఏపీ ఆర్ ఎస్ బాలికల పాఠశాల విద్యార్థినిలు మొదటి, రెండో ర్యాంక్ సాధించారు. శత శాతం ఫలితాలు సాధించిన ఆశ్రమాలు బడ్డుమాసింగి, దోనుబాయ్, చినబగ్గ, పెదపొల్ల, శాంబా, బుడగరాయి, మల్లి, ముత్యాలు, హడ్డుబంగి, ఓడ్రుజోల, సామారిల్లి, పూతిక వలస, గంగంపేట, భీంపురం, భరణికొట, నేలబొంతు ఆశ్రమాలు కాగా ఏపీ ఆర్ ఎస్ బాలు రు, ఏపీ ఆర్ ఎస్ (పిటిజి )మల్లి పాఠశాలలు శత శాతం ఫలితాలు సాధించాయి. హడ్డుబంగి ఆశ్రమం లో చదివిన సవర జెస్పి 579మార్కులు, ఏ పిర్ ఎస్ బాలికల గురుకులం లో చదువుకున్న ఎల్ అక్షయ 579 మార్కులు, అదే గురుకులం లో చదివిన సవర కీర్తి 578 మార్కులు సాధించి ఐటీడీ ఏ కు గర్వకారణంగా నిలిచారు ఐతే బాలురు కంటే బాలికలే తమ హవా చాటారు. ఉత్తమ సాధించిన పాఠశాల లును ఐటీడీఏ పీఓ సి యస్వంత్ కుమార్ రెడ్డి, డిడి అన్నదోర, ఏటి డబ్ల్యూ ఓ మంగవేణి లు పాఠశాల లు, హెచ్ ఎం లను, గురుకుల ప్రిన్సిపాల్ ను అభినందించారు.

## శత శాతం సాధించిన సీతంపేట కేజిబివి

**సీతంపేట ఏప్రిల్ 23మేజర్ న్యూస్:** సీతంపేట కేజిబివి లో పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో 40 మంది పరీక్ష రాయిగా 40 మంది కూడా ఉత్తమ ఫలితాలు సాధించారు.అందులో 30 మంది 500 మార్కులకు పైగా దాటిన వారు అలాగే 450 మార్కులు దాటిన వారు పదిమంది మొత్తం 100% ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ మాధవి బుధవారం తెలిపారు. ఈ ఫలితాల్లో ఫస్ట్ బి ప్రియాంక 559 మార్కులు సాధించగా సెకండ్ ఎస్ శైలజ 551 మార్కులు, థర్డ్ ఎస్ ప్రవళిక 544మార్కులు వచ్చినందుకు గాను కేజీబీవీ విద్యాలయ ప్రిన్సిపల్ సిహెచ్ మాధవి మరియు పాఠశాల సిబ్బంది అందరూ అభినందనలు తెలియజేసారు.

## రామ్మోహనరావు మాస్టర్‌కు సన్మానం



**గరుగుబిల్లి,ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిలకాం గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథ మికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు కంచుమోజు రామ్మోహన రావును నాగూరు ఎంపిటిసి సభ్యు లు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) మాజీ ఎంపీపీ ద్వారపు రెడ్డి గౌరమ్మ తదితరులు బుధవారం ఘనంగా సన్మానించారు.ఈసంద ర్భంగా నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తి బాబు),మాజీ మండల పరిషత్ అధ్యక్షులు ద్వారపురెడ్డి గౌరమ్మ తదితరులు ప్రధానోపాధ్యాయులు రామ్మోహనరావు మాస్టార్ కు శాలువ కప్పి ఘనంగా సన్మానిం చారు.అనంతరం జరిగిన సమా వేశంలో ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు)మాట్లాడుతూ పాఠ శాలలో చదువుతున్న విద్యార్థులకు చక్కని విద్యను అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి రామ్మోహనరావు మాస్టారు తన వంతు కృషి చేయడం జరుగుతుంద న్నారు. మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మ మాట్లాడుతూ పాఠశాల అభి వృద్ధికి రామ్మోహనరావు మాస్టారు ఎంతో కృషి చేయడం జరుగుతోందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఉపా ధ్యాయులు మర్రాపు మహేష్, రాజ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో మక్కువ జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

### మక్కువ మండలం టాపరుగా రుగడ జ్యోత్స్న

### ద్వితీయ స్థానంలో శంబర జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థిని టి. మహిమ

### అభినందించిన అధ్యాపక బృందం విద్యార్థులకు నగదు బహుమతి అందజేసిన ఎంఎస్ఆర్ ఫౌండేషన్



**మక్కువ ,ఏప్రిల్ 23,( మేజర్ న్యూస్ ) :** బుధవారం నాడు విడుదలైన 10వ తరగతి పరీక్షల్లో పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి ప్రభంజనం సృష్టించారు. పది ఫలితాల్లో మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రుగడ జోత్స్న 587 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలవడం గర్వింపతగ్గ విషయం. మండలంలో ద్వితీయ స్థానంలో కూడా శంబర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన టి మహిమ 585 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచి ప్రభంజనం సృష్టించారు. మండల విద్యాశాఖ అధికారులు పెంట సత్యనారాయణ , పి శ్యామ్ సుందరరావులు వెల్లడించిన వివరాల మేరకు...మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 162 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయిగా అందులో 148 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైన 91 శాతం ఫలితాలు సాధించారు. వీరిలో రుగడ జ్యోత్స్న 587 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. శంబర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 46 మంది విద్యార్థులకు గాను 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 87 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో టి మహిమ 585 మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు. వెంకటబైరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 37 మందికిగాను 33 మంది ఉత్తీర్ణులై 89 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. ఎ వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 30 మందికిగాను 27 మంది ఉత్తీర్ణులై 90శాతం ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవి నుండి 38 మందికిగాను 34 మంది ఉత్తీర్ణులై 89 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. యర్ర సామంతవలస టిడబ్ల్యూఎహేచ్ఎస్ నుండి 37 మందికిగాను 34 మంది ఉత్తీర్ణులై 92 శాతం 34 ఉత్తీర్ణత సాధించారు. ములక్కాయవలస ఆదర్శ పాఠశాల నుండి 91 మందికిగాను 89 మంది ఉత్తీర్ణులై 98 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. మక్కువ మండలం ప్రభుత్వ పాఠశాల నుండి 441 విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయిగా అందులో 405 ఉత్తీర్ణులై 92 శాతం ఉత్తీర్ణత సాధించారు.

### విద్యార్థులను అభినందించిన అధ్యాపక బృందం

పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిపని కనబరిచి అత్యధిక మార్కులు సాధించి తమ సత్తాను చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి పెంట సత్యనారాయణ, శ్యామ్ సుందరరావులతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు అభినందనీయులని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలతో పాటు అర్హులైన ఉపాధ్యాయులను ప్రభుత్వ ఏర్పాటు చేయడంతో మొత్తం ఫలితాలు సాధించే దిశగా ప్రభుత్వ పాఠశాలలు అడుగులు వేస్తున్నాయని అన్నారు. నేడు సాధించిన 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఉత్తమ ఫలితాలే ఇందుకు నిదర్శనమని వారు ఈ సందర్భంగా కొనియాడారు.

### విద్యార్థులకు నగదు బహుమతులు అందజేసిన ఎమ్మెస్సార్ ఫౌండేషన్

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మండలానికి పేరు ప్రత్యేకతలు తీసుకొచ్చిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు వెంకటభైరపురం గ్రామంలో గల ఎమ్మెస్సార్ ఫౌండేషన్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం నాడు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందిస్తూ ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్సార్ ఫౌండేషన్ అధినేత మరడ శ్రీనివాసరావు అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పి మదుసూదనరావు, జిల్లా కార్యదర్శి ఎం శంకర్రావు, మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ ధనుంజయ్ రావు, మండల అధ్యక్షులు ఎం రాజేశ్వరరావు, మండల మహిళా సహధ్యక్షురాలు ఎం సంతోషి కుమారి, యుటిఎఫ్ కార్యకర్తలు పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.జిల్లా కార్యదర్శి ఎం శంకర్రావు, మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ ధనుంజయ్ రావు, మండల అధ్యక్షులు ఎం రాజేశ్వరరావు, మండల మహిళా సహధ్యక్షురాలు ఎం సంతోషి కుమారి, యుటిఎఫ్ కార్యకర్తలు పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మండలం ఫస్ట్ కొట్యాడ కైవసం

**లక్కవరపుకోట, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ :**బుధవారం విడుదల అయిన పదవతరగతి ఫలితాల్లో ఎల్ కోట మండలము లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకుని తమ సత్తాను చాటారు కొట్యాడ జడ్పీ హై స్కూల్ విద్యార్థిని పీ భాగ్యశ్రీ 600 కి 592 మార్కులు తెచ్చుకుని మండలానికి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది ఏపీ మోడల్ స్కూల్ నుంచి ఆర్ భాను తేజస్వని 583 మార్కులు తెచ్చుకుని మండలానికి రెండవస్థానం ఇదే స్కూల్ నుంచి 582 తో జి ఉష అలాగే గంగుబూడి జడ్పీ హై స్కూల్ నుంచి కోసూరి పూర్ణిమ 582 తో మూడవ స్తానం లో నిలిచారు 100% రిసల్ట్ తో కెజిబివి మొదటి స్తానం 97.8. % ఏపీ మోడల్ స్కూల్ రెండవ స్తానంలో నిలిచాయి మొత్తం 470 కి గాను 420 విద్యార్థులు మండలములోని ప్రభుత్వ ప్రవేట్ విద్యార్థులు వుత్తీర్ణత సాధించారు ఉత్తీర్ణత శాతం 88% సాధించినట్లు ఎం ఈ ఓ శ్రీనివాసరావు వీరిలో 27 మంది 500 పైబడి మార్కులు సాధించగా బాలికలు అన్నిటిలో పై చేయి సాధించారని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భగా అయా పాఠశాలల ఎచ్ ఎం లు విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు కొట్యాడ లో మండల మొదటి స్తానం పొందిన భాగ్యశ్రీ ని ఎచ్ ఎం పద్మావతి ఇతర వుపాధ్యాయులు అభినందించారు .తల్లి దండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ



పాఠశాలలో కాకుండా కార్పొరేట్ పాఠశాలల్లో వేసి ఏ మంచి మార్కుల కోసం లక్షలు ఖర్చు చేస్తున్నారో అటువంటి మార్కులు ప్రభుత్వ పాటశాలలో చదివే విద్యార్థులు సునాయాసంగా తెచ్చుకుంటున్నారు విద్యార్థుల్ని ఒత్తిడి లో పెట్టి చదివించే తెచ్చే ఉత్తమ మార్కులు ఏ ఖర్చు లేకుండా ఏ ఒత్తిడి లేకుండా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తెచ్చుకోవడం గమనార్హము

# టెన్త్‌లో కేజీబీవీలో శతశాతం ఫలితాలు




సీతంపేట, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ : కేజీబీవీ సీతంపేట పార్వతీపురం మండలం జిల్లా మా విద్యాలయంలో పదవ తరగతి 2024-2025 సంవత్సరం పరీక్షలలో 40 మంది పరీక్ష రాయిగా 40 మంది కూడా ఉత్తమ ఫలితాలు సాధించారు అందులో 30 మంది 500 మార్కులకు పైగా దాటిన వారు అలాగే 450 మార్కులు దాటిన వారు పదిమంది మొత్తం 100% ఉత్తీర్ణత సాధించారని సాధించారని తెలియజేయడం జరిగింది ఈ ఫలితాల్లో ఫస్ట్ బి ప్రియాంక 559 మార్కులు సాధించగా సెకండ్ ఎస్ శైలజ 551 మార్కులు సాధించగా థర్డ్ ఎస్ ప్రవళిక 544మార్కులు వచ్చినందుకు గాను కేజీబీవీ విద్యాలయ ప్రిన్సిపల్ సిహెచ్ మాధవి గారు మరియు పాఠశాల సిబ్బంది అందరూ అభినందనలు తెలియజేస్తున్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన అభ్యుదయ మేనేజ్మెంట్



బొబ్బిలి ఏప్రిల్ 23 మేజర్ న్యూస్: విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు బుధవారం ఉదయం 10 గంటలకు విడుదల అయ్యాయి. ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ఫలితాలను సోషల్ మీడియా ఎక్స్ వేదికగా విడుదల చేశారు. ఈ నేపథ్యంలో బొబ్బిలి పట్టణం లో ఉన్న అభ్యుదయ పాఠశాలకు చదివిన పక్కి సాయి విజయ్ కు 596 మార్కులు సాధించి టౌన్ టాపర్ గా నిలిచడు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం పక్కి సాయి విజయ్ తో పాటు ప్రథమ స్థానంలో నిలిచిన మరికొందరు విద్యార్థులకు స్థానిక గొడవీధి హై స్కూల్ క్యాంపస్ లో అభ్యుదయ సేవ సంస్థ వ్యవస్థాపకులు యం.కూర్మినాయుడు (నాని),హెూమన్ రైట్స్ సౌత్ ఇండియా మహిళా అధ్యక్షురాలు డాక్టర్. చింత శారద లు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు , తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు సకాలంలో టీకాలు తప్పనిసరి : డాక్టర్ జగన్మోహన్



సీతానగరం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: ప్రతీ పిహెచ్సీ పరిధిలో బుధ,శని వారాలు టీకా కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహిం చాలని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహన రావు సూచించారు. పిల్లలకు టీకాలు ఏ మేరకు వేయడం జరు గుతుందో పరిశీలనలో బాగంగా చిన్నరాయుడు పేట గ్రామంలో బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి గృహ సందర్శనలు చేసి పిల్లల టీకా కార్డులను తనిఖీ చేశారు.పిల్లల వయస్సు బట్టి టీకాలు షెడ్యూల ప్రకారం వేస్తున్నారా అని వ్యాక్సిన్ తేదీలను పరిశీలించారు.టీకా గడువు తేదీల నమోదు పై గమనించి ముందుగా తెలియజేస్తున్నారా అని తల్లిదండ్రు లను అడిగి తెలుసుకొన్నారు.టీకా ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.పిల్లల ఆరోగ్య వివ రాలు తెలుసుకుని ప్రాథమికంగా అవసరమైన మందులు గ్రామంలో అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. వేసవిలో పిల్లల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు,వైద్య సిబ్బంది ఉన్నారు.

# 30 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



లక్కవరపుకోట,. ఏప్రిల్ 23 మేజర్ న్యూస్: మహ కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని ఎస్ కోట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత నేను తీసుకుంటానని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. బుధవారం ఎల్.కోట మండలం ఖాసాపేట పంచాయతీ పరిధిలో గల దాసరి వారి కళాల నుంచి కూర్మవరం గ్రామం నూకాలమ్మ గుడి వరకు 30.00 లక్షలు వ్యయంతో సుమారు 300 మీటర్లు నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి.చేసారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం కనీసం చిన్న చిన్న పనులు కూడా పూర్తి చేయకుండా పక్కన పెట్టేసిందన్నారు అనంతరం నూకాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు చౌక్కాకుల మల్లు నాయుడు,మాజీ జెడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి,ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ ప్రసాద్, వాసు, ఎర్నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## టూరిస్టులపై ఉగ్రదాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలి

గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 23 మేజర్ న్యూస్: కాశ్మీర్ పెహల్గాం ఉగ్రదాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని, దాడి చేసిన ముష్కర్లపై తగిన చర్యలు తీసుకోవాలని గుమ్మలక్ష్మీపురం రెడ్ క్రాస్ జిల్లా కమిటీ సభ్యులు పి. కొండలరావు,జి.హరిప్రసాద్ రావు, బి.కుమార్ స్వామి, యుగంధర్ లు విజ్ఞప్తి చేశారు. ఇటీవల ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో పెద్ద ఎత్తున టూరిస్టులు పర్యటిస్తున్నారని, ఈ నేపథ్యంలో పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న ఉగ్రవాదులు అమాయక టూరిస్టులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం దురదృష్టకరమన్నారు. ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఏఎల్‌వో పిచికారిపై ఓరియంటేషన్ కార్యక్రమం



గుమ్మలక్ష్మి పురం, ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ : మలేరియా నివారణ మందు(ఏ ఎల్ వో 5%) పిచికారీ పై ఒరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖ సిబ్బందికి అత్యవసరమని జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ అన్నారు. మండలంలోని తాడికొండ, భద్రగిరి, నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని క్షేత్రస్థాయి సిబ్బందికి స్ప్రేయింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మలేరియా కేసులను నిరోధించాలంటే స్ప్రేయింగ్ శత శాతం జరిగేలా చూడటం అందరి బాధ్యత అన్నారు. మలేరియా కేసులు రాకుండా చూడాలనీ, లేదా వచ్చిన కేసులకు సత్వర చికిత్స చేసి మలేరియా తగ్గేలా చూడాలని కోరారు. రానున్న మే నెలలో మొదటి విడత స్ప్రేయింగ్ ప్రారంభం అవుతుందన్నారు. జులై లో రెండవ విడత ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాభివృద్ధి అధికారి ఎస్. సాల్మన్ రాజు, ఈ ఓ పి ఆర్ డి ధర్మారావు, సబ్ యూనిట్ అధికారి మోహన్ రావు, ఎం టి ఎస్ అప్పలనాయుడు, క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# పోక్సో కేసులో ముద్దాయి కి 10 సం.,లు కఠిన కారాగార శిక్ష, రూ.2,000/- జరిమానా



పార్వతీపురం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ : పోక్సో కేసు లో ముద్దాయి కి 10సంవత్సరాలు కఠిన కారాగారా శిక్ష, మరియు రెండు వేలు జరిమానా విధిస్తున్నట్లు జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ్ రెడ్డి తెలియజేసారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ముద్దాయి: సామల నవీన్, %ూ/శీ% చిన్నారావు(లేట్),26సం., కన్నపుదొర వలస గ్రామం,జియ్యమ్మవలస మండలం.తేది. 25.03.2021 న చినమేరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు సామల నవీన్, %ూ/శీ% చిన్నారావు(లేట్),26సం., కన్నపుదొర వలస గ్రామం,జియ్యమ్మవలస మండలం అను ముద్దాయికి స్పెషల్ పోక్సో జడ్జి కోర్టు ,విజయనగరం వారు 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, రూ. 2000/- జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఏప్రిల్ 23 న తెలిపారు.తేది.25.03.2021 న రాత్రి 09.00 గంటల సమయంలో పిర్యాది చినమేరంగి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినది ఏమనగా తనకు ఇద్దరు కుమార్తెలు అని, తే 21.03.2021 న తెల్లవారుజామున నా చిన్నకుమార్తె (భాదితురాలు) ను ముద్దాయి సామల నవీన్, %ూ/శీ% చిన్నారావు(లేట్),26సం., కన్నపుదొర వలస గ్రామం,జియ్యమ్మవలస మండలం అను వ్యక్తీ వచ్చి నా కుమార్తెను అపహరించుకోని(కిడ్నాప్) పోయి విశాఖపట్నం లో మూడు దినములు వుంచి, భాదితురాలిని బలవంతంగా శారీరకంగా లోబర్చుకున్నాడని పిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ బి.శివప్రసాద్ క్రికెట్ నెంబర్ 25/2021 %ఖ/ం 376(3),363 ఖూజ ఙ ంవఎ% 4,12 పోక్సో అక్ట్ గా కేసు నమోదు చేసారు. అనంతరం అప్పటి ఎల్విన్పేట ప్రస్తుత చినమేరంగి సర్కిల్ సిఐ టి.వి.తిరుపతి రావు గారు ఈ కేసును దర్యాప్తు చేసి, నిందితుడు ని 27.03.2021న అరెస్టు చేసారు. దర్యాప్తు అనంతరం కోర్టులో తగిన సాక్ష్యాదారాలతో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు.తదుపరి ఈ కేసు ప్రియారిటీ కేసులలో చేర్చి విచారణ సమయంలో చినమేరంగి సర్కిల్ సిఐ పర్యవేక్షణలో చినమేరంగి ఎస్ఐ పి.అనీష్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ సియెచ్. లలిత, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరచగా ఈ కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎం.ఖజానా రావు పోలీసువారి తరుపున వాదనలు వినిపించగా వారి వాదనలు సమర్థిస్తూ కోర్టు నిందితుడు పై నేరారోపణలు రుజువు కావడంతో సదరు నిందితుడు కి 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష రూ. 2000/- జరిమానా విధిస్తూ పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి శ్రీమతి కే.నాగమణి బుధవారం నాడు ఈ తీర్పును వెల్లడించడం జరిగిందన్నారు.జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, నిందుతుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన, దర్యాప్తు అధికారి. సిఐ తిరుపతి రావు, ఎస్సై బి.శివప్రసాద్, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచిన ప్రస్తుత చినమేరంగి ఎస్ ఐ పి.అనీష్ ,కోర్టు హెడ్ కానిస్టేబుల్ సియెచ్. లలిత, కోర్ట్ మోనటరింగ్ హెడ్ కానిస్టేబుల్ ఎస్. పైడి రాజు(హెచ్ సి - 1409) వాదనలు వినిపించిన పీ.పీ ఎం .ఖజానా రావు ని , చినమేరంగి పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## ఉగ్రదాడిని ఖండించిన టీడీపీ నాయకులు సుమన్



గరుగుబిల్లి,ఏప్రిల్ 23,మేజర్ న్యూస్: కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని అరకు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు రావివలస ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ సుమన్ తీవ్రంగా ఖండించారు.ఈమేరకు మండల పరిధిలోని రావివలస గ్రామంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. పహల్ ఘాంలో జరిగిన ఉగ్రవాద దాడిని ప్రతీ భారతీయ పౌరుడు ముక్త కంఠంతో ఖండించాలన్నారు.కాశ్మీర్ భూభాగం ప్రతి భారతీయుడికి సొంతమని దానిని మన నుంచి ఎవరూ వేరు చేయలేరన్నారు.ప్రతి యువత సుశిక్షితుడైన సైనికుడిలా తయారు కావాలని, దేశాన్ని విచ్ఛిన్నం చేసే మత తీవ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించాలని పేర్కొన్నారు.ఈదాడి లో అమరులైన వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రతి ఒక్కరూ ప్రార్థించాలని ఆయన కోరారు.

## ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా



పద్మనాభం,ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా బి సి కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా పద్మనాభం మండలంలోని స్థానిక రెడ్డిపల్లి పంచాయతీలో 107 మంది శిక్షణార్థులైన యువతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని వారితో ఎమ్మెల్యే ముచ్చటించారు .ప్రభుత్వం నిరుద్యోగ యువతులకు శిక్షణ ఇవ్వడమే కాకుండా ,కుట్టు మిషన్లు కూడా పంపిణీ చేస్తుందని తదుపరి ఇంటి వద్ద నుంచే ఉపాధి పొందవచ్చునని ఎంతో కృతనిత్యంతో అందరూ సద్వినియోగం చేసుకోవాలని గంటా శ్రీనివాసరావు సూచించారు .అలాగే శిక్షణ కాలం మూడు నెలలకు బీసీ కార్పొరేషన్ ఆర్థిక నిధులతో అల్పాహారం ,భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు . మూడు నెలల శిక్షణా కాలంలోఎవరైనా అసంతృప్తిగా శిక్షణ పూర్తి చేసిన నిర్లక్ష్యం వహించకుండా తమ ఇంటి వద్దనే రోజు టైలరింగ్ చేసినచో ఎంతో ప్రయోజకులు కాగలరని ఎమ్మెల్యే యువతులకు సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల 'తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ ,పద్మనాభం మండల మాజీ జడ్పిటిసి సభ్యులు కసిరెడ్డి దామోదర్ రావు ,మండల తెలుగు యువత అధ్యక్షులు కాళ్ళ వెంకట సత్యనారాయణ ,ప్రధాన కార్యదర్శి ఆవాల గంగరాజు , బిజెపి అధ్యక్షులు తమటపు నాగమణి ,ప్రధాన కార్యదర్శులు సిరపరపు వెంకట్రావు ,కలగర్ల పేర్రాజు ,పెంట పంచాయతీ సర్పంచ్ బోధల పావని ,మండల టిడిపి నాయకులు ఈగల శ్రీరామ్మూర్తి ,గులమజ్జి మహేశ్వరరావు ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరీష్ , మండల రెవెన్యూ శాఖ డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్ ,ఆర్ఐ శ్యామల ,పంచాయతీరాజ్ శాఖ ఈవోఆర్డి మీనా కుమారి ,వెలుగు శాఖ ఏపిఎం సాయి రమేష్ , బిసి కార్పొరేషన్ సిబ్బంది ,రెడ్డిపల్లి సచివాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు .

## ప్రతిభను కనబరిచిన జె.కె స్కూల్ విద్యార్థినులు



ఆరిలోవ, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ పదవతరగతి -2025 పరీక్షా ఫలితాల్లో జె కె టాలెంట్ స్కూల్ , విద్యార్థినులు విశేష ప్రతిభ చూపారని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.వి. జయకుమార్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి డి. గీతిక 575 మార్కులతో పాఠశాల ప్రథమం గా నిలిచింది. ఎం . మార్టిన్ జోన్స్ 554, బి.రూప 551 లతో పాఠశాల ఉత్తమముగా నిలిచారు. పాఠశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిలను అభినందించారు.

## వాగ్దేవి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు



ఆనందపురం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ ఆనందపురం మండలంలో గంభీరం పంచాయతీ పరిధిలో గల వాగ్దేవి విద్యా మందిర్ పాఠశాలలో బుధవారం కళాశాల కరస్పాండెంట్ రామినేని రాధాకృష్ణ, ఆధ్వర్యంలోగ్రాడ్యుయేషన్ డే సంబరాలు నిర్వహించారు. నవంబర్ లో చిల్డ్రన్స్ డే సందర్భంగా మండలంలో అన్ని ప్రైవేట్ పాఠశాలలకు నిర్వహించిన క్రీడా పోటీలు వాగ్దేవి పాఠశాలలో నిర్వహించారు. విన్నర్ గా వాగ్దేవి పాఠశాల, రన్నర్ గా ఆసేంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు,గెలుపొందని విజేతలకు బుధవారం ట్రోఫీ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి విద్యా మందిర్ కరస్పాండెంట్ రామినేని రాధాకృష్ణ, అసేంట్ పాఠశాల ప్రిన్సిపాల్ కొలగాని. శంకరరావు, ఈస్ట్రన్ విశాఖ పాఠశాల ప్రిన్సిపాల్ చార్లెస్, స్వామి వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ లంక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన పద్మనాభం మండలం

### వరుసగా మూడు సంవత్సరాలుగా జిల్లా ఫస్ట్



పద్మనాభం,ఏప్రిల్ 23,మేజర్ న్యూస్: పద్మనాభం మండలం పదవ తరగతి పరీక్ష ఫలితాలు లో జిల్లాలోని వరుసగా మూడు సంవత్సరాలు నుండి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. పద్మనాభం ఎంఈఓ లు బాబూలాల్, రమణ తెలియజేసిన వివరాల ప్రకారం మండలంలోని ప్రభుత్వ పాఠశాల ల నుండి 471మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా, 462 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని సుమారు 98.09 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. బి ఆర్ తాళ్లవలస,మద్ది, విజయరాంపురం, కేజీబీవీ పాఠశాల లు శత శాతం ఉత్తీర్ణత ఉత్తీర్ణత సాధించినట్లు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థుల్లో రేవిడి హై స్కూల్ విద్యార్థిని పల్లా నందిని 577 మార్కులతో ప్రభుత్వ పాఠశాలన్నిటిలో ప్రథమ స్థానం సంపాదించినట్లు, బి.ఆర్ తాళ్లవలస, రేవిడి హై స్కూల్ విద్యార్థులు బి మేఘన, ఎస్ గాయత్రి 576 మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలియజేశారు. మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు గోస్తని విద్యాపీఠ్ హై స్కూల్ , స్ప్రింగ్ ఫీల్డ్, శత శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలియజేశారు. మండలంలోని స్ప్రింగ్ ఫీల్డ్ విద్యార్థిని మరగడ పూర్ణ తేజశ్రీ 588 అత్యధిక మార్కులు లతో మండలంలోని టాపర్ గా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు చేతుల మీదగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ జిల్లాలో పద్మనాభం మండలాన్ని ప్రథమ స్థానంలో నిలబెట్టిన గవర్నమెంట్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## 86 శాతం పదో తరగతి ఉత్తీర్ణత



సంతబొమ్మాలి, ఏప్రిల్ 23,మేజర్ న్యూస్ :

10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో 86 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 13 పాఠశాలకు సంబంధించి మొత్తం 650 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 557 మంది పాసై, 93 మంది ఫెయిలయ్యారు. సంతబొమ్మాలి కస్తూరిబా గాంధీ విద్యాలయం, మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శతశాతం ఉత్తీర్ణత సాధించారు. సంతబొమ్మాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి కొన్న వసంత కుమార్ 589 మార్కులు సాధించి మండలంలో టాపర్ గా నిలిచారు. అలాగే దండు గోపాలపురం పాఠశాలలకు చెందిన చెక్క సమజ్ఞ 584 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. బోరుభద్ర పాఠశాల చెందిన పట్నాన మృదుల 581 మార్కులు సాధించారు. పాసైన విద్యార్థులను ఉపాధ్యాయులు స్వీట్ తినిపించి అభినందించారు.

## పదివ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా



కోటబొమ్మాళి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: బుధవారం ఉదయం విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 91.67శాతంతో ఉత్తీర్ణతతో ఉత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు చెందిన ఎస్. కీర్తిక 589/600లు మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. మండలం లఖందిడ్డి ప్రభుత్వ పాఠశాలకు చెందిన బి. దివ్య 584/600లు సాధించి ద్వితీయ స్థానం, కురుడు పాఠశాలకు చెందిన ఆర్. దుర్గాప్రసాద్ 580/600లు సాధించి తృతీయ స్థానంలో నిలిచాడు. మండలంలో చిన్నబమ్మిడి పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాదించి ప్రథమ స్థానంలో ఉండగా, కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాల 77శాతం ఉత్తీర్ణ సాధించి మండలంకు చివరి స్థానంలో ఉన్నారని మండల విద్యాశాఖాధికారి ఎల్వీ ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ పలితాలు సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. మండలంలో 589లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన కిర్తీకకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు, ఉపాధ్యాయులు మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు.

## వాగ్దేవి పాఠశాలలో
## గ్రాడ్యుయేషన్ డే సంబరాలు..



ఆనందపురం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్

ఆనందపురం మండలంలో గంభీరం పంచాయతీ పరిధిలో గల వాగ్దేవి విద్యా మందిర్ పాఠశాలలో బుధవారం కళాశాల కరస్పాండెంట్ రామినేని రాధాకృష్ణ, ఆధ్వర్యంలోగ్రాడ్యుయేషన్ డే సంబరాలు నిర్వహించారు. నవంబర్ లో చిల్డ్రన్స్ డే సందర్భంగా మండలంలో అన్ని ప్రైవేట్ పాఠశాలలకు నిర్వహించిన క్రీడా పోటీలు వాగ్దేవి పాఠశాలలో నిర్వహించారు. విన్నర్ గా వాగ్దేవి పాఠశాల, రన్నర్ గా ఆసేంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు,గెలుపొందని విజేతలకు బుధవారం ట్రోఫీ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి విద్యా మందిర్ కరస్పాండెంట్ రామినేని రాధాకృష్ణ, అసేంట్ పాఠశాల ప్రిన్సిపాల్ కొలగాని. శంకరరావు, ఈస్ట్రన్ విశాఖ పాఠశాల ప్రిన్సిపాల్ చార్లెస్, స్వామి వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ లంక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలో కస్తూరి బా
## గాంధీ బాలిక విద్యాలయం ప్రతిభ

భీమునిపట్నం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: స్థానిక గొల్లలపాలెం ఉన్న కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయం నుండి 2024 -2025 విద్యా సంవత్సరానికి 10 వ తరగతి పరీక్షలకు 39 మంది విద్యార్థినులు హాజరవ్వగా 38 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులు అయ్యారు. వీరిలో 500 మార్కులు దాటి వచ్చిన వారు 14 మంది విద్యార్థినులు ఉన్నారు. కె.మేఘన 600 కి 570 మార్కులు సాధించి విద్యాలయంలో మొదటి స్థానంలో, ఏం.వేదశ్రీ 565 మార్కులతో ద్వితీయ స్థానంలో,బి. ప్రవల్లిక 557 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ఈ విద్యార్థినులను డి. ఈ. ఓ. ప్రేమ్ కుమార్,సమగ్ర శిక్షా ఎ పి సి డా.జె. చంద్ర శేఖర్ రావు, గీత , కలీషా బేగ%శీ%, విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీమతి గంగా కుమారి , సిబ్బంది అభినందించారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్



పరవాడ ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ ప్రజా సమస్యల సాధనకు పనిచేస్తారని పెందుర్తి టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి అన్నారు బుధవారం స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెందుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఆంధ్రప్రదేశ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ జిల్లా టిడిపి అధ్యక్షులు ప్రారంభించి ప్రజలు అందరి దగ్గర వినతులు స్వీకరించారు.ప్రజలు అందరి తో మాట్లాడి అధికారులు తో మాట్లాడి అక్కడికి అక్కడే సమస్యలు పరిష్కరించారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పిటిసి పైల జగన్నాథ రావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పల నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా , అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ టిడిపి నాయకులు కన్నూరు వెంకట రమణ , ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు చింత కాయల ముత్యాలు ఒమ్మి వెంకట్రావుమాజీ సర్పంచులుగొర్లి కనకారావు , రాయవరపు దేముడు , బొడ్డ పల్లి అప్పారావు, బొండా తాతారావు,గొర్లి శ్రీనివాస్, లాలం ఈశ్వర రావు ,జనపాల రాము, అడ్డురి శంకర్ రావు, డి ఎం ఎల్ నాయుడు, పైల రామచంద్ర రావు,ఇందల లావణ్య, గండి లక్ష్మి,మరియు కార్యకర్తలు, ప్రజలు, పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల భద్రత నిరంతర ప్రక్రియ



అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:ఇటీవల జరిగిన లోక్ సభ సమావేశాలలో రూల్ 377 కింద అనకాపల్లి జిల్లా మీదుగా వెళ్లే జాతీయ రహదారుల (నేషనల్ హైవేస్) పై ఉన్న బ్లాక్ స్పాట్‌లను తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సిన అవసరం ఉందని లోక్ సభ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ చర్చించిన అంశంపై కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ సహాయ మంత్రి అజయ్ తమ్తా వివరణాత్మకమైన లేఖ వ్రాశారు. జాతీయ రహదారుల భద్రత, విస్తరణ, రహదారుల హోదా పెంపు అనేది ఒక నిరంతర ప్రక్రియ, ప్రాజెక్టులలో అంతర్భాగంగా తీసుకోబడుతుందని, జాతీయ రహదారులలో జంక్షన్ల అభివృద్ధి, వెహికల్ అండర్‌పాస్ నిర్మాణం, ఫ్లైఓవర్, క్రాష్ బారియర్‌ల ఏర్పాటు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, జామెట్రిక్‌ల మెరుగుదల తదితర పనులు రహదారి భద్రతను మరింత మెరుగుపరచడానికి, సైట్ పరిస్థితులకు అనుగుణంగా జాతీయ రహదారుల శాఖ చర్యలు చేపడుతుందని మంత్రి పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారులలో ధృవీకరించబడిన 36 బ్లాక్‌స్పాట్‌లలో, 27 బ్లాక్‌స్పాట్‌లు శాశ్వతంగా సరిచేసి మిగిలిన పనులు అమలులో ఉన్నాయి అని తెలియజేసినందుకు కేంద్ర సహాయ మంత్రి ఆజయ్ తమ్తా కు ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పది పరీక్షల్లో 88శాతం ఉత్తీర్ణత



రావికమతం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్: పదో తరగతి పరీక్ష లో 88 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ తలుపులు తెలిపారు. మండలంలో 9 హై స్కూల్స్ ఒక కేజీబీవీ, మరొక మోడల్ స్కూల్, మూడు ప్రైవేటు పాఠశాలలో కలిపి ఈ ఏడాది జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 799 మంది పాల్గొన్నారని ఎంఈఓ చెప్పారు. వీరిలో 689 మంది ఉత్తీర్ణులు అయ్యారని చెప్పారు రావికవితం హైస్కూల్ కి చెందిన ఎం సుజనా 579 మార్కులు తో మొదటి స్థానంలో నిలిచింది. మరుపాక మోడల్ స్కూల్లో ఏజ్జి ధనలక్ష్మి 577 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచింది. అర్జాపురం హైస్కూల్ విద్యార్థి డి సాయి లోకేష్ 566 మార్కులు తెచ్చుకొని స్కూల్ టాపర్ గా నిలిచారు. గర్నికం కేజీబీవీ విద్యార్థి కే వర్షిత లాస్య 568 మార్కులతో స్కూల్ టాపర్ గా దక్కించుకుంది. కాగా రావికమతం సిద్ధార్థ హై స్కూల్ కి చెందిన మట్ట హేమచంద్582 మార్కులు కొత్త కోటకు బర్డ్ విద్యార్థి సోమిరెడ్డి ఉదయ్ ప్రసాద్ 587 మా ర్కులతో మండలంలో అత్యధిక మార్కులు సాధించి రికార్డు నెలకొల్పారు.

# ఉగ్రవాద దాడిలో మృతులకు జనసేన - బీజేపీ నివాళి

### స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్ నందు కోవొత్తుల ప్రదర్శన
### జనసేన కార్యాలయాలపార్టీ జెండా అవనతం




అనకాపల్లి ప్రతినిధి ,ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ . పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ స్థానిక శాసనసభ్యులు, మాజీమంత్రి కొణతాల రామకృష్ణ పిలుపు మేరకు ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేస్తూ అనకాపల్లి జనసేన పార్టీ మరియు బీజేపీ నాయకులపక్షాన మృతులకు సంతాపం తెలియచేస్తూ పట్టణ నాలుగు రోడ్ల కూడలి ( నెహ్రూ చౌక్ ) నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు కోవొత్తుల తో బుధవారం రాత్రి నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు దేశంలో అన్ని మతాలు, సంస్కృతులు సమానమని అందరు సోదరా భావంతో జీవిస్తున్న నేపథ్యంలో మతం అడిగి, సైనిక దుస్తుల్లో వచ్చి చంపేయడం అనేది చాలా దుశ్చర్య అని, కచ్చితంగా పోయిన 28 ప్రాణాలకు సంబందించి సరైన గుణపాఠం ఉగ్ర ముఖలకు తెలియచేయాలనీ భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని అన్నారు, మన రాష్ట్ర వాసులైన చంద్రమౌళి, మధుసూదన్ కుటుంబాలతో పాటు మిగిలిన 26 మంది కుటుంబాలకు సానుభూతి తెలియచేసారు, మరొక్కసారి సర్జికల్ స్ట్రైక్ జరగాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ పిలుపు మేరకు కార్యక్రమాలు నిర్వహించాలని వీటిలో భాగంగా ఈ రోజు ఉదయం అన్ని పార్టీ కార్యాలయాలపై పార్టీ జెండాను అవనతం చేస్తూ సగం వరకూ దించి ఉంచాలని స్పష్టం చేశారు అని, రేపు పార్టీ కార్యాలయం లో మౌన దీక్ష ఉంటుంది అని శుక్రవారం సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా మానవ హారాలు నిర్వహించి ఉగ్రవాద దాడిని ఖండించాలని పవన్ కళ్యాణ్ పిలుపు నివ్వడంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో జనసేన నాయకులు, బీజేపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఈనెల 30న నిర్వహించే
## పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు
### జిల్లాలో 23 పరీక్ష కేంద్రాల్లో హాజరు కానున్న 9,022 మంది విద్యార్థులు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



ప్రశాంత వాతావరణం లో పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష నిర్వహించాలి

అనకాపల్లి, ఏప్రిల్ 23: జిల్లాలో ఈనెల 30వ తేదీ బుధవారం జరిగే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో పాలిటెక్నిక్ ప్రవేశ నిర్వహణ ఏర్పాట్లపై ప్రవేశ పరీక్ష సమన్వయ కమిటీతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 30 వ తేదీ బుధవారం జరగనున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కోసం 9,022 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, విరి కోసం జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాన్నం 1 గంట వరకు జరుగుతుందని కావున విద్యార్థులు పరీక్ష కేంద్రని కి ఉదయం 9 గంటలకే చేరుకోవాలన్నారు. ఈ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని నియమించాలని, నర్సీపట్నం, అనకపల్లి లో 2 ఫ్లయింగ్ స్కాడ్ బృందలను ఏర్పాటు చేయాలనీ సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జెరాక్స్ షాప్ లు , నెట్ సెంటర్లను మూసి వేయాలని తెలిపారు. ప్రశ్నా పత్రాలను నిల్వ ఉంచుటకు గానూ అనకాపల్లి, నర్సీపట్నం పోలీస్ స్టేషన్లలో సేఫ్ కస్టడీ ఏర్పాట్లను చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు, తాగు నీరు, పారిశుధ్యం ఏర్పాటు చేయాలనీ మునిసిపల్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని ఆర్.టి.సి వారికీ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు లను నిర్వహించి అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలని డి.ఎం.హెచ్.ఓ కు సూచించారు. ఈ పరీక్షను సమర్ధవంతముగా ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష సమన్వయ అధికారి ఐ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎమ్ శాంతి ప్రభ, కలెక్టర్ కార్యాలయం సమన్వయ అధికారి ఎస్ వాసు నాయుడు, కమిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీచ్ వద్ద కాళిమాత టెంపుల్ కొవ్వొత్తుల ర్యాలీ



విశాఖపట్నం:ఈ రోజు బీచ్ వద్ద కాళిమాత టెంపుల్ దగ్గర నుండి వరకు జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ నగర అధ్యక్షులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ కొవ్వొత్తుల ర్యాలీ చేసారు, అనంతరం వారు మాట్లాడుతూ ఈ దాడిలో 28 మంది పర్యాటకులు చనిపోవడం అగమనీయమని ఉగ్రవాదంపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ బోలిశెట్టి సత్యనారాయణ,సౌత్ పాయింట్ అఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, వెస్ట్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ అంగ ప్రశాంతి, కార్పొరేటర్లు బేశెట్టి వసంత లక్ష్మి, కందుల నాగరాజు, మహమ్మద్ షాదిక్, దల్లి గోవిందరెడ్డి, పీతల మూర్తి యాదవ్, ఉష శ్రీ, మేరీ జోన్స్, బెహరా భాస్కరరావు,మహిళ కోఆర్డినేటర్స్ సారని దేవి, అమరాపు దుర్గ, కిరణ్ ప్రసాద్, త్రివేణి, మంతా సుధా, జనసేన పార్టీ పెద్దలు గోపి కృష్ణ, నారా నాగేశ్వరావు, కోసూరి శ్రీనివాస్, శ్రీనివాస్ పట్నాయక్, సత్యనారాయణ, మర్రివేముల శ్రీనివాస్, సతీష్ , జనసేన వార్డ్ అధ్యక్షులు, జనసేన వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు....

## ఉగ్రదాడిని ఖండిస్తూ చనిపోయిన వారికి ఆత్మలకు శాంతి కలగాలని కొవ్వొత్తులు ర్యాలీ



విశాఖపట్నం:ఈ రోజు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జీవీఎంసీ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ చనిపోయిన వారికి ఆత్మలకు శాంతి కలగాలని కొవ్వొత్తులు ర్యాలీ తో నివాళి అర్పించడం జరిగింది.ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన విశాఖకు చెందిన చంద్ర మౌళి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేయటం జరిగింది .ఈకార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ సభ్యులు నగర జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు,రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు ,మాజీ రాష్ట్ర జిల్లా వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ ,వార్డు అధ్యక్షులు,ముఖ్య నాయకులు ,సీనియర్ నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు తో కలసి పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి

# శ్రీ గ్రామదేవతల సిరిమాను ఉత్సవం

## జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర రావు

శ్రీకాకుళం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: అన్ని శాఖలు సమన్వయంతో శ్రీశ్రీశ్రీ గ్రామదేవతల సిరిమాను ఉత్సవం ఏర్పాట్లపై దృష్టి సారించాలని జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర రావు అన్నారు కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామదేవతల సిరిమాను ఉత్సవం ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో విధులు నిర్వహించి పండగ ఒక మంచి వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని అందులో భాగంగా వైద్య సిబ్బంది మెడికల్ క్యాంప్ ఏర్పాటు, విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ కావలసిన చర్యలు చేపట్టాలని, పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని మునిసిపల్ శాఖ అధికారులకు ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి అవంచానియా సంఘటనలు జరుగకుండా అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారని పోలీసు శాఖకు సూచించారు. అలాగే మళ్ళీ ఇంకోసారి సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో సిరిమాను ఉత్సవం కమిటీ అధ్యక్షులు డి.పి.దేవ్ మాట్లాడుతూ పాత శ్రీకాకుళం లో గత 50 సంవత్సరాల పైబడి పూర్వీకులు నుండి వస్తున్న ఆచార వ్యవహారిక కార్యక్రమం ఈ సిరిమాను ఉత్సవాలు అని, 1985, 1995, 2005, 2015 సంవత్సరాలలో ఉత్సవాలు జరిగాయిని ప్రస్తుతం జరుగుతున్న 2025 సిరిమాను ఉత్సవం తే.6-5-25 తేదీన ప్రారంభించి తే. 10-6-25 తేదీన ముగింపు కార్యక్రమం గా సిరిమానుల అనువు ఉత్సవం జరుగుతుందని తెలియజాస్తూ. పాత శ్రీకాకుళం లో ఉన్న ముత్యాలమ్మ అమ్మవారు,, నక్క వీధిలో వెలసియన్న నూకాలమ్మ అమ్మవారు, సంతోషి మాత జంక్షన్ వద్ద ఉన్న దుర్గమ్మ అమ్మవారు, మావూరు వీధిలో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారు, కొత్తపేట వద్ద ఉన్న సన్నాల పోలమ్మ అమ్మవార్లకు పూజా కార్యక్రమాలుగా ఈ సిరిమాను ఉత్సవాలు 36 రోజులు జరుగుతాయి అని తెలిపారు. ఈ సిరిమాను ఉత్సవం జిల్లా పరిషత్ నుండి దేశెల్ల వీధి, నక్క వీధి, దండి వీధి, సంతోషి



మాత జంక్షన్, మావూరు వీధి, కలక్టర్ బంగ్లా, హరిజన వీధి, బాదుర్లపేట, కొత్తపేట,కుసుకుపేట వరకు వెళ్లి తిరిగి కుందనపుపేట మీదుగా జిల్లా పరిషత్ జంక్షన్ కు చేరుకుంటుంది. సిరిమాను ఊరేగింపు జరిగే ప్రాంతం సుమారు 2 1/2 %ఖఎ% పైగా సాగుతుందని. ఉత్సవ కార్యక్రమాలు తిలకించడానికి లక్షల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. చివరి అనుపు నాడు రెండు సిరిమానుల ఊరేగింపు చిన్న చిన్న వేషాలు, గరిడి, బ్యాండ్, మేళ తాళాలతో అమ్మవార్ల ఊరేగింపు సుమారు 1/2 కిమి. దూరం మొత్తం సంబరం సాగుతుంది. విభిన్నమైన వ్యక్తుల సమూహాల నడుమ జరిగే కార్యక్రమం కాబట్టి ముఖ్యంగా లా %ఆ% ఆర్డర్, ప్రతి రోజూ శానిటేషన్ లాంటి కార్యక్రమాలు నిమిత్తం అధికారుల సహాయం, సహకారం అత్యంత అవసరం ఉంటుందని సగౌరవంగా అధికారులకు సిరిమాను కమిటీ తెలియజేసింది. ఈ సమావేశంలో కెఆర్సి ప్రత్యేక ఉపకార్యదర్శి పద్మావతి, మండల రెవెన్యూ అధికారి గణపతిరావు, ఇరిగేషన్, రెవిన్యూ, దేవాదాయ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ తదితర సంబంధిత శాఖల అధికారులు, ప్రతినిధులు డిపి దేవ్, ఎల్ రామలింగేశ్వర స్వామి, మావూరు శేఖర్, నక్క శంకర రావు, కల్లేపల్లి సోంబాబు, కర్రి రంగాజి దేవ్, దేశెల్ల గోవింద మల్లిబాబు, ముప్పన శ్రీనివాస రావు, గుంటముక్కల పాపారావు, మింద్రాన రమేష్, అదపాక రాంబాబు, దాసరి తిరుమలరావు, సన్యాసి, సాదు గణేష్, గెంజి తాతారావు, గంగు పెద్దరమణ, ఆదినారాయణ, అశ్వనీ కుమార్, నక్క రవికుమార్, లోకనాథం నాగరాజు మొదలైన కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

# ఆధ్యాత్మికతతో మానసిక ఉల్లాసం

## - ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని విశాఖ ఎ కాలనీలోని మొదటి లైన్‌లో శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గాదేవి ఆలయ శంకుస్థాపన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికత మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని ఎమ్మెల్యే చెప్పారు. ఒత్తిడి, ఆందోళనలను తగ్గించవచ్చునని, ఆనందం, సంతృప్తిని పొందవచ్చునని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక అభ్యాసాలు మన మనస్సును శాంతపరచడానికి ఎంతో సహాయపడతాయన్నారు. ఆధ్యాత్మికత మన మానసిక ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. ఆధ్యాత్మికత మనకు లోపల ఉన్న శక్తిని కనుగొనడానికి ఉపకరిస్తుందన్నారు. ప్రజలు ఈ పోటీ ప్రపంచంలో అధికంగా ఒత్తిడికి గురయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయని కావున ప్రతీ ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని సూచించారు. ఆధ్యాత్మికత అంటే ప్రేమ, కరుణ, పరోపకారం, మరణానంతర జీవితం, జ్ఞానం, సత్యం వంటి సార్వత్రిక ఇతివృత్తాలను అన్వేషించడం, సాధువులు, పండితులు వంటి కొంతమంది వ్యక్తులు ఉన్నత స్థాయి అభివృద్ధిని చేరుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం



సరుబుజ్జిలి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం లభిస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సరుబుజ్జిలిలో ఎన్. హెచ్. ఎం. నిధులు రూ. 50 లక్షలు పబ్లిక్ హెల్త్ యూనిట్ నూతన బ్లాక్ ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యం లభిస్తుందని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులు వెచ్చించి ఆధునిక పరిజ్ఞానంతో మౌలిక వసతులు కల్పించడానికి అన్ని చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. గత టిడిపి హయాంలో మండలానికి రెండు పీ హెచ్ సి లు ఉండాలని అప్పట్లో నివేదికల తయారు చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా నేడు మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివ్వాల సూర్యనారాయణ, నందివాడ గోవిందరావు పల్లి సురేష్, మీసాల రామారావు, పేడాడ వెంకటరమణ, కే గణపతి రావు, వైద్యాధికారి సాహితీ, హెచ్ వి లక్ష్మీబాయి, ఏఎన్ఎం తమ్మినేని అరుణకుమారి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్బన్ హౌసింగ్ గ్రీవెన్స్ కు 6 దరఖాస్తులు

## మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు



పలాస,ఏప్రిల్ 23,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ భవనంలో బుధవారం నిర్వహించిన అర్బన్ హౌసింగ్ గ్రీవెన్స్ కు 6 దరఖాస్తులు వచ్చాయని మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన అర్బన్ హౌసింగ్ గ్రీవెన్స్ లో టిడ్కో ఇండ్ల కేటాయింపులకు సంబంధించి పలు దరఖాస్తులు వచ్చాయని,ముఖ్యంగా అర్బన్ లే-అవుట్ లలో లబ్దిదారులు ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి పెండింగ్ బిల్లులు వంటి సమస్యల పై దరఖాస్తు చేసుకొని యున్నారు అని అన్నారు.మొత్తం 06 దరఖాస్తులు రాగా,వివిధ శాఖాధికారులతో స్వయంగా మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు మాట్లాడి పరిష్కార మార్గాలను సూచించారు.టిడ్కో ఇండ్లకు సంబందించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు ఇంకా రావలసి ఉందని, అందువలన ఇండ్ల కొరకై సొమ్మును డిపాజిట్ చేసిన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కమిషనర్ తెలియజేశారు.అర్బన్ హౌసింగ్ కి సంబంధించి స్వంత స్థలాలలో మరియు లే అవుట్ లలో ఇండ్ల నిర్మాణములు చేయు వారికి బుధవారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో టౌన్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కమిషనర్ నడిపేన రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం వారు నిర్దేశించిన అన్ని కార్పొరేషన్ లోన్లను మరియు డ్వాక్రా సంఘాలు ఋణములు గానీ అన్ని బ్యాంకులు వారు కూడా వారి వారి టార్గెట్లు ప్రకారం పాల్గొన్నారు.పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో అన్ని సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులతోనూ కమిషనర్ రామారావు సమావేశం నిర్వహించారు.మావేశంలో ప్రస్తుతం జరుగుచున్న సర్వేల ప్రగతి పైన,ఆస్తిపన్ను వసూలు పైన రివ్యూ నిర్వహించారు.


# ప్రభంజనం సృష్టించిన శ్రీ జ్ఞాన జ్యోతి...



నరసన్నపేట ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ :

బుధవారంవిడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ విద్యా ర్థులు, నేతింటి.లలిత 594/600 మరియు వెలమల కల్పన 592/600 , కె.గుణ శ్రీ – 588, జి.రశ్మిత– 586, బి.పద్మావతి– 585 , ఎ.భాను ప్రకాశ్ – 585 మార్కులతో నరసన్నపేట పట్టణంలో నాన్ కార్పొరేట్ విభాగంలో మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ మేనేజ్మెంట్ వెలమల భాస్కరరావు, బోర రామారావు , తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మీ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను పుష్పగుచ్చం తో అభినందించారు

# మండల టాపర్ కు విద్యాశాఖ అభినందనలు.



కొత్తూరు ఏప్రిల్ 23(మేజర్ న్యూస్) పదవత`రగతి పరీక్షా ఫలితాల్లో మండల టాపర్ గా నిలిచిన మెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బర్రె హరిణి కి మండల విద్యాశాఖధికారులు అభినందనలు తెలియ జేశారు. హరిణికి 600 మార్కులకు 591 సాధించిమండల టాపర్ గా నిలిచింది. ఫలితాలు వెలువడిన వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి యల్ నరసింహం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల విద్యా శాఖధికారులు సి హెచ్ గోవిందరావు, శ్రీనివాసరావు, బాలికకు సాలువ కప్పి సన్మానించారు.అదేవిధంగా పాఠశాలలో ద్వితీయ , తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## పాండ్రంగి సీనియర్ నాయకుడు ఆర్ఎస్ దేవుడు బాబు మృతి



పద్మనాభం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీలో వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు ఆర్ఎస్ దేవుడి బాబు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తుది శ్వాసను విడిచారు. ఈయన పాండ్రంగి పంచాయతీలో పలు కీలక పదవులను అధిరోహించారు. పిఎసిఎస్ చైర్మన్ గా, డీసీఎంసీ డైరెక్టర్ గా, జట్లమ్మ తల్లి ఆలయ వ్యవస్థాపకులు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గా పలు కీలక పదవులను అధిరోహించి, పలు సేవలను అందించారు. స్థానికులు శోకసంద్రంలో మునిగిపోయినారు. పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు సంఘీభావాన్ని తెలియజేశారు.

### చిన్నాపురం ఎంపీపీ స్కూల్లో

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



పద్మనాభం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: మంగళవారం పద్మనాభం మండలం చిన్నాపురం గ్రామంలో ఉన్న ఎంపీపీ స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న ప్రజలు మరియు తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులకు ఉయ్యాలలను వితరణగా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఈగల అరుణ కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒకటి నుండి ఐదవ తరగతి వరకు ఒక్కొక్క తరగతిలో అధిక మార్కులు సాధించి ప్రథమ, స్థానాలను కైవసం చేసుకున్న విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు సర్పంచ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని, పిల్లలు ఇంతటి చక్కని ప్రదర్శనను కనబరచడానికి ముఖ్య కారణమైన ఉపాధ్యాయులు సునీత, అవనాపు ఆదిబాబు లను సర్పంచ్ అభినందించారు. ఉపాధ్యాయులు,ప్రభుత్వ పాఠశాలల గొప్పతనం వివరిస్తూ ప్రతి ఒక్కరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

## నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు



నర్సీపట్నం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మానస పుత్రిక నర్సీపట్నం ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిని బుధవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ సుధాశారదతో కలిసి డయాలసిస్ వార్డును, ఇతర వార్డులను సందర్శించి అక్కడ రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో పారిశు ద్యం గురించి ఆరా తీశారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని, పారిశుద్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి ల్యాబ్లో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చింతకాయల రాజేష్, ధనిమిరెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

### రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు

..అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్

రాష్ట్రంలోఅక్రెడిటేషన్ నియమావళికి సంబంధించిన జీవోను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అర్హులైన జర్నలిస్టులందరికీ సకాలంలో అక్రెడిటేషన్లు ఇవ్వాలని ఎపియుడబ్ల్యుజే ఉత్తరాంధ్ర జిల్లా శాఖల ఉమ్మడి కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది.బుధవారం అనకాపల్లి రోటరీ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన సదస్సుకు ఎ.పి.యు.డబ్ల్యూ.జే. రాష్ట్ర అధ్యక్షుడు ఐ వి సుబ్బారావు అధ్యక్షత వహించారు.వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కుంటున్న సమస్యలపై సమావేశం వివరంగా చర్చించింది. పలు తీర్మానాలను ఆమోదించింది.సభకు అధ్యక్షత వహించిన ఐవి సుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచినా ఇంతవరకూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. గత ప్రభుత్వం జర్నలిస్టు వ్యతిరేక విధానాలు అనుసరించి తీవ్ర వ్యతిరేకతను మూట కట్టుకున్నదని గుర్తు చేశారు . కూటమి ప్రభుత్వం సమస్యలు జర్నలిస్టుల సమస్యలు వింటున్నదని, సానుకూలంగా స్పందిస్తున్నదని అయితే అమల్లో జాప్యం జరుగుతోందని ఐ.వి. సుబ్బారావు విమర్శించారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయకుంటే ఉద్యమిస్తామని అన్నారు. ఏలూరులో సాక్షి కార్యాలయంపై జరిగిన దాడిని ఆయన ఖండించారు.ఐజేయు జాతీయ కార్యదర్శి డి. సోమసుందర్ మాట్లాడుతూ దేశంలో మీడియా స్వరూప స్వభావాలు పూర్తిగా మారిపోయాయని, సోషల్ మీడియా విస్తరణ వల్ల జర్నలిజం లక్షణాలను పునర్నిర్వచించాల్సిన అవసరం ఏర్పడిందని, ఈ నేపథ్యంలో మీడియా స్థితిగతులను అధ్యయనం చేయడానికి మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని ఐజేయూ డిమాండ్ చేస్తున్నదని వివరించారు.జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు.జర్నలిస్టులు వృత్తి గౌరవాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలోమాట్లాడారు. మే 31 వ తేదీ నాటికి ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రెడిటేషన్ల గడువు ముగుస్తున్నందున మరోసారి గడువు పొడిగించకుండా ప్రభుత్వం వెంటనే అక్రెడిటేషన్ రూల్సు జీవోను విడుదల చేయాలని సమావేశం ఆమోదించిన తీర్మానంలో డిమాండ్ చేసింది. ఇప్పటికే రెండుసార్లు పాత అక్రెడిటేషన్ల గడువును పొడిగించి కూటమి ప్రభుత్వం అనవసరపు జాప్యం చేసిందని , దాంతో వేలాదిమంది జర్నలిస్టులు అక్రెడిటేషన్ లేక ఇబ్బందులు పడుతున్నారని ఆ తీర్మానంలో పేర్కొన్నది. అక్రెడిటేషన్ల సమస్యపై అవసరమైతే రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని




సమావేశం హెచ్చరించింది. ఏలూరు లో సాక్షి కార్యాలయంపై దాడి చేసి ఫర్నిచర్ ను ధ్వంసం చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అనుచరుల చర్యను సమావేశం మరో తీర్మానంలో తీవ్రంగా ఖండించింది." పత్రికా కార్యాలయాలపై దాడి చేయడమంటే పత్రికా స్వేచ్ఛపై దాడి చేయడమేనని , ప్రజాస్వామ్యం లో భౌతికదాడులకు స్థానం లేదని" ఆ తీర్మానం పేర్కొన్నదివెంటనే బాధ్యులను అరెస్టు చేయాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది.కూటమి ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న గిరిజనేతర పాత్రికేయులకు పరిసరాలలోని మైదాన ప్రాంతాల్లో ఇంటి స్థలాలు కేటాయించాలని సమావేశం కోరింది.వర్కింగ్ జర్నలిస్ట్ ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, ఉమ్మడి రాష్ట్రంలో అమల్లో ఉన్న జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ పథకాన్ని పునరుద్ధరించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఐజేయు కార్యవర్గ సభ్యులు సామ్నా రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు, అనకాపల్లి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్ ,మద్దాల రాంబాబు ,ఈశ్వరరావు ,సీనియర్ పాత్రికేయులు సిహెచ్ఎల్బి స్వామి ,రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చింతల కిషోర్ ,ఏపీయూడబ్ల్యూజే జిల్లా ,అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పెంటకోట జోగినాయుడు, కోరాడ చందర్రావు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్ల భాస్కర్ ,భీమర శెట్టి గణేష్, భీమరశెట్టి నూకేష్ ,సర్వా రావు (అవ్వ ),జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట అప్పారావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా, రాష్ట్ర నాయకులు రామచంద్ర రావు, చంద్రమోహన్, రాము, నాగరాజు, కిషోర్ లతోపాటు అనకాపల్లి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులు ,కమిటీ సభ్యులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం రాధాకృష్ణాపురం గ్రామము వద్ద డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ పని నిర్వహించడం వలన గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ రూరల్ ఏఈ బి. రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పనులు నిమిత్తం గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రాధాకృష్ణాపురం, జొన్నవలస, మునగ వలస తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని సూచించారు.

### పదివ తరగతి ఫలితాల్లో

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా



కోటబొమ్మాళి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: బుధవారం ఉదయం విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 91.67శాతంతో ఉత్తీర్ణతతో ఉత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు చెందిన ఎస్. కీర్తిక 589/600లు మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. మండలం లఖందిడ్డి ప్రభుత్వ పాఠశాలకు చెందిన బి. దివ్య 584/600లు సాధించి ద్వితీయ స్థానం, కురుడు పాఠశాలకు చెందిన ఆర్. దుర్గాప్రసాద్ 580/600లు సాధించి తృతీయ స్థానంలో నిలిచాడు. మండలంలో చిన్నబమ్మిడి పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాదించి ప్రథమ స్థానంలో ఉండగా, కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాల 77శాతం ఉత్తీర్ణ సాధించి మండలంకు చివరి స్థానంలో ఉన్నారని మండల విద్యాశాఖాధికారి ఎల్వీ ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ పలితాలు సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

### పదోతరగతి ఫలితాలలో బ్రాహ్మణతరా

## హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ.



పలాస,ఏప్రిల్ 23,మేజర్ న్యూస్.

పదోతరగతి పరీక్షా ఫలితాల్లో బ్రాహ్మణ తర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు.బుధవారం విడుదలయిన పదో తరగతి పబ్లిక్ ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు.112 మంది పరీక్షలు రాయగా 93 మంది ఉత్తీర్ణత అయ్యి 83శాతం ఫలితాలు సాధించగా, ఆంగ్ల మాధ్యమంలో శతశాతం ఫలితాలు వచ్చాయి.ఇందులో 25 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు వచ్చాయి.జే.నిరోషా 585,సీహెచ్ హర్షిత -584,పి.బాలకృష్ణ-584, బి.హేమంత్ -581, ఎస్.ప్రణీత్ సాయి -577, ఎస్.ప్రణతి -569, ఆర్.నారాయణ రావు-566, ఆర్.సుజాత-564, కే.శ్యామ్ సూర్య - 561, ఆర్జే.చైతన్య-561, జి.ఉదయ్ కుమార్-554, వి.ఢిల్లేశ్వర రావు-550 మార్కులతో టాపర్స్ గా నిలిచారు.వీరిని పాఠశాల ప్రధానోపాద్యాలు ఎస్వీ రమణా రావు,ఉపాధ్యాయ సిబ్బంది ఈశ్వర రావు, మధుబాబు,రమేష్,కొయ్యల శ్రీనివాసరావు, సుధాకుమారి,పద్మలోచనం,జనార్ధన రావు, పద్మ,చంద్రశేఖర్,శివప్రసాద్,యామిని, మెహర్ సుధా,కిషోర్,రజని కుమారి, జ్యోతమ్మ,అరుణకుమారి,క్రిష్ణవేణి, చిన్నారావు,లక్ష్మి భాయి,విష్ణాచారి, మధుసూదన్,రవితేజ,కోటేశ్వరరావు, తులసీరాణి తోపాటు తల్లిదండ్రుల కమిటీ సభ్యులు అభినందించారు.

# విజయదుర్గ అమ్మవారి ఆలయ నిర్మాణ శంకుస్థాపన మహోత్సవం

**-ఎమ్మెల్యే గొండు శంకర్**

శ్రీకాకుళం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని నానుబాలవీధిలో వెలసిన విజయదుర్గా అమ్మవారి ఆలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్య అతిథిగా బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పూజలు నిర్వహించి అనంతరం మాట్లాడుతూ అమ్మ అనుగ్రహం ఉంటే లేనిదేమి ఉండదని తెలిపారు. నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో ప్రజలు అనేక మానసిక ఒత్తిళ్ల కారణంగా ఇబ్బందులు పడుతున్నారని, భక్తిభావంతో మెలిగే వారికి మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ఆరవెల్లి సూర్యనారాయణ శర్మ మాట్లాడుతూ విజయదుర్గా అమ్మవారి అనుగ్రహంతో సాధుసంతుల, దైవజ్ఞులు, కమిటీ సభ్యులు, భక్తుల సంకల్పం మేరకు రాతితో శ్రీ విజయదుర్గా అమ్మవారి గర్భాలయం, యాగశాల నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ప్రతీ ఏడాది దసరా నవరాత్రి ఉత్సవాల్లో విజయవాడలో ఇంద్రకీలాద్రిలో ఏ విధంగా అమ్మవారి రూపాలను మారుస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారో అదే మాదిరిగా నిర్వహిస్తూ భక్తులకు ఆయా రూపాల్లో అమ్మవారి దర్శనం కల్పిస్తూ పూజలు నిర్వహించడం జరుగుతోందని అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మరికొందరు దాతలు ముందుకొచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ప్రధానార్చకులు ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో విజయదుర్గ ఆలయ ప్రధానార్చకులు ఆరవెల్లి సూర్యనారాయణశర్మ, ఆలయ అర్చకులు ఆరవెల్లి ఫణికుమార్ శర్మ, శ్రీ విద్యాసార పీఠం వేమకోటి సూర్యనారాయణశర్మ, కమిటీ సభ్యులు లుకలాపు జగన్, చేబోలు రామకుమార్, సుకన్య దంపతులు, కిల్లంశెట్టి గోవిందరాజులు, దేవరశెట్టి ప్రదీప్, పతివాడ రమణమూర్తి, అంధవరపు ప్రసాద్, అంధవరపు సంతోష్, సత్య జ్యూయలరీ కృష్ణ, తైక్వాండో శ్రీను, వీనస్ ఎలక్ట్రానిక్స్ శ్రీను, ఇందు శేఖర్, గంగుల ఆనందరావు, సంతోష్, సాయి, నరేంద్ర, ఇందు బ్యూటీపార్లర్ సింగ్, రుత్విజులు తదితరులు పాల్గొన్నారు

## పది ఫలితాల్లో మండల టాపర్ గా జ్యోష్ణ





మెళియాపుట్టి . ఏప్రిల్ 23. మేజర్ న్యూస్.... 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నేడు విడుదలయ్యాయి. మెళియాపుట్టి మండలంలో 650 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా 560 మంది పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యారు.ఉత్తీర్ణలలో బాలికలు అత్యధికంగా ఉత్తీర్ణులైనారు. అందులో కొసమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నీలపు జ్యోత్స్న 591 మార్కులతో మండలంలో ప్రథమ నిలిచారు.పెద్ద పద్మాపురం పాఠశాలకు చెందిన కే .శ్యామ్ సుందర్ 587 మార్కులతో ద్వితీయ స్థానంలో, కొసమాల పాఠశాలకు చెందిన సలాన అమృత వర్షిణి 583 మార్కులతో తృతీయ స్థానంలో చాపర పాఠశాలకు చెందిన ఆర్ యశశ్వీని 581 మార్కులతో నాల్గవ స్థానంలో నిలిచారు.మండలంలో 86 శాతం మంది పాసవ్వగా 14 శాతం మంది ఫెయిల్ అయ్యారు. మెళియాపుట్టి మండలంలో ఫస్ట్ డివిజన్ లో440 మంది, సెకండ్ డివిజన్ లో86, థర్డ్ డివిజన్లో 34 మంది విద్యార్థులు పాసైనట్లు ఎంఈఓ లు తెలిపారు.అలాగే మండలంలో కేజీబీవీ,నేలబొంతు,భరణి కోట పాఠశాలల నుంచి వందశాతం ఫలితాలు సాధించడంతో మంచి ఫలితాలను విద్యార్థులు సాధించారని ఉపాధ్యాయులను,విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారులు ఎస్. దేవేంద్రరావు, ఎం. పద్మనాభరావు అభినందించారు. ఉన్నతమైన మార్కులు రావడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం




కోటబొమ్మాళి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఆంగ్ల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. అంగ్ల ఉపాద్యాయులు షణ్ముఖ రావు మాట్లాడుతూ ప్రముఖ ఆంగ్ల కవి విలియం షేక్స్పియర్ జనన, మరణ దినం ఏప్రిల్ 23వ తేదీన ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవంను జరుపుతారని, ప్రపంచంలో అన్ని భాషలకు వారధి ఇంగ్లిష్ అనీ కేవలం రెండువేలు పదాలు వస్తే సులభంగా మాట్లాడగలమని, భయం వలనే ఆంగ్లంలో మాట్లాడలేకపోతున్నామని తెలిపారు. భయం పోగొట్టడానికి ఆంగ్లంలో వివిధ కళా జాతాలు, బోధనోపకరణాలు ప్రదర్శించారు. అనంతరం 50 మంది ఆంగ్ల కవుల చిత్రపటాలు ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో మరో ఆంగ్ల ఉపాద్యాయులు అప్పారావు, ప్రధానోపాధ్యాయులు గోవిందరావు, రాము,గోపి, గౌరి, అప్పలనాయుడు, గోవింద, దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పాట్లు ముమ్మరం చేయాలి...

**ఈనెల 26న జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి**

**బుడగట్లపాలెంలో లబ్ధిదారులకు మత్స్యకార భరోసా**



కోటబొమ్మాళి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 26న ఎచ్చెర్ల నియోజకవర్గంలో పర్యటిస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు ముమ్మరం చేయాలని అలాగే, ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన బుధవారం మండలం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యకార భరోసా పథకానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా శ్రీకారం దిద్దుతున్న నేపథ్యాన శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం, బుడగట్లపాలెం గ్రామంలో సమావేశం నిర్వహణకు ఎక్కడా ఎటువంటి లోటుపాట్లూ తలెత్తకుండా ఏర్పాట్లుఏ చిన్న విషయంలోనూ అలసత్వం కానీ నిర్లక్ష్యం కానీ వహించేందుకు వీల్లేదన్నారు. ముఖ్యంగా సభా వేదిక వద్ద జనం గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని, అలానే భద్రతా బలగాలు అణువణువూ గాలించి ఏ చిన్న అనుమానం వచ్చినా ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని, అలానే సీఎం పర్యటనకు స్వచ్ఛందంగా జనం వచ్చేందుకు పుష్కల అవకాశాలు ఉన్నందున సంబంధిత వర్గాలకు ఏ ఇబ్బందీ లేకుండా చూడాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉందన్నారు. ప్రొటోకాల్ నిబంధనలు పాటిస్తూ జిల్లా ప్రజా ప్రతినిధులను ఇంకా ఇతర ప్రాంత ప్రతినిధులను పోలీసులు సభా ప్రాంగణాన రిసీవ్ చేసుకోవాలని సూచించారు. ఎవ్వరినీ ఇబ్బంది పెట్టవద్దని నిబంధనల మేరకు వాహనాల అనుమతిని సంబంధిత నియమాలను పాటించాలని తెలిపారు. ఈ మేరకు కల్టెకర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తోనూ, ఎస్పీ మహేశ్వర్ రెడ్డితోనూ టెలిఫోన్ లో మాట్లాడి వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న మంత్రి అచ్చెన్నాయుడు.

## పోర్టు జేపీ ఆఫ్ సోర్స్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

విశాఖపట్న ంఏప్రిల్ 23(మేజర్ న్యూస్) సిఐటియు ఆధ్వర్యంలో విశాఖపట్నం పోర్టు జేపీ ఆఫ్ సోర్స్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, ఇప్పుడు పని చేస్తున్న 12గంటల నుంచి 8 గంటల పని ఉండాలని పోర్టు చైర్మన్ ఆఫీస్ వద్ద ధర్నా జరిగింది ఈ ధర్నాలో యూనియన్ అధ్యక్షులు బి జగన్ మాట్లాడుతూ గత 7 నెలల మెరైన్ డిపార్ట్మెంట్లో జేపీ ఆఫ్ సోర్స్( కాంట్రాక్టర్ వద్ద) కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. వారికి కనీస వేతనాలు జీవో ప్రకారం 23 వేల రూపాయలు ఇవ్వాలి, కానీ 13,695 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు, మిగిలిన సుమారు పదివేల రూపాయలు అక్రమంగా కాంట్రాక్టర్ కార్మికులకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు, అలాగే 12 గంటలు పని చేపించుకోనే ఓటి కూడా ఇవ్వట్లేదు.

## కార్పొరేట్ స్కూల్స్‌కి దీటుగా.. ప్రభుత్వ స్కూల్ విద్యార్థుల మార్కులు..





వన్‌టౌన్, మేజర్‌న్యూస్:కార్పొరేట్ స్కూల్స్‌కు దీటుగా ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు పదవతరగతి పరీక్షల్లో అధికమార్కులు సాధించారు. వన్‌టౌన్ ప్రభుత్వ క్వీన్‌మేరీస్ హైస్కూల్‌లో 16 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించారు. అలాగే ఎంవీడీఎం హైస్కూల్ విద్యార్థులు తొమ్మిది మంది 500లకు పైగా మార్కులు సాధించారు. వారంతా అత్యంత పేద కుటుంభం, తల్లిదండ్రులు అంతగా చదుకోలేనివారు, అనేక సమస్యలతో సతమతమతున్నవారే.. అయినప్పటికీ చదివి మంచి మార్కులు సాధించారు. 580 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచిన బడే రోహిత్.వన్‌టౌన్‌లోని ఎంవీడీఎం హైస్కూల్ విద్యార్థి బడే రోహిత్ 80 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచాడు. మత్స్యకార కుటుంభానికి చెందిన తండ్రి శ్రీనివాస్ ఫిషింగ్ పనిచేస్తున్నాడు. పరీక్షలకు కొద్ది రోజుల ముందు తండ్రి బయిన్లలో బ్లడ్ క్లాట్ అవ్వడంతో కేజీహెచ్‌లో కొద్దిరోజుల పాటు చేరి చికిత్స పొందారు. ఆ సమయంలో తండ్రి ఆనారోగ్యం రోహిత్‌కు కొంత మానసికంగా కృంగదీసిందిని లేదంటే ఇంకా ఎక్కువ మార్కులు వచ్చేవని కుటుంభసభ్యులు చెపుతున్నారు. కాగా ఆ సమయంలో ఎంవీడీఎం స్కూల్ ప్రధాన ఉపాద్యాయురాలు ఎస్.వి.శేషకుమారి, మరియు కాస్ టీచర్స్ దైర్యం చెప్పినట్టు రోహిత్ చెప్పాడు. ఏదేమైనప్పటీకీ తన కుమారుడు మంచి మార్కులు సాధించడం పట్ల రోహిత్ తల్లిదండ్రులు అనందం వ్యక్తం చేశారు. స్కూల్ హెచ్‌ఎం ఎస్.వి.శేషకుమారి ఈ సందర్భంగా రోహిత్‌ను అభినందించారు. కాగా ాగా తాను పెద్దయిన తరువాత సాఫ్ట్‌వేర్ ఇంజనీయర్ అవుతానని ఈ సందర్భంగా రోహిత్ తెలిపాడు. 577 మార్కులు సాధించిన క్వీన్‌మేరీస్ విద్యార్థిని.. విశాఖ నగరంలోని అతిపెద్ద ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల అయిన క్వీన్‌మేరీస్ హైస్కూల్ విద్యార్థిని వాడముదుల అక్షయ 577 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచింది. మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన అక్షయ తండ్రి సంతోష్ రెండేళ్ళ క్రితం గుండె పోటుతో మరణించారు.తమ ఇంటి పరిస్థితిని చూసిన అక్షయ, తాను బాగా చదువుకుని ఉన్నత స్థితికి వస్తే , తన కుటుంభ ఆర్థిక స్థితి గతులు మారుతాయని తెలుసుకుని బాగా కష్టపడి చదువుతున్నట్టు అక్షయ కుటుంభ సభ్యులు తెలిపారు. కాగా తన కుమార్తై మంచి మార్కులతో పాసైనందుకు అక్షయ తల్లి సునంద అనందం వ్యక్తం చేశారు.

## సీనియర్ జర్నలిస్ట్ కు పలువురు ప్రముఖులు పరామర్శ.



కొత్తూరు ఏప్రిల్ 23(మేజర్ న్యూస్) సీనియర్ జర్నలిస్ట్ కే వి రమణమూర్తి ని పలువురు ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు , చిన్న ప్రత్రిక సంపాదకుడు బుధవారం పరామర్శించారు. రమణమూర్తి సతీమణి రాధాదేవి అనారోగ్యం తో ఇటీవల మృతిచేందింది. ఈ సందర్బంగా మృతురాలు చిత్ర పటానికి కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, సిపియం జిల్లా కమిటీ సభ్యులు గంగారాపు సింహాచలం, మన్నెసీమ సంపాదకులు గెడ్డం హరనాదరావు, చింతాడ సత్యం గూన భాస్కారరావు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్ధించారు.

# పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు సహకరించండి



**పార్వతీపురం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ :** జిల్లాలో అవసరమైన చోట్ల నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలని జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులను కోరారు. ఇందుకు అవసరమైన సలహాలు, సూచనలు చేయాలన్నారు.ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో భాగంగా బీఎల్ఓలకు సంపూర్ణ సహకారం అందించాలని, బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం సూచించిన ప్రొఫార్మా నందు ఏజెంట్ల నియామకానికి సంబంధించి వివరాలు పంపాలని ఆమె కోరారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తన ఛాంబరులో బుధవారం డీఆర్ఓ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, ఓటర్లకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు 800-1200 మంది ఓటర్ల ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి విభజించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రక్రియలో ఓటర్లకు 2 కి.మీ లోపల పోలింగ్ కేంద్రం ఉండేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో ఓటర్లకు అనువుగా ఉండే ప్రాంతాలను గుర్తించి తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆమె కోరారు. రాజకీయ పక్షాలు గుర్తించిన పోలింగ్ కేంద్రాల వివరాలను జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావాలని ఆమె చెప్పారు. అదేవిధంగా ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో భాగంగా మార్పులు, చేర్పులు, తొలగింపులు వంటి వివరాలను అందజేస్తూ బీఎల్ఓలకు సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు.మీరిచ్చే సలహాలు,సూచనలు, సహకారంతో తప్పులు లేని నాణ్యమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా సిద్ధం కాగలదని, అలాగే నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కాగలవాని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే టాపర్లు



**నెల్లిమర్ల, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచారు. బుధవారం ప్రకటించిన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ఈ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎల్ మెహర్ రేష్మ 592/600 మార్కులు సాధించి, మండల టాపర్ గా నిలిచింది. ఇదే పాఠశాల విద్యార్థిని వై యశశ్రీ 587/600 మార్కులు సాధించి, మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. రామతీర్థం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి పి మహేష్ బాబు 586/600 మార్కులు సాధించాడు. అదే పాఠశాల విద్యార్థి జ్ఞానేశ్వరరావు 585/600 మార్కులు సాధించి, నాలుగో స్థానంలో నిలిచాడు. సతివాడ మోడల్, కొండవెలగాడ ఉన్నత పాఠశాలలు 97 శాతం ఉత్తీర్ణత సాధించాయి. జరజాపుపేట, మొయిద, సారిపల్లి, తంగుడుబిల్లి ఉన్నత పాఠశాలల విద్యార్థులు 94 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో ఓవరాల్ గా 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో సూర్యనారాయణ మూర్తి తెలిపారు.

# పంచాయితీల పరిపుష్టికి ప్రభుత్వం జీవనాడి ..

- పాలనలో ప్రజల భాగస్వామ్యం పెరగాలి.

- పంచాయతీరాజ్ దినోత్సవ శుభాకాంక్షలు.

- మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు.

నరసన్నపేట ఏప్రిల్ 23 మేజర్ న్యూస్:

ఏప్రిల్ 24 జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా నరసన్నపేట మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు గ్రామపంచాయతీ సర్పంచులకు, వార్డు సభ్యులకు, గ్రామపంచాయతీ పాలకవర్గాలకు పంచాయతీరాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్యం ఏర్పాట్లు ప్రజలు ప్రభుత్వాలు భాగస్వాములుగా కొనసాగాలని, మౌలిక వసతులు కల్పన, మెరుగైన పారిశుద్ధ్యము, శుద్ధ త్రాగునీరు అందించడము, పంచాయితీ పాలకవర్గాలకు సాధ్యమవుతాయని, సర్పంచులకు ప్రభుత్వాలు సంపూర్ణ అధికారాలు కట్టబెట్టాలని, గ్రామపంచాయతీలు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పంచవర్ష ప్రణాళికలు రూపొందించుకొని, తన గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సర్పంచులు ప్రభుత్వాల సహకారంతో ప్రజలందరికీ సేవా దృక్పథంతో పాలన సాగించాలని, పంచాయితీల పాలనలో మాజీ సైనికులు, సీనియర్ సిటిజన్స్, ఇతర ప్రాంతాలలో ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా పలుకుబడి కలిగిన గ్రామ పౌరుల భాగస్వామ్యంతో, వారి సహకారంతో పంచాయితీలు అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. కేరళ ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను బలిష్టంగా అమలు చేస్తుందని, ఆంధ్రప్రదేశ్లో కూడా గ్రామపంచాయతీలను స్వయం పోషక విభాగాలుగా తీర్చిదిద్దాలని, 16వ



ఆర్థిక సంఘం నిధులను గ్రామపంచాయతీల పరిపుష్టికి సంపూర్ణంగా వినియోగించుకునేందుకు ప్రభుత్వాలు చేయూతనివ్వాలని సూచించారు. రాజకీయాలతో సంబంధం లేకుండా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వాలు పంచాయతీలకు పెద్ద మొత్తాలలో నిధులు మంజూరు చేసి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని చిట్టిబాబు సూచించారు. ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోని పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి అయిన పవన్ కళ్యాణ్ పంచాయతీ అభివృద్ధిపై తమదైన శైలిలో ముందుకు సాగుతున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి విజన్ రూపొందించి అమలు చేసేందుకు కృతనిచ్చేయంతో ఉన్నారని, గ్రామీణ పరిపాలనలో అవినీతి లేని అభివృద్ధి తో కూడిన వ్యవస్థ రూపకల్పనకు ప్రభుత్వాలు కృషి చేయాలని చిట్టిబాబు అన్నారు. గ్రామీణ పంచాయతీ రాజ్ వ్యవస్థ రూపకల్పన ముఖ్య ఉద్దేశమైన గ్రామ స్వరాజ్య పరిపుష్టికి ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని, సామాజిక స్పృహతో సేవా దృక్పథంతో ముందుకు వచ్చేవారిని పంచాయితీ పాలనలో భాగస్వామ్యులు చేసి వారు సేవలను వినియోగించుకోవాలని, ప్రభుత్వాలు గ్రామపంచాయతీల పరిపుష్టికి జీవనాడిగా వ్యవహరించాలని, టిడిపి నాయకులు, నరసన్నపేట మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఒక ప్రకటన రూపంలో శుభాకాంక్షలు తో పాటు వినూత్న ఆలోచన అందించారు.

## పదవ తరగతి ఫలితాల్లో కేరళ స్కూల్ ప్రతిభ



సరుబుజ్జిలి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్

సరుబుజ్జిలి మండలం రొట్ట వలస గ్రామంలో గల కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో తమ ప్రతిభను నిరూపించారు. పదవ తరగతి చెందిన విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించి, 500 మార్కులకు పైబడి 25 మంది విద్యార్థులకు వచ్చాయని స్కూల్ కరస్పాండెంట్ బెవర హరినారాయణ తెలిపారు. స్కూలుకు చెందిన గేదెల తపస్వి 573 మార్కులు సాధించి సరుబుజ్జిలి మండల టాపర్ గా నిలిచినట్లు తెలియజేశారు. ఉప్పల జస్వంత్ కు 569 మార్కులు, మావడూరు అమృత కు 567 మార్కులు, ప్రణతి 564 మార్కులు, తరుణ్ 561 మార్కులు, ఝాన్సీ 560 మార్కులు సాధించినట్లు వెల్లడించారు. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల పర్యవేక్షణతో ఎంతటి విజయాన్ని సాధించడం జరిగిందని తెలిపారు. మండల టాపర్ గా నిలిచిన విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## ఉత్తమ ఫలితాలు వేదిక బోరుభద్ర ఉన్నత పాఠశాల



సంతబొమ్మాళి, ఏప్రిల్ 23,మేజర్ న్యూస్ : పదవ తరగతి ఫలితాలలో బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్ర కు చెందిన పట్నాన శ్రీమృదుల 581 మార్కులు సాధించి రికార్డు సృష్టించినట్టు ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ తెలిపారు. కొమర నిర్మల 569 మార్కులు, సిగిరివలస కల్పన 568 మార్కులు, జి.భరత్ రెడ్డి 563, చింతాడ శ్రీదేవి 562,మార్పు కీర్తిక 561, తేజేశ్వని 557, పి.యువరాజ్ 554,సార ఇందు 546, ప్రేమ్ చంద్ 545, బి.హర్షవర్ధన్ 544 మార్కులు ఇలా 23 మందికి పైగా విద్యార్థులు 500 కి పైగా మార్కులు సాధించినట్లు ఆయన తెలియజేసారు. ఆంగ్ల మాధ్యమం లో సాంఘిక శాస్త్రం లో సార ఇందు అను విద్యార్థిని సాంఘిక శాస్త్రం లో 100 కి 100 మార్కులు సాధించినట్లు ఆయన తెలియజేసారు. ఈ సందర్భంగా పాఠశాల టాపర్ గా నిలిచిన పట్నాన శ్రీమృదుల తల్లిదండ్రులు పట్నాన శ్రీకాంత్ లను పాఠశాల ఉపాధ్యాయ బృందం మిఠాయి తినిపించి అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ,ఉపాధ్యాయులు టి.లోకేశ్వర రావు, డి.ఉమా శంకర్, వెంకట రెడ్డి, కె.త్రినాథ రావు, బాడాన రాజు, డి.ఉమాదేవి,కె.రమణమ్మ, టి.విజయ లక్ష్మి, బి.నాగమణి, కె.తవిటి రెడ్డి, బి.రజని, జి.జగదాంబ, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతి రావు, శంకర రావు, గోపాలరెడ్డి, కమల కుమారి, సుశీల దేవి, సాయి శివాని, కృష్ణ, త్రివేణి, పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అగ్రస్థానంలో నిలిచిన అమర్ జ్యోతి స్కూల్ విద్యార్థులు..




పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 23:

రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండల అమర జ్యోతి స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్పులు సాధించి విజయ దుందుభి మ్రోగించి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న అన్ని పాఠశాలల కంటే అత్యధిక శాతం మార్కులు సాధించిన ఏకైక విద్యాసంస్థ అమర జ్యోతి స్కూల్. ఈ ఏడాది పదవ తరగతి (%బా.నా.జ%) ఫలితాలలో "అమరజ్యోతి స్కూల్ "విద్యార్థుల అత్యుత్తమ మార్కుల ప్రభంజనం. అత్యధిక మార్కులు సాధించిన అమర్ జ్యోతి పాఠశాల విద్యార్థులు 1.టి.చరిష్మా -587, 2.కె. జాహ్నవి-586, 3.ఎ. పవన్ తేజ-586, 4.కె. అనిల్ కుమార్-585, 5.ఏ. వందన-585,570 మార్కులు పై బడిన విద్యార్థులు 16 మంది విద్యార్థులు.550 మార్క్స్ పై బడిన విద్యార్థులు 28 మంది విద్యార్థులు. 500 మార్క్స్ పై బడిన విద్యార్థులు 42 మంది విద్యార్థులు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సోమేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ ఇప్పిలి మురళీక్రిష్ణ, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది అభినందించారు. ..

## పదో తరగతి ఫలితాల్లో విక్టరీ విజయ దుందుభి..

పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 23:ఇవాళ విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విక్టరీ స్కూల్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. పడాల దుర్గాప్రసాద్ 600 మార్కులకు గాను 592 మార్కులు, జి. గణేష్ 587 మార్కులు, డి.సాయి ప్రవల్లిక 581, మార్కులు సాధించి మొదటి, రెండు, మూడు స్థానాల్లో నిలవగా, తరువాత జి. దివ్య 579 పి. జ్ఞానేశ్వరి 558, ఎన్. సాత్విక్ 551, ఎన్. శరణ్య 544, పి. దినేష్ 536, పి. పవన్ 506, ఎల్. కేతన 504 టాప్ స్కోర్లు సాధించారు. మిగిలిన వారు కూడా 500 మార్కులకు దగ్గరగా మార్కులు పొంది అందరూ ఫస్ట్ క్లాసులు సాధించారని ప్రిన్సిపాల్ శంకర నారాయణ తెలిపారు.

# పది ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల ప్రతిభ

నరసన్నపేట ఏప్రిల్ 23 మేజర్ న్యూస్: నరసన్నపేట మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు బుధవారం విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ చాటి తమ సత్తా చాటారు. మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి పి కుసాల్ 593 మార్కులు, మాకి వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎన్ శ్యామల 590 మార్కులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి సప్ప ప్రవీణ్ 587 మార్కులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బోర్డ్ ) విద్యార్థి కె.మణి 580 మార్కులు, కంబకాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పట్ట సురేష్ 578 మార్కులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుందరాపురం విద్యార్థి టి. దీక్షిచ లక్ష్మి577 మార్కులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సత్యవరం విద్యార్థి పి. ధనుష్ 572 మార్కులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్లాం విద్యార్థి 571 మార్కులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొరిగివలస విద్యార్థి వై. డిల్లేశ్వరి 566 మార్కులు, మడపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి 553 మార్కులు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కె జగదీశ్వరి 541 మార్కులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లుకాలం విద్యార్థి వి. కావ్య 539 మార్కులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల






బాడం విద్యార్థి ఎ. కృష్ణంరాజు 522 మార్కులు సాధించి తమ సత్తా చాటారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉన్నత ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు అభినందనలు తెలియజేశారు.

## కాశ్మీర్ ఘటనపై కొవ్వొత్తులతో

# వైఎస్ఆర్సీపీ ప్రదర్శన




శ్రీకాకుళం, ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ : కాశ్మీర్‌లో జరిగిన ఘోర ఘటనపై బుధవారం రాత్రి శ్రీకాకుళం నగరంలోని ఏడు రోడ్ల జంక్షన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కొవ్వొత్తులు ప్రదర్శించారు. ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారికి నివాళులర్పిస్తూ ఈ ప్రదర్శన చేపట్టారు.జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి, టెక్కలి నియోజవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ , ఆముదాలవలస నియోజవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ వైఎస్సార్ పార్టీ నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కృష్ణ దేవి పేట పోలీసు వారు డ్రోన్ సహాయంతో గంజాయి అక్రమ రవాణా రూట్లు తనిఖీ



గొలుగొండ ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ గొలుగొండ మండలంలో కృష్ణా దేవి పేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై తాకేశ్వరరావు అనకాపల్లి జిల్లా ఎస్పీ ఉత్తర్వులు ప్రకారం భీమవరం చెక్ పోస్ట్ మరియు బంగారం పేట పరిసర ప్రాంతాల్లో కృష్ణా దేవి పేట మీదగా ఇతర మార్గాల్లో ఆల్టర్నేట్ వ్ రూట్ లో ముమ్మరముగా డ్రోన్ సహాయంతో గంజాయి అక్రమ రవాణా మరియు అసాంఘిక కార్యక్రమాలు సంబంధించిన తనిఖీలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎస్సై తారకేశ్వరరావు తన తోటి సిబ్బందితో పాల్గొన్నారు

## జనావాసాల మధ్యన మద్యం షాపు మరియు దాబాను అనుమతిని ఇవ్వడం ఎంతవరకు సమంజసం?



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 23:పాతపట్నం గ్రామం లో గల కాలనీలో సుమారు 50 కుటుంబాలు సుమారు 30 నుంచి 45 సంవత్సరాలు గా జీవనం సాగిస్తున్నారు .ఇక్కడ పాతపట్నంలో ఎక్కడా లేనంతట ప్రశాంతత ఆహ్లాదం ఇక్కడ ఉంటుంది. అదే కాక ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు ఇక్కడే ఉంటాయి. అనగా ప్రభుత్వ పోలీస్ స్టేషన్ ఎండిఓ ఆఫీస్ ,ఇంటిగ్రేటెడ్ బిసి హాస్టల్ ,బిఎస్ఎన్ఎల్ ఆఫీస్, గవర్నమెంట్ హాస్పిటల్, సబ్ రిజిస్టర్ వారి కార్యాలయం ,పాతపట్నం కోర్టు ప్రాంగణం , సచివాలయం, ఆర్ అండ్ బి, వెలుగు ఆఫీస్, సబ్ జైల్ ,అగ్రికల్చర్ ఆఫీస్, రైల్వే ట్రాక్ , నేషనల్ హైవే, గ్రంథాలయము అదే కాక చిన్నపిల్లలు ఆడుకునే ఆట స్థలం, ఎక్కడైనా క్రీడలు జరిగితే ఇక్కడికే ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇక్కడికి వచ్చి ఆటలు పోటీ పెడతారు అలాంటి ప్రాంగణంలో గవర్నమెంట్ వాళ్ళు మద్యం దుకాణానికి మరియు దాబాని అనుమతించడానికి %ఞ్రాఎదీ% కాలనీ వాసులు తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము సదరు అధికారులు తక్షణమే అనుమతి ఇచ్చిన మద్యం దుకాణాన్ని మరియు డాభాన్ని అనుమతులను ఉపసంహరించుకోవాలని కోరుకుంటూ %ఞ్రాఎదీ% కాలనీ బాధితుల తరపున కోరుకుంటున్నాము.

## 10 ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు

# సాధించిన సిద్ధార్థ హై స్కూల్



రావికమతం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ : మండల కేంద్రం సిద్ధార్థ హై స్కూల్ పది ఫలితాల్లో 99 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఈ ఏడాది జరిగిన పది పరీక్షలకు ఈ పాఠశాలలో చదువుతున్న 42 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 41 మంది ఉత్తీర్ణులయ్యారు మట్టా హేమ చంద్ 582 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకన్నా మెరుగైన మార్కులు సాధించాడు. అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు పేరు తెచ్చిన హేమచంద్ ను సిద్ధార్థ తిరుమన్యం ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## సత్తా చాటిన వినాయక విద్య నికేతన్



ఇచ్ఛాపురం ఏప్రిల్ 23 (మేజర్ న్యూస్)

ఇచ్ఛాపురం మండలం రత్తకన్న లో వున్న వినాయక విద్య నికేతన్ బుధవారం విడుదలైన పదో తరగతి పలితాల్లో విజయకేతనం ఎగరవేసింది. ఇచ్ఛాపురంమండలం, మున్సిపాలిటీ పరిధిలో అత్యధిక మార్కులు విజయకేతం వెగరవేసింది .చుట్టు ప్రక్కల వున్న మారుమూల గ్రామల ప్రజలకు అందుబాటులో తక్కువ రేటుకి పీజులు తిసుకుంటూ.కార్పోరేట్ విద్యను అందించడంలో ఈ స్కూల్కి మంచి గుర్తింపు తెచ్చుకున్న పఠశాల గుర్తింపు తెచ్చుకుని భుదవారం విడుదల పలితాల్లో 600 మార్కులకు గాను 582, సాదింది.పలువురు ఈ పాఠశాల్లో చదువు కున్న విద్యార్థులు లకయ యాజమన్యాని అభినందనలు తెలియజేసారు

## ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: మండలంలోని ప్రతి ఒక్క రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు అన్నారు. మట్టినమూనాలు సేకరణలో భాగంగా ఆయన తస సిబ్బందితో కలిసి బుధవారం మండలం నిమ్మాడ గ్రామంలో భూసార పరీక్షల నిమిత్తం మట్టి నమూనాలు సేకరించారు. ఆయన మాట్లాడుతూ మట్టినమూనాలు సేకరించి భూసార పరీక్ష నిర్వహించటం ద్వారా పంటలకు సరైన ఎరువులు వాడితే పెట్టుబడులు తగ్గడంతో పాటు అధిక దిగుబడులు వచ్చి లాభం పొందవచ్చునని, రైతులు తమ భూములలో భూసార పరీక్షలు చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏ ఎస్. శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జరిగిన కొవ్వొత్తుల ర్యాలీ



అక్కయ్యపాలెం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ నిన్న జమ్మూకాశ్మీర్ పహల్గాం పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు గౌ" శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు ఆదేశాలు మేరకు బాధితులకు సంఘీభావం తెలియజేస్తూ విశాఖపట్నం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జరిగిన కొవ్వొత్తుల ర్యాలీలో ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలుతో కలిసి పాల్గొని మృతులకు ఘన నివాళులు అర్పించిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,మాజీ నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు

## కె కె రాజు కి అభినందనలు వెల్లువ.



అక్కయ్యపాలెం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా నూతన అధ్యక్షులుగా నియ మితులయిన కె.కె రాజు ని పలువురు సీనియర్ నాయకులు,కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు,అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు..

# టెన్త్ ఫలితాల్లో 86.41 శాతం ఉత్తీర్ణత

## ....బాలికలదే హవా.....

చీపురుపల్లి ఏప్రిల్ 23 మేజర్ న్యూస్: పదోతరగతి ఫలితాల్లో మండలంలో 86.41 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొదటి మూడు స్థానాల్లో బాలికలదే హవాగా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలతో కలిపి 810 మంది విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కాగా కేవలం ముగ్గురు విద్యార్థులు మాత్రమే హాజరుకాలేదు. హాజరైన 807 మంది విద్యార్థులకు గాను 700 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని పెదనడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె జోషిని అత్యధికంగా 588 మార్కులు సాధించగా, పికె పాలవలస జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి పల్లవి 581 మార్కులతో రెండోస్థానం, మెట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం ప్రసన్న 578 మార్కులతో తృతీయ స్థానం సాధించింది. పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు 194 మందిలో 143 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికల ఉన్నత పాఠశాలలో 110 మంది లో 97 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మెట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 124 మందిలో 117 మంది, పెరిపి పాఠశాలలో 31 కి 24 మంది, పెదనడిపల్లి లో 91 కి 75 మంది, కర్లం లో 48 మందికి 40 మంది, పాలవలస జెడ్పీ ఉన్నత పాఠశాలలో 33 మంది కి 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు 78 మందికి 77 మంది ఉత్తీర్ణత సాధించి మండలంలో 99 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. కస్తూరిబా గాంధీ పాఠశాల లో 39 మందికి 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

# కాశ్మీర్ లో ఉగ్ర వాదుల దాడిలో మరణించిన వారికి సిపిఎం కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి

### దాడిని తీవ్రంగా ఖండించిన సిపిఎం
### కేంద్ర బీజేపీ ఉగ్ర వాదులను అరికట్టే చర్యలు చేపట్టాలి.
### సిపిఎం డిమాండ్

విశాఖపట్నం, ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ జమ్మూ కాశ్మీర్లో ఈ రోజు ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి సిపిఎం పార్టీ జగదాంబ జంక్షన్ కొవ్వొత్తులతో నివాళులు అర్పించింది. ఈదాడిలో విశాఖపట్నం వాసి రిట్మెర్డ్ బ్యాంక్ ఎంప్లాయ్ చంద్రమౌళి చనిపోవటం ఎంతో ఆందోళన కలిగిస్తున్నది. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలియజేసింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. ఇది పిరికి పందల చర్యగా పేర్కొన్నారు. తక్షణం కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉగ్రవాదులు ఎంతటి వారైనా పట్టుకొని కట్టినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అరికట్టాలని డిమాండ్ చేసారు. నిత్యం వేలాదిమందితో రద్దీగా ఉండే పహాల్గావ్ పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదులు ఎలా జొరబడ్డారని నిలదీశారు. నిఘా వ్యవస్థ ఏమైనట్లు వీటన్నింటికి కేంద్ర బిజెపి ప్రభుత్వ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. పోలీసు, రక్షణ, పారా మిలటరీ దళాలన్ని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయి. కానీ ఆప్రాంతంలో ఎందుకు ఈ రక్షణ దళాలు లేవు? ఇప్పటికైనా కేంద్ర బిజెపి ప్రభుత్వం కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థను రక్షణ చర్యలను, ప్రజలకు భద్రతను కల్పించాలని నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని కోరారు. జమ్మును కాశ్మీరును వేరుచేసి మరింత మతకల్లో రేపడం జరిగింది. గాని ఉగ్రవాదాన్ని అరికట్టడంలో విఫలమైంది. ఉగ్రవాదాని అరికట్టటాడానికి అక్కడి పౌరులను




పరిగణంలోకి తీసుకోకుండా తీవ్ర నిర్లక్ష్యంతో బిజెపి వ్యవహరిస్తున్నది. తన రాజకీయ స్వప్రయోజనాల కోసం మాత్రమే చేయటం వల్ల ఉగ్రవాద చర్యలు పెరుగుతున్నాయి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఉగ్రవాదాన్ని అణిచివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఆర్కే ఎస్ వి కుమార్, సీనియర్ నాయకులు ఎస్ జ్యోతీశ్వరరావు, వై రాజు, పి వెంకట్ రెడ్డి, జగదాంబ జోన్ కన్వీనర్ జి.సుబ్బారావు, నాయకులు కర్రి చంద్రశేఖర్, అనపర్తి అప్పారావు, పి వెంకట్రావు, కే కుమారి, పెద్ద సంఖ్యలో సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# గుండె పోటుతో సర్పంచ్ మృతి.



దత్తిరాజేరు( మేజర్ న్యూస్): మండలంలో పెదమానాపురం గ్రామ సర్పంచ్ గొటివాడ దాసు బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు గ్రామ అభివృద్ధి పనుల్లో భాగంగా ఎస్సీ కాలనీ వద్ద డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు చేపడుతూ మధ్యాహ్నం భోజన సమయానికి ఇంటికి రావడం జరిగిందని, కుటుంబ సభ్యులు ఇంట్లో జరుగుతున్న శుభకార్యానికి వెళ్లి భోజనం చేసిన అనంతరం కుర్చీలో కూర్చుని అక్కడకక్కడే కుప్పు కూలిపోవడం జరిగింది. దీంతో వైద్యం అందించేందుకు గజపతినగరం ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సంఘటన విషయం తెలిసి గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. అకాల మరణంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారు. చర్చ్ ఫాదర్స్ ప్రత్యేక ప్రార్థనలు చేయడంతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు. పలువురు టిడిపి, వైసిపి నాయకులు, గ్రామస్తులు సంతాపం తెలిపారు.

# ఉగ్రదాడి కి నిరసనగా వైసీపీ కొవ్వొత్తుల ర్యాలీ




చీపురుపల్లి ఏప్రిల్ 23 మేజర్ న్యూస్: జమ్ము కాశ్మీర్ లోని పహల్గావ్ పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదులు పాల్పడిన దాడిని ఖండిస్తూ వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ లోని పహల్గావ్ పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదులు దాడి ఖండిస్తూ చినిపోయన వారి ఆత్మలకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ దాడి దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా ఈ దాడులకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైందని తెలిపారు. బాధితులకు తగిన న్యాయం జరిగే విదంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ర్యాలీ పార్టీ కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు సాగింది. ర్యాలీలో పార్టీ నాయకులు సూర్యనారాయణ రాజు, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మాజీ జెడ్పీటీసీ మీసాల వరహాల నాయుడు, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా
## ఎల్ కోట మాజీ సర్పంచ్ కుమార్తె వివాహం

### వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్స్ ఎమ్మెల్సీ లు



లక్కవరపుకోట ఏప్రిల్ ) మండలములోని ఎల్ కోట మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ సంగం నాగమని గోవింద రావు దంపతుల కుమార్తె శ్రావణి వివాహం బుధవారం వీరికి చెందిన అనుపమ లే అవుట్ లో అంగరంగవైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించేందుకు నియోజక వర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఇతర ముఖ్య నాయకులూ తరలి వచ్చారు ఈ వివాహం సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు గ్రామం మొట్ట ఈ వివాహ వేడుకలో పాల్గొనగా పండగ వాతావరణం నెలకొంది

## ఇసుక తవ్వకాలను
# అడ్డుకున్న రెవిన్యూ అధికారులు



బొబ్బిలి ఏప్రిల్ 23: మేజర్ న్యూస్:మండలంలోని పారాది వేగావతి నది లో అక్రమం గా ఇసుక తవ్వకాలు చేపడుతున్న వారిపై రెవెన్యూ అధికారులు కొరడా జులుపిస్తున్నారు. ఈ మేరకు బుధవారం ఎం ఆర్ ఐ కొల్లి రాంకుమార్ ఆధ్వర్యంలోని సిబ్బంది పారాది వద్ద గల వేగావతి నదిలో ప్రొక్లైనర్ తో తవ్వకాలు చేస్తుండగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఒక ప్రొక్లైనర్ మరో రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు. కేసు నమోదు చేయనున్నట్టు ఆర్ ఐ తెలిపారు.

### రౌడీ షీటర్ మీసాల అప్పలనాయుడు నుంచి ప్రాణహాని ఉందనిదళిత మహిళ కుంచంగి లక్ష్మి ఆవేదన




ఆనందపురం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ ఆనందపురం మండలం, చందక పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్67/11 సుమారు 30 సెంట్లు భూమిని ఇస్తానని నమ్మబలికి తప్పుడు పత్రాలతో 97 లక్షలు అనందపురం గ్రామానికి చెందిన రౌడీ షీటర్ మీసాల అప్పలనాయుడు మోసం చేసి తీసుకున్నాడని దళిత మహిళ కుంచంగి లక్ష్మి ఆవేదన వ్యక్తం చేసింది విశాఖపట్నం రామ టాకీస్ కు చెందిన కుంచంగి లక్ష్మి 2000 సంవత్సరంలో కొంతమంది మధ్యవర్తుల సమక్షంలో చందక పంచాయతీ పరిధిలో భూమిని కొనుగోలు చేసింది. 30 సెంట్లు భూమికి 99 లక్షలు అవుతాయని మధ్యవర్తుల మాటలను నమ్మి ఆనందపురం గ్రామానికి చెందిన మీసాల అప్పలనాయుడు తప్పుడు పత్రాలతో దఫ ద ఫాలుగా 97 లక్షలు తీసుకొని అగ్రిమెంట్ చేశారు భూమి రిజిస్ట్రేషన్ చేయమంటే తప్పించుకుని తిరుగుతున్నాడు అనేకసార్లు ఆనందపురం పోలీస్ స్టేషన్ లోనూ, జిల్లా కలెక్టర్కు, సిపి కార్యాలయంలోనూ ఫిర్యాదులు చేసిన న్యాయం జరగలేదన్నారు తన భర్త రిటైర్మెంట్ తో వచ్చిన సొమ్ముతో భూమి కొనుగోలు చేశానని భూమి రిజిస్ట్రేషన్ కాకపోవడంతో తన భర్త కుమారుడు మనస్థాపం చెంది గుండెపోటుతో ఇటీవల కాలంలో మరణించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .